


# చైతన్యరథం




సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


**Voice of the leader**

జైల్లో ఉండాల్సిన వాళ్లు బయట ఉండటం వల్లే రాష్ట్రానికి ఈ దుస్థితి. వైసీపీ పాలనపై ప్రజల్లో బాధ, ఆవేదన, కసి ఉంది. గ్రామాలకు గ్రామాలు తిరగబడి ఈ ప్రభుత్వంపై దండయాత్ర చేయాలి. రాష్ట్రాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉన్నందునే సూపర్ సిక్స్ అని మేనిఫెస్టో ప్రకటించా. - నారా చంద్రబాబునాయుడు

FIRST TELUGU MULTIMEDIA E-PAPER



ఎన్నికల వ్యూహంపై సీనియర్ నేతలతో

## బాబు సుదీర్ఘ చర్చలు

- నియోజకవర్గాల వారీగా ప్రణాళికా కమిటీల ఏర్పాటు
- ఎన్నికలకు సమయత్తం కావాలని పిలుపు

అమరావతి(చైతన్యరథం):పార్టీ సీనియర్‌నేతలతో టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు గురువారం సమావేశమయ్యారు. వచ్చే ఎన్నికలకు సన్నద్ధతపై దాదాపు మూడు గంటలపాటు సుదీర్ఘంగా చర్చించారు. ప్రజలతో పాటు కార్యకర్తలు, నేతలకు భవిష్యత్తుకు గ్యారంటీ ఉండేలా ప్రత్యేక కార్యాచరణ ప్రకటించారు. ప్రభుత్వంపై ప్రజల్లో ఉన్న

- మిగతా 3వ పేజీలో..

ఇళ్లవారీగా ఓటర్ల సర్వే నేటి నుంచి...

# అసలైన ఓట్లను కాపాడండి- దొంగ ఓట్లను అడ్డుకోండి




- ఎన్నికలు ప్రజాస్వామ్యానికి వెన్నెముక
- ఓటు పవిత్రతను కాపాడాలి
- దొంగ ఓట్లతో అధికారం చేపట్టకూడదు
- తెదేపా బీఎల్‌ఏలపై బృహత్తర బాధ్యత

నిన్నటి వార్త.. కర్నూలు జిల్లా ఆదోనీలోని 17వ వార్డులో ఒక ఇంట్లో 644 ఓట్లు.. 223వ పోలింగ్‌స్టేషన్‌లోని మరో ఇంట్లో 706 ఓట్లు. ఇది తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించే విషయం. ఇలాంటి విచిత్రాలు ఇటీవల కాలంలో పుంఖానుపుంఖాలుగా బయట పడుతున్నాయి. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడుతున్న తరుణంలో ఓటమి తప్పదని గ్రహించిన జగన్‌రెడ్డి ప్రభుత్వం ఇలాంటి అక్రమాలకు దిగజారి ఎన్నికల్లో ప్రజాతీర్పును అపహాస్యం చేయాలని కుట్ర చేస్తోంది. ప్రజాస్వామ్య ప్రేమికులు, ప్రతిపక్ష పార్టీలు ఈ కుట్రను భగ్నం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

10

యువగళాన్ని అడ్డుకునేందుకు

# ఐప్యాక్‌తో డ్రామాలు!



- సైకో జగన్... మేం ఫ్లెక్సీలు పెడితే గుండె ఆగి చస్తావు!
- చిల్లర వేషాలొద్దు...మమ్మల్ని కెలికితే వైసిపికి అంతిమయాత్రే
- యూనివర్సిటీలను వైసిపి కార్యాలయాలుగా మార్చేశారు
- ప్రకాశం జిల్లా అభివృద్ధిపై చర్చకు సిద్ధం...దమ్ముంటే రండి
- జెండామోసిన కార్యకర్తలను గుండెల్లో పెట్టుకొని చూసుకుంటా
- వెలుగొండ పూర్తిచేస్తాం... వలసలను నివారిస్తాం!
- కనిగిరిని మాఫియాలకు అడ్డాగా మార్చిన ఎమ్మెల్యే మధుసూదన్
- కనిగిరి బహిరంగసభలో యువనేత నారా లోకేష్

4,5




రఘురామా...

## నిన్ను చంపేస్తా!

- పార్లమెంట్‌లో సభ్యత మరిచి ప్రవర్తించిన వైసీపీ ఎంపీ ఎంవీవీ
- తోటి సభ్యుడిపై బూతుపురాణం... విస్తుపోయిన ఇతర సభ్యులు

3

వంగలపూడి అనిత ఆధ్వర్యంలో

## మహిళల ఆత్మగౌరవ దీక్ష



- నేడు విజయవాడ వేదికగా నిరసన కార్యక్రమం
- పార్టీలకు అతీతంగా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు

12

## మణిపూర్‌లో దుశ్శాసన పర్వం

సుప్రీంకోర్టు, ప్రధానమంత్రి సీరియస్

22

| యువగళం పాదయాత్ర | ఇప్పటి వరకు నడిచిన దూరం: 2120.3 కి.మీ. | 20-7-2023 నడిచిన దూరం: 14.4 కి.మీ. |
|---|---|---|

చైతన్యరథం

# యువగళం-జనవాణి

# 160వ రోజు




## 20-07-2023

**ఎర్రఓబునపల్లి, కనిగిరి అసెంబ్లీ నియోజకవర్గం (ప్రకాశం జిల్లా).**

**రైతుల భూములను కబ్జాచేసి, ఎదురుకేసులు పెట్టడం సైకో పాలనలో నయా ట్రెండ్!**

ఈరోజు కనిగిరి శివారు శంకవరం క్యాంప్ సైట్ నుండి పాదయాత్ర ప్రారంభించాను. దారిపొడవునా జనం తండోపతండాలుగా వచ్చి యువగళానికి సంఘీభావం తెలపడం చూస్తే నాలుగేళ్ల రాక్షసపాలనలో ప్రజలు ఎంతలా ఇబ్బందులు పడుతున్నారో అర్థమైంది. యడవల్లికి చెందిన రైతులు తమ గోడు విన్నిస్తూ... మా గ్రామంలోని సర్వే నెం. 197,198, 207లోని భూములను మేము 70 ఏళ్లుగా సాగు చేసుకుంటున్నాము. వైసిపి నేతలు రికార్డులను తారుమారు చేసి అక్రమంగా పాస్ పుస్తకాలు తెప్పించుకున్నారు. దీనిపై మేం కోర్టుకు వెళ్లగా మాకు అనుకూలంగా తీర్పు వచ్చింది. అయినా మమ్మల్ని భూముల్లోకి వెళ్లనీయకుండా వేధిస్తున్నారు. పొలాలకు వెళ్లే దారిలో గోతులు తవ్వి మమ్మల్ని ఇబ్బంది పెడుతున్నారని వాపోయారు. నందనమారెళ్ల గ్రామస్తులు తమ కష్టాలను తెలియజేస్తూ... 1956 నుండి మా పూర్వీకుల ద్వారా సంక్రమించిన భూములో మేము వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాం. స్థానిక వైసిపి నేతలు మా భూములను ఆక్రమించారు. దీనిపై నిలదీసినందుకు మమ్మల్ని కొట్టి, తిరిగి మాపైనే తప్పుడు కేసులు బనాయించారని ఆవేదన చెందారు. మాకు సంక్షేమ పథకాలు కూడా ఆపేసి వేధిస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో గత నాలుగేళ్లుగా వైసిపి దొంగలతో పోలీసులు కుమ్మక్కయి బాధితులపైనే తప్పుడు కేసులు పెట్టడం నయా ట్రెండ్‌గా మారింది. ముఖ్యమంత్రి జగన్ కోర్టు తీర్పులను సైతం లెక్కచేయకుండా రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలుచేస్తూ అటవిక పాలన సాగిస్తున్నారు. అధికారపార్టీ వత్తిళ్లకు తలొగ్గి ఇటువంటి పనులుచేసే పోలీసులు రాబోయే రోజుల్లో పర్యవసానాలను ఎదుర్కోక తప్పదు.

పాదయాత్రదారిలో తుమ్మలగుంటకుచెందిన అలమల ఆవులయ్య తమసమస్యను తెలియజేస్తూ...ఎన్నికలకు ముందు ఎమ్మెల్యే మధుసూధన్ మా ఇంటికి వచ్చి మనంమనం ఒక కులం వాళ్లమని అడిగితే ఓటేశాను. ఎమ్మెల్యేగా గెలిచిన నాలుగేళ్లలో ఒకసారి కూడా మాఊరి వైపు రాలేదు.నా మనవడికి అమ్మఒడి రాలేదు,నాభార్యకు చేయూత ఇవ్వలేదు. కనీసం ఒక్కరికైనా ఇవ్వండని సచివాలయంలో అడిగితే నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారు,మంచినీళ్లు కూడా కనిగిరి వెళ్లికొనుక్కుని తెచ్చుకుంటున్నాను. గతంలో చేసిన పొరపాటు మరోమారు చేయబోనని అన్నాడు. పెదచెర్లోపల్లికి చెందిన కృష్ణమ్మ తమ ఇబ్బందులను చెబుతూ...మా గ్రామప్రజలంతా ఇల్లు కట్టు కోవడానికి అవసరమైన ఇసుకను దగ్గర్లోనే పాలేటిగంగ వాగునుంచి తెచ్చుకుంటూ ఉంటాం. ఈ ప్రభుత్వం వచ్చాక వైసీపీనేతల వత్తిడితో మాపై పోలీసుల కేసుపెట్టారు. లక్ష రూపాయలు కట్టి ట్రాక్టర్‌ను విడిపించుకున్నాం. గతంలో ఎన్నడూ ఇలాంటి పరిస్థితులు చూడలేదని బాధపడింది. పంచభూతాల్లో దేనిని వైసిపి సైకోలువదలడంలేదు. రాబోయే రోజుల్లో పీల్చేగాలిపైనా పన్నేస్తారని అందుకే చెబుతున్నాను. కనిగిరిలో కొందరు స్థానికులు ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ అక్రమాల చిట్టాను నాకు అందజేశారు. నియోజకవర్గంలో ఏ పని జరగాలన్నా అయనకు 20శాతం కప్పం కట్టాలట. సెంటుస్థలాల కోసం 45ఎకరాల భూమిని ఎకరా రూ.3లక్షలకు కొని,ప్రభుత్వానికి రూ.15 లక్షలకు అమ్మేసి రూ.6 కోట్లు కొట్టేశాడు. మట్టి పనుల పేరుతో ఎమ్మెల్యే, ఆయన అనుచరులు రూ.100 కోట్లు మింగేశారు. మధుసూధన్ భూకబ్జాలకు సహకరించలేదని ఎమ్మార్వో సుధాకర్‌ని సస్పెండ్ చేయించాడు. ఉపాధిహామీ పథకంలో భాగంగా రోడ్లు వెయ్యకుండానే రూ.5 కోట్లు కొట్టేశాడు. అగ్రిగోల్డ్ భూముల్లో జామాయిల్ కర్రను లేపేశాడు. వెలిగండ్ల మండలం తహసీల్దార్ కార్యాలయం సమీపంలో సర్వే నంబర్ 349/2 లో ఉన్న భూమిని ఎమ్మెల్యే అనుచరుడు మురళి కబ్జా చేసి లేబెట్ వేశాడు. కనిగిరి నియోజకవర్గంలో వందల ఎకరాల అసైన్డ్ భూములు, ఇసుక, మట్టి కొట్టేశారు. పామూరు మండలం నర్రమారెళ్లలో 70ఎకరాల భూమి కొట్టేయడానికి స్కెచ్ వేయగా, బాధితులు కోర్టులో పోరాడుతున్నారు. మధుసూదన్ కనుసన్నల్లో రేషన్ బియ్యం మాఫియా పేదల బియ్యాన్ని కాకినాడ పోర్టు ద్వారా ఎక్స్ పోర్ట్ చేస్తున్నారు. కనిగిరి నియోజకవర్గాన్ని ల్యాండ్, శ్యాండ్, వైన్, మైన్ మాఫియాలకు అడ్డాగా మార్చేశాడు. సిఎం జగన్ హోల్ సేల్ గా రాష్ట్రాన్ని దోచేస్తుంటే, ఆయన సామంతరాజులు నియోజకవర్గాల్లో రిటైల్ దోపిడీపర్వాన్ని సాగిస్తున్నారు. ఒకపక్క వలసలు, మరోవైపు గుక్కెడు నీటికోసం కనిగిరి ప్రజలు అల్లాడుతుంటే పట్టించుకోని ఎమ్మెల్యే... పూర్తిగా దోపిడీపైనా దృష్టిసారించారు. ఇటువంటి అవినీతి అనకొండల భరతం పట్టడానికే నేను యువగళం పాదయాత్ర ప్రారంభించాను, ప్రజలంతా నాతో గొంతు కలపండి.


Yours
**Nara Lokesh**

### యువగళం పాదయాత్ర షెడ్యూల్

ఇప్పటి వరకు నడిచిన మొత్తం దూరం: 2120.3 కి.మీ.
నిన్న నడిచిన దూరం 14.4 కి.మీ.
**161 వరోజు**
**(21-7-2023)**
పాదయాత్ర వివరాలు
మార్కాపురం అసెంబ్లీ నియోజకవర్గం
(ప్రకాశం జిల్లా)

మధ్యాహ్నం
**12.00** – ఎర్రఓబునపల్లి క్యాంప్ సైట్‌లో కమ్మ సామాజికవర్గీయులతో ముఖాముఖి.

సాయంత్రం
**2.00** – ఎర్రబోయినపల్లి క్యాంప్ సైట్ నుంచి పాదయాత్ర ప్రారంభం.
**2.30** – మార్కాపురం అసెంబ్లీ నియోజకవర్గంలోకి ప్రవేశం.
**3.30** – పెద్దారికట్లలో స్థానికులతో సమావేశం.
**5.30** – చిన్నారికట్లలో స్థానికులతో సమావేశం.
**7.45** – కంభాలపాలెంలో స్థానికులతో సమావేశం.
**9.15** – పొదిలి శివారు పోతవరం విడిది కేంద్రంలో బస.



**సోమశిల**

దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న సోమశిల ప్రాజెక్టు పనులు 1989లో పూర్తిచేసి నెల్లూరు జిల్లాలో 4.25 లక్షల ఎకరాలకు సాగునీరు అందించిన రైతు బాంధవుడు అన్న ఎన్.టి.ఆర్.

– టి.డి.జనార్ధన్



యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర ప్రస్తుతం ప్రకాశం జిల్లా కనిగిరిలో ఉధృతంగా కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ప్రత్యేక స్వాగత ఏర్పాట్లు చేశారు. అందులో భాగంగా గురువారం కనిగిరిలో విరివిగా లభించే బత్తాయిలతో ప్రత్యేకంగా తయారు చేయించిన భారీ గజమాలతో లోకేష్‌కు స్వాగతం పలికారు.

**మన చంద్రన్న**
అభివృద్ధి, సంక్షేమ విజనరీ



**సీయంఈవై పథకం...**

బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ యువతకు స్వయం ఉపాధి కల్పనకు 15 మంది సభ్యుల గ్రూపుకు 2 లక్షల వరకు 37,885 గ్రూపులకు 1996 డిసెంబర్ 1న మంజూరు చేశారు మన చంద్రన్న

– టి.డి. జనార్ధన్

చైతన్యరథం

# పవన్‌పై కేసులకు జగన్‌రెడ్డి ఒకే

◆ వాలంటీర్లపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారంటూ ప్రభుత్వం చర్యలు

◆ జైలుకు వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నా: పవన్ కల్యాణ్

అమరావతి (చైతన్యరథం): వారాహి యాత్రలో భాగంగా ఇటీవల జనసేన అధినేత పవన్ కల్యాణ్ వాలంటీర్ల విషయంలో కీలక వ్యాఖ్యలు చేశారు. వివిధ పత్రికలు, ప్రసార మాధ్యమాల్లో వచ్చిన వార్తల ఆధారంగా పవన్ కల్యాణ్ పై కేసు నమోదుకు ఏపీ ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. జులై 9న ఏలూరు సభలో పవన్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో 29వేల మంది మహిళలు అదృశ్యమయ్యారని, వీరిలో కొంత మంది మాత్రమే ట్రేస్



అయ్యారు.. మిగతా వారు ఏమయ్యారో తెలియదని వ్యాఖ్యానించారు. వాలంటీర్లు సేకరించిన సమాచారం సంఘ విద్రోహ శక్తుల చేతుల్లోకి వెళ్తోందని ఆరోపించారు.

ఈ వ్యాఖ్యలపై సీఆర్ పీసీలోని 199/4 ప్రకారం కేసు నమోదుకు అనుమతిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు పవన్ కల్యాణ్ పై పరువు నష్టం కేసులు పెట్టాలని పబ్లిక్ ప్రాసిక్యూటర్లను ఆదేశిస్తూ గ్రామవార్డు వాలంటీర్లు, సచివాలయాల శాఖ అదేశాలు ఇచ్చింది. ఇందులో భాగంగా గురువారం మంగళగిరిలోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో నోటీసులు అందజేశారు. ప్రభుత్వ చర్యలపై పవన్ స్పందించారు. రాష్ట్రం కోసం జైలు కెళ్లడానికి, దెబ్బలు తినేందుకు సిద్ధంగా ఉన్నానని, మీరు చేసే ప్రాసిక్యూషన్లకు భయపడనని, అరెస్ట్‌కు సిద్ధంగా ఉన్నట్లు ఆయన ప్రకటించారు.

## ప్రొఫెషనల్ వింగ్ మెంబర్ షిప్‌డ్రైవ్‌కు సహకరించాలి

**నియోజకవర్గ బాధ్యులకు టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు పిలుపు**



అమరావతి(చైతన్యరథం): టీడీపీ అనుబంధ విభాగమైన తెలుగు ప్రొఫెషనల్ వింగ్ మెంబర్ షిప్ డ్రైవ్ కార్యక్రమం ప్రస్తుతం జరుగుతుందని, ప్రొఫెషనల్ వింగ్ వారు,వారి సభ్యులతో సమావేశాలు,పార్టీ కార్యక్రమాలు జరుపుకోవడానికి సహకరించాలని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్‌లకు పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు ఒక పత్రికా ప్రకటనలో కోరారు. "మీరు అందరూ తెలుగు ప్రొఫెషనల్స్ వింగ్ ప్రతినిధులకు మీ పరిధిలోని నియోజకవర్గ స్థాయి, ఇతర ప్రాంతాలలో పని చేస్తున్న వివిధ రంగాలలో ఉన్న ప్రొఫెషనల్స్ వివరాలు వారికి అందించాలని కోరారు. వీటితో పాటు వారికి మన క్షేత్రస్థాయి నుంచి నాయకులు వారికి అన్ని రకాలుగా సహకరించాలని కోరుతున్నాను. ప్రొఫెషనల్ వింగ్ వారు,వారి సభ్యులతో సమావేశాలు,పార్టీ కార్యక్రమాలు జరుపుకోవడానికి సహక రించాలని కోరుతున్నాను. "అని అచ్చెన్నాయుడు ప్రకట న విడుదల చేశారు.

## రఘురామా... నిన్ను చంపేస్తా





అమరావతి/ఢిల్లీ (చైతన్యరథం) పార్లమెంట్ సెంట్రల్ హాల్?లో వైసీపీ రెబల్ ఎంపీ రఘురామకృష్ణరాజుపై విశాఖ వైసీపీ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ అసభ్య పదజాలంతో విరుచుకుపడ్డారు. తన కుటుంబ సభ్యుల కిడ్నాప్ వ్యవహారంపై లోక్‌సభ స్పీకర్, కేంద్ర హోంమంత్రిత్వ శాఖకు రఘురామ లేఖ రాయడంపై ఎంవీవీ ఆగ్రహం వ్యక్తం చేశారు. చంపేస్తా అంటూ... ఇతర ఎంపీల ముందే సాటి ఎంపీపై తీవ్ర స్థాయిలో బూతులు తిడితూ నానా యాగీ చేశారు. నువ్వెవడివి నా కుటుంబం గురించి లేఖ రాయడానికి? అంటూ ఆగ్రహంతో ఊగిపోయారు. చెప్పలేని బూతులు... రాయలేని భాషలో ఎంపీ రఘురామకృష్ణరాజుపై పార్లమెంటు ఆవరణలో వైసీపీ ఎంపీ దూషణలకు పాల్పడ్డారు. ఎంవీవీ ప్రవర్తనపై సెంట్రల్ హాల్‌లో కూర్చున్న ఇతర ఎంపీలు ఆందోళనకు గురయ్యారు. ఈ ఘటనపై ఎంపీ రఘురామ స్పీకర్‌కు ఫిర్యాదు చేశారు. పరిస్థితిని గమనించిన వైసీపీ లోకసభా పక్ష నేత మిథున్‌రెడ్డి.. ఎంవీవీని బయటికి తీసుకువెళ్లే ప్రయత్నం చేశారు. అయితే ఎంవీవీ దూషిస్తున్నంత సేపు మౌనంగానే ఎంపీ మిథున్‌రెడ్డి సెంట్రల్ హాల్‌లో కూర్చోవడం గమనార్హం.

### ఎన్నికల వ్యూహంపై సీనియర్ నేతలతో

## బాబు సుదీర్ఘ చర్చలు

(మొదటి పేజీ తరువాయి)

వ్యతిరేకతను ఓటు రూపంలో మార్చుకునే మెకానిజం వ్యవస్థను నేతలకు అధినేత వివరించారు. బూత్ స్థాయి నుంచి ఇన్‌చార్జ్ వరకూ యాక్షన్‌ప్లాన్ తయారు చేసుకునేలా కార్యాచరణను ప్రకటించారు.ప్రతీ ఇన్‌చార్జ్ పనితీరుపై రెండేసి సర్వేలు నిర్వహిస్తూ ప్రతి నెలా నివేదిక ఇచ్చే ప్రక్రియకు చంద్రబాబు శ్రీకారం చుట్టారు.ప్రతీ నియోజకవర్గంలో గతమూడు ఎన్నికల ఫలితాలు విశ్లేషించి తాజా పరిస్థితులకుతగ్గట్టుగా నేతలకు యాక్షన్‌ప్లాన్‌ను కమిటీలు ఇవ్వనున్నాయి. ఇందుకోసం ప్రతీ నియోజకవర్గానికి బ్యాకా ఫీస్ బృందంగా ప్రత్యేక కమిటీలు ఏర్పాటుచేశారు. బూత్ కమిటీలు,క్లస్టర్ ఇన్‌చార్జ్ యూనిట్ ఇన్ఛార్జ్ పనితీరును కమిటీ సభ్యులు ఎప్పటికప్పుడు పరిశీలించనున్నారు. ఏ స్థాయిలో పొరపా టు ఉంటే ఆ స్థాయిలో తప్పులు సరిదిద్దుకునేలా ప్రతినెలా నివేదికలు ఇవ్వనున్నాయి. నాలుగు స్థాయిల్లో ప్రతీ ఒక్కరి పనితీరు బేరీజు వేసుకుని వారికి పదవుల్లో ప్రాధాన్యం కల్పించాలని అధి నేత చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారు.



చైతన్యరథం

# యువగళాన్ని అడ్డుకునేందుకు ఐప్యాక్‌తో డ్రామాలు!



కనిగిరి: యువగళాన్ని అడ్డుకునేందుకు జగన్ అన్ని ప్రయత్నాలుచేసి ఫెయిల్ అయ్యాడు, ఇప్పుడు కొత్త డ్రామాలు మొదలు పెట్టాడు, నా యాత్రకి ఐప్యాక్ టీంని పంపిస్తే మన వాళ్లు పట్టేసారు, యువగళం మొత్తం లైవ్‌లో వస్తుంది సైకో జగన్, ఐప్యాక్ ఇక్కడికొచ్చి ఏం పీకుతుందని యువనేత నారా లోకేష్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కనిగిరిలో నిర్వహించిన బహిరంగసభలో లోకేష్ మాట్లాడుతూ ఐప్యాక్ ప్లాన్ కూడా ఫెయిల్ అయ్యింది. వెంటనే ప్యాలస్ బ్రోకర్ సజ్జలను పిలిచి చితక బాదాడు. ప్రకాశం జిల్లాలో యువగళం ప్రభం జనంలా సాగుతుంది. అడ్డుకోవడానికి ఏదో ఒకటి చెయ్యి అని చెప్పాడు.వెంటనే ప్యాలస్ బ్రోకర్ వైసిపి నేతల్ని, వాలంటీర్లను రంగంలోకి దింపాడు. అర్ధరాత్రి దొంగల్లా ఫ్లెక్సీలు పెడితే మన వాళ్లు పట్టేసారు. వాళ్లకి ఫ్లెక్సీలు వెయ్యడం కూడా రాదు. అందుకే అనేది వైసిపి ఒక చిల్లర పార్టీ. ఫ్లెక్సీలు మేము పెట్టలేమా? మేము పెడితే నువ్వు గుండె ఆగి చస్తావ్. జగన్ ఒక దొంగ..షర్మిలే వైఎస్ నిజమైన వారసురాలు.. ఇట్లు షర్మిలఫ్యాన్స్ అని ఫ్లెక్సీవేయిం చమంటావా? అమ్మకి అన్నం పెట్టని వాడు చిన్నమ్మకి గాజులు కొంటాడా? ఇట్లు విజయలక్ష్మి ఫ్యాన్స్ అని ఫ్లెక్సీ వేయించమంటావా? మిస్టర్ జగన్... మమ్మల్ని కెలకొద్దు నీకు నిద్ర లేకుండా చేస్తాం. నీకు ముందే చెప్పా సాగనిస్తే పాదయాత్ర.. అడ్డు కుంటే దండయాత్ర. కానీ ఇప్పుడు స్లోగన్ మార్చా సాగనిస్తే పాదయాత్ర.. కెలికితే వైసిపికి అంతిమయాత్ర.

## కనిగిరి గడ్డపై పాదయాత్ర చేయడం అదృష్టం

కందుకూరు అదిరిపోయింది, కొండపి దద్దరిల్లింది, కనిగిరి కదం తొక్కింది. కాటమరాజు పాలించిన బంగారుకొండ కనిగిరి. పోరాటాల గడ్డ కనిగిరి. ఎంతో ఘన చరిత్ర ఉన్న కనిగిరి గడ్డపై పాదయాత్ర చెయ్యడం నా అదృష్టం. యువగళం.. మన గళం.. ప్రజాబలం. యువగళం అంటే జగన్‌కి భయం, ఎందుకో చెబుతా. నన్ను అడ్డుకోమని పోలీసుల్ని పంపాడు...అంబేద్కర్ గారి రాజ్యాంగాన్ని అడ్డుకునే దమ్ము ఎవరికైనా ఉందా? నా మైక్ లాక్కున్నారు...విశ్వవిఖ్యాత స్వర్గీయ శ్రీ నందమూరి తారకరామారావు గారి గొంతు ఆపే సత్తా ఎవడికైనా ఉందా? నా స్టూల్ లాక్కున్నారు...ఇది చంద్రబాబు గారి గుండె...తగ్గుతామా? తగ్గేదేలేదు.

## టెన్త్ ఫెయిల్ జగన్...కేంబ్రిడ్జి డైలాగులు!

చంచల్ గూడా జైల్ స్టూడెంట్ నంబర్ 6093 ఈ మధ్య జబర్దస్త్ కామిడీ చేస్తున్నాడు. మన యూనివర్సిటీలు అక్స్ ఫర్డ్, కేంబ్రిడ్జ్ తో పోటీపడాలి అంటున్నాడు. అది బిల్డప్. రియాలిటీ ఏంటో తెలుసా? అరకులోయ డిగ్రీ కాలేజ్‌లో పైకప్పు కూలింది. అక్కడ ఉన్న స్టూడెంట్స్ పరిగెత్తి ప్రమాదం నుండి తప్పించుకున్నారు. పులిరాముడి గూడెంలోని గిరిజన సంక్షేమ హాస్టల్‌లో నాలుగో తరగతి చదువుతున్న అఖిల్‌ని హత్య చేసారు. స్కూళ్లలో టీచర్లు లేరు... చాక్ పీసులకి దిక్కులేదు. యూనివర్సిటీలను వైసిపి కార్యాలయాలుగా మార్చేసాడు. యూనివర్సిటీలకు చెందిన రూ.150కోట్ల నిధులు పక్కదారి పట్టించాడు. కొత్తగా ఒక ప్రొఫెసర్‌ని నియమించలేదు. టెన్త్ ఫెయిల్ జగన్ నీకు అక్స్‌ఫర్డ్, కేంబ్రిడ్జ్ లాంటి భారీ డైలాగులు అవసరమా?

## ఊరికో ప్యాలెస్ ఉన్నడు పేదవాడా?

జగన్ కులం క్యాష్, జగన్ మతం క్యాష్. లక్ష కోట్లు ఆస్తి ఉన్నా, లక్ష రూపాయల చెప్పులు వేసుకొని తిరుగుతున్నా,వెయ్యి రూపాయల వాటర్ బాటిల్ తాగుతున్నా పేదవాడ్ని అంటూ అబద్ధం చెబుతాడు. బెంగుళూరు లో ప్యాలస్, హైదరాబాద్‌లో ప్యాలస్, తాడేపల్లిలో ప్యాలస్, ఇడుపులపాయలో ప్యాలస్, ఇప్పుడు వైజాగ్‌లో మరో ప్యాలస్ కడుతున్నాడు. ఇన్ని ప్యాలస్‌లు ఉన్నా పేదవాడ్ని అని చెబుతాడు. సిమెంట్ కంపెనీలు, పవర్ ప్లాంట్లు, సొంత టివి, ఛానల్ ఉన్నా పేదవాడ్ని అని చెబుతాడు.

## జగన్ డిల్లీ ఎందుకు వెళ్లాడు?

జగన్ స్పెషల్ ఫ్లైట్‌లో మళ్లీ ఢిల్లీ ఎందుకు వెళ్లాడు? మొదటి ఆప్షన్ బాబాయ్ మర్డర్ కేసులో ఏ8 అవినాష్‌కి కాపాడటానికి. రెండో ఆప్షన్ ఏ9 గా జగన్ పేరు పెట్టకుండా ఢిల్లీ పెద్దల కాళ్లు పట్టుకోవడానికి. మూడో ఆప్షన్. భార్య భారతీరెడ్డి గారిని కేసు నుండి తప్పించాడనికి. నాలుగో అప్షన్. అల్ ది ఎబోవ్. ఇప్పుడు చెప్పండి పిన్ని పసుపు,కుంకుమ చెరిపేసింది ఎవరు? పిన్ని తాళి తెంచింది ఎవరు? చెల్లిపై నిందలు వేసింది ఎవరు? బాబాయ్ మర్డర్ ఎవరి రక్త చరిత్ర? జగనాసుర రక్త చరిత్ర.

## కటింగ్ అండ్ ఫిటింగ్ మాస్టర్ జగన్

జగన్ కట్టింగ్ అండ్ ఫిట్టింగ్ మాస్టర్. ఫిట్టింగ్ ఎలా ఉంటుందో చెబుతా. జగన్ కి రెండు బటన్స్ ఉంటాయి. ఒకటి బ్లూ బటన్. రెండోవది రెడ్ బటన్. బ్లూ బటన్ నొక్కగానే మీ అకౌంట్ లో 10 రూపాయలు పడుతుంది. రెడ్ బటన్ నొక్కగానే మీ అకౌంట్ నుండి 100 రూపాయలు పోతుంది. అది ఎలాగో మీకు చెబుతా. విద్యుత్ ఛార్జీలు 9 సార్లు బాదుడే బాదుడు, ఆర్టీసీ బస్ ఛార్జీలు 3 సార్లు బాదుడే బాదుడు, ఇంటి పన్ను బాదుడే బాదుడు, చెత్త పన్ను బాదుడే బాదుడు. పెట్రోల్, డీజిల్ ధరలు బాదుడే బాదుడు, నిత్యావసర సరుకుల ధరలు బాదుడే బాదుడు. కిలో టమాటో రూ.100, కిలో పచ్చిమిర్చి రూ.100, మీకు ఇంకో ప్రమాదం కూడా ఉంది త్వరలోనే వాలంటీర్ వాసు మీ ఇంటికి వస్తాడు. మీరు పీల్చే గాలిపై కూడా పన్నేస్తాడు.

## దమ్ముంటే బిల్లులపై స్టిక్కర్లు వేయండి

జగన్ కి దమ్ముంటే ఇంటికి స్టిక్కర్ కాదు కరెంట్ బిల్లుకి, బస్సు టికెట్ మీద, పెట్రోల్, డీజిల్ బిల్లు మీద, చెత్త పన్ను మీద, ఇంటి పన్ను మీదా స్టిక్కర్ వెయ్యాలి. జగన్ కట్టింగ్ మాస్టర్. అది ఎలాగో చెబుతాను. అన్న క్యాంటీన్ కట్, పండుగ కానుక కట్, పెళ్లి కానుక కట్, చంద్రన్న భీమా కట్, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ కట్, ఫీజు రీయిం బర్స్మెంట్ కట్, 6 లక్షల పెన్షన్లు కట్, డ్రిప్ ఇరిగేషన్ కట్. 100 సంక్షేమ కార్యక్రమాలు రద్దు చేసిన మొదటి సీఎం ఈజగన్. జగన్ మహిళల్ని నమ్మించి మోసం చేసాడు. సంపూర్ణ మద్యపాన నిషేధం తర్వాతే ఓట్లు అడుగుతా అన్నాడు. ఇప్పుడు ఏంమొఖం పెట్టుకొని ఓట్లు అడుగుతున్నాడు. 45 ఏళ్లకే బీసీ, ఎస్సీ, ఎస్టీ మహిళలకు పెన్షన్ అన్నాడు. పెన్షన్ దేవుడెరుగు పాపం మహిళలు దాచుకున్న అభయహస్తం డబ్బులు 2500 కోట్లు కొట్టేసాడు. ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికి అమ్మఒడి ఇస్తా అని మోసం చేసాడు.

## కన్నీళ్లు తుడిచేందుకే మహాశక్తి

2వేల కి.మీ.ల పాదయాత్రలో మీ కష్టాలు చూసాను... కన్నీళ్లు తుడిచేందుకే భవిష్యత్తుకు గ్యారంటీ పేరుతో అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రకటించాం. మహాశక్తి పథకం కింద... ఆడబిడ్డ నిధి:- 18 ఏళ్లు నిండిన మహిళలకు - నెలకు రూ.1500 అంటే ఏడాదికి రూ.18 వేలు, 5 ఏళ్లకు రూ.90 వేలు. 2) తల్లికి వందనం: ప్రతి తల్లికి ఏడాదికి రూ.15 వేలు. ఇద్దరు ఉంటే రూ.30 వేలు. 3) దీపం పథకం: ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం 4) ఉచిత ప్రయాణం: మహిళలకు ఉచిత ప్రయాణం.

## ప్రతిఏటా జాబ్ నోటిఫికేషన్ ఇస్తాం

జగన్ యువత భవిష్యత్తుపై దెబ్బకొట్టాడు. యువత ఎప్పుడూ పేదరికంలో ఉండాలి అని జగన్ కోరుకుంటున్నాడు. జాబ్ క్యాలెండర్ ఇవ్వలేదు, 2.30 లక్షల ఉద్యోగాలు ఇవ్వలేదు, ప్రతి ఏటా 6,500 పోలీసు ఉద్యోగాలు ఇవ్వలేదు, గ్రూప్2 లేదు, డిఎస్సి లేదు. ఉన్న అంబేద్కర్ స్టడీ సర్కిల్స్, బీసీ స్టడీ సర్కిల్స్ మూసేసాడు. జీఓ77 తీసుకొచ్చి ఉన్నత విద్య చదువుతున్న వారికీ ఫీజు రీయింబర్స్మెంట్ పథకం రద్దు చేసాడు. యువగళాన్ని విన్నాం. ప్రభుత్వ, ప్రైవేట్, స్వయం ఉపాధి ద్వారా 5ఏళ్లలో 20లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం. నిరుద్యోగ యువతకు యువగళం నిధి కిందనెలకు రూ.3000 ఇస్తాం. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి ఏడాది జాబ్ నోటిఫికేషన్ ఇస్తాం. పెండింగ్ పోస్టులు అన్ని భర్తీ చేస్తాం. అన్ని జిల్లాల్లో స్టడీ సర్కిల్స్ ఏర్పాటు చేస్తాం.

## రైతులకు ఉరితాడు బిగించాలని చూస్తున్నారు!

జగన్ రైతులు లేని రాజ్యం తెస్తున్నాడు. జగన్ పరిపాలనలో నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులతో రైతులు నష్టపోతున్నారు. రైతుల ఆత్మహత్యల్లో ఏపీ నంబర్ 3, కౌలు రైతుల ఆత్మహత్యల్లో నంబర్ 2. రైతుల్ని ఆదుకోకపోగా ఇప్పుడు మోటార్లకు మీటర్లు పెడుతున్నాడు. ఆ మీటర్లు రైతులకు ఉరితాళ్లు. మీటర్లు బిగిస్తే పగలగొట్టండి. టిడిపి మీకు అండగా ఉంటుంది. రైతుల బాధలు చూసాం. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే అన్నదాతకు ఏడాదికి రూ.20 వేలు ఇస్తాం.

## పెన్షన్ ఇవ్వలేని దివాలాకోరు ప్రభుత్వం

జగన్ ఉద్యోగస్తులను వేధిస్తున్నాడు. వారంలో సీపీఎస్ రద్దు చేస్తా అని 200 వారాలు దాటినా సీపీఎస్ రద్దు చెయ్యలేదు. ఇప్పుడు జిపిఎస్ అంటూ కొత్త డ్రామా మొదలు పెట్టాడు. పోలీసులకు 4 సరెండర్స్, 8 టిఎ, డీఏలు పెండింగ్ పెట్టాడు. ఆఖరికి జిపిఎఫ్ డబ్బులు కూడా లేపేశారు. మెడికల్ బిల్లులు కూడా ఇవ్వడం లేదు. పోలీసులు దాచుకున్న జిపిఎఫ్ డబ్బు సైతం కొట్టేసాడు. నేను ప్రతి రోజూ మాట్లాడుతుంటే భయపడి కొంత బకాయి తీర్చాడు. ఇంకా రావాల్సింది చాలా ఉంది.ఆఖరికి పెన్షనర్లకు పెన్షన్ ఇవ్వలేని దివాలాకోరు ప్రభుత్వం ఇది.

(మిగతా వివరాలు 5వ పేజీలో)

చైతన్యరథం

# యువగళాన్ని అడ్డుకునేందుకు ఐప్యాక్‌తో డ్రామాలు!



## జగన్ పాలనలో బిసిలపై వేధింపులు

బీసీలు పడుతున్న కష్టాలు నేను నేరుగా చూసాను. సైకోపాలనలో 26 వేల బిసిలపై అక్రమ కేసులు, నిధులు, కుర్చీలు లేని కార్పొరేషన్లు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ఉపకులాల వారీగా నిధులు, బీసీల కోసం ప్రత్యేక రక్షణ చట్టం తీసుకొస్తాం. 15 ఏళ్ల పిల్లాడిని పెట్రోల్ పోసి తగలబెట్టి చంపేస్తే సీఎం స్పందించలేదు. అమర్నాధ్ గౌడ్ చేసిన తప్పేంటి? తన అక్కని వేధిస్తున్న వైసిపి కార్యకర్త వెంకటేశ్వరరెడ్డిని అడ్డుకున్నాడు. బీసీలు అంటే జగన్‌కి చిన్నచూపు. అమర్నాధ్ గౌడ్ బీసీ కాబట్టే జగన్ కుటుంబాన్ని పరామర్శించాడనికి కూడా వెళ్లలేదు. టిడిపి అమర్నాథ్ కుటుంబాన్ని ఆదుకుంది. మేం వచ్చాక అమర్నాధ్ గౌడ్‌ని చంపిన వారిని కఠినంగా శిక్షిస్తాం. జగన్ పాలనలో మైనార్టీలను చిత్రహింసలకు గురిచేసాడు. అబ్దుల్ సలాం, కరీముల్లా, ఇబ్రహీం, మిస్బా, హాజీరా. ఇలా ఎంతో మంది బాధితులు. మైనార్టీలకు ఉన్న అన్ని సంక్షేమ కార్యక్రమాలు రద్దుచేసాడు. దుల్హన్, విదేశీ విద్య, రంజాన్ తోఫా, ఇమామ్, మౌజమ్‌లకు గౌరవ వేతనం, మసీదుల అభివృద్ధికి నిధులు కూడా ఇవ్వడం లేదు.

## దళితులను చంపడానికి స్పెషల్ లైసెన్సులిచ్చారు

డాక్టర్ సుధాకర్ దగ్గర నుండి డాక్టర్ అచ్చెన్న వరకూ జగన్ పాలనలో దళితుల్ని ఎలా చంపారో చూసారు. దళితుల్ని చంపడానికి జగన్ వైసిపి నాయకులకు స్పెషల్ లైసెన్స్ ఇచ్చాడు. 27దళిత సంక్షేమ కార్యక్రమాలు రద్దు చేసాడు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే దళితులను వేధించిన వారిని కఠినంగా శిక్షిస్తాం. జగన్ రద్దు చేసిన 27 దళిత సంక్షేమ కార్యక్రమాలను తిరిగి ప్రారంభిస్తాం. తాడిపత్రిలో వైసిపి నేతల ఒత్తిడి తట్టుకోలేక దళిత సిఐ ఆనందరావు గారు ఆత్మహత్య చేసుకున్నారు. టిడిపి నేత జేసి ప్రభాకర్‌రెడ్డి, కార్యకర్తలపై కేసులు పెట్టాలని ఎమ్మెల్యే పెద్దారెడ్డి ఒత్తిడి చెయ్యడంతోనే ఆనందరావు గారు ఫ్యాన్‌కి ఉరి వేసుకొని చనిపోయారు. జగన్ ఆ కుటుంబానికి అన్యాయం చేసాడు. ఆనందరావు కుటుంబాన్ని టిడిపి ఆదుకుంటుంది. ఆనందరావు ఆత్మహత్యకు కారణం అయిన వారిని టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే శిక్షిస్తాం.

## ప్రకాశం జిల్లాకు జగన్ పీకిందేమిటి?

ఉమ్మడి ప్రకాశం జిల్లా ప్రజలు జిల్లా ప్రజలు 2019లో టిడిపి గౌరవాన్ని నిలబెట్టారు. 4 సీట్లు గెలిపించారు. 2024లో అధికారంలోకి వచ్చిన వెంటనే ఉమ్మడి ప్రకాశం జిల్లాని గుండెల్లో పెట్టుకొని అభివృద్ధి చేస్తాం. 2019లో వైసిపి 8సీట్లు గెలిచింది. టిడిపి ఎమ్మెల్యేని కూడా పార్టీలో చేర్చుకున్నారు. మొత్తం 9 ఎమ్మెల్యేలు ఉన్నారు అంటే జిల్లా ఎలా అభివృద్ధి చెందాలి? అభివృద్ధిలో దూసుకెళ్ళాలి. కానీ ఉమ్మడి ప్రకాశం జిల్లాకి జగన్ పీకింది ఏంటి? వెలిగొండ ప్రాజెక్ట్ పనులు ఏడాదిలో పూర్తి చేస్తా అన్నాడు. పూర్తిచేసాడా? 6సార్లు తేదీలు మార్చాడు. నడికుడి-కాళహస్తి పనులు రైల్వే పనులుపూర్తి అయ్యాయా? నేషనల్ ఇండస్ట్రియల్ మ్యానుఫ్యాక్చరింగ్ జోన్ ఏర్పాటు కోసం టిడిపి హయాంలో భూసేకరణ చేసాం. ఆ ప్రాజెక్ట్ జగన్ పాలనలో ఎత్తిపోయింది.

## గ్రానైట్ పరిశ్రమను దెబ్బతీశాడు!

రాయల్టీ, కరెంట్ ఛార్జీలు పెంచి గ్రానైట్ పరిశ్రమను దెబ్బతీసాడు. దొనకొండ వద్ద ఇండస్ట్రియల్ హబ్ ఏర్పాటు చెయ్యాలని టిడిపి ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేసింది. ఆ ప్రాజెక్టుని అటక ఎక్కించింది జగన్ ప్రభుత్వం. గుండ్లకమ్మ ప్రాజెక్టును నాశనం చేసాడు. గేటు కొట్టుకుపోయింది. ప్రాజెక్టులోని నీరు మొత్తం ఖాళీ చేసారు. జగన్ అసమర్ధత కారణంగా గుండ్లకమ్మ ప్రాజెక్టు ప్రమాదంలో పడింది. 12 వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే ఏషియన్ పల్ప్ అండ్ పేపర్ పరిశ్రమను తీసుకొస్తే జగన్ తన్ని తరిమేసాడు. అది వచ్చి ఉంటే ఇక్కడ సుబాబుల్, జామాయిల్ రైతులకు ఎంతో మేలు జరిగేది. వైసిపి నాయకులకు ఓపెన్ ఛాలెంజ్ చేస్తున్నా. ఉన్న 9 మంది ఎమ్మెల్యేలు, 2 ఎంపీలు చర్చకు రండి. ఎవరి హయాంలో ప్రకాశం జిల్లా అభివృద్ధి చెందిందో చర్చకు నేను సిద్ధం.

## కనిగిరిలో అభివృద్ధి నిల్లు... అవినీతి ఫుల్లు

కనిగిరిని కనకగిరిగా మార్చేస్తారని మీరు మధుసూదన్ గారిని భారీ మెజారిటీతో గెలిపించారు. మధుసూదన్ పాలనలో కనిగిరిలో అభివృద్ధి నిల్లు.. అవినీతి ఫుల్లు. ల్యాండ్, స్యాండ్, వైన్, మైన్ మాఫియాకి కనిగిరిని కేర్ ఆఫ్ అడ్రస్‌గా మార్చేసారు. ఆయన అవినీతి గురించి తెలుసుకున్న తరువాత ఆయనకి మనీసూధన్ అని పేరుపెట్టాను. నియోజకవర్గంలో ఏ పని జరగాలి అన్నా మనీసూధన్‌కి 20 శాతం కప్పం కట్టాల్సిందే. మనీసూధన్ సెంటు స్థలాల పేరుతో భారీ స్కాంకి పాల్పడ్డాడు. 45 ఎకరాలు, ఎకరం రూ.3 లక్షలకు కొని ప్రభుత్వానికి రూ.15 లక్షలకు అమ్మేసి రూ.6 కోట్లు కొట్టేసాడు. కనిగిరి నియోజకవర్గంలో సెంటు స్థలాలు, మట్టి పనుల పేరుతో మనీసూధన్, ఆయన అనుచరులు రూ.100 కోట్లు లేపేసారు. మనీసూధన్ భూకబ్జాలకు సహకరించలేదని ఎమ్మార్వో సుధాకర్ గారిని సస్పెండ్ చేయించాడు.

## ఉపాధి హామీ నిధులను కొట్టేశాడు!

అవినీతిలో పిహెచ్డి చేసాడు మనీసూధన్. ఉపాధి హామీ పథకంలో భాగంగా రోడ్లు వెయ్యకుండానే రూ.5కోట్లు కొట్టేసాడు. అగ్రిగోల్డ్ భూముల్లో జామాయిల్ కర్రను కొట్టేస్తున్నాడు మనీసూధన్. వెలిగండ్ల మండలం తహసీల్దార్ కార్యాలయం సమీపంలో సర్వే నంబర్ 349/2లో ఉన్న భూమిని మనీసూధన్ అనుచరుడు మురళి కబ్జా చేసి లేబౌట్ వేసారు. కనిగిరి నియోజకవర్గంలో వందల ఎకరాల అసైన్డ్ భూములు,ఇసుక,మట్టి కొట్టేస్తున్నారు మనీ సూధన్, ఆయన అనుచరులు. పామూరు మండలం నర్రమారెళ్ల లో 70 ఎకరాల భూమి కొట్టేయడానికి స్కెచ్ వేసారు. బాధితులు కోర్టులో పోరాడుతున్నారు. రేషన్ బియ్యం మాఫియాకి మనీసూధన్ డాన్. పేదల బియ్యాన్ని ఎక్స్ పోర్ట్ చేస్తున్నాడు.

## వలసల నివారణకు ప్రత్యేక ప్రణాళిక

కనిగిరిని అభివృద్ధి చేసింది టిడిపి. గ్రామాల్లో సిసి రోడ్లు, పేదలకు ఇళ్లు, సాగు, తాగునీటి ప్రాజెక్టులు,డయాలసిస్ సెంటర్లు ఏర్పాటుచేసింది టిడిపి. కనిగిరికి జగన్ అనేక హామీలు ఇచ్చాడు. వెలిగొండ పూర్తిచేసి సాగు,తాగునీరు అందిస్తాం అని చెప్పాడు. నీళ్లు ఇచ్చాడా? కనిగిరిలో డయాలసిస్ సెంటర్లలో వైద్యులను నియమిస్తామని హామీ ఇచ్చాడు. షార్ట్ సర్క్యూట్ అయితే కనీసం జనరేటర్ పెట్టి నడిపించే దిక్కులేదు. పరిశ్రమలు తీసుకొచ్చి ఉద్యోగాలు ఇస్తానని హామీ ఇచ్చాడు? ఒక్క కంపెనీ తెచ్చాడా? కనిగిరి నియోజకవర్గంలో వలసలుఎక్కువగా ఉన్నాయి. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే వలసలు ఆపేందుకు ప్రత్యేక ప్రణాళిక అమలు చేస్తాం. వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేసి పిల్ల కాలువల ద్వారా సాగునీరు అందిస్తాం.

## ప్రతి ఇంటికీ సురక్షితమైన తాగునీరిస్తాం!

ఫ్లోరైడ్ సమస్యతో ప్రజలు పడుతున్న బాధలు నేను చూసాను. ఫ్లోరైడ్ సమస్య కు శాశ్వత పరిష్కారంగా టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే వాటర్ గ్రిడ్ పథకం ద్వారా ప్రతి ఇంటికి కుళాయి ద్వారా సురక్షిత తాగునీరు అందిస్తాం. కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న వారి కోసం అన్ని వసతులతో కూడిన డయాలసిస్ సెంటర్లు ఏర్పాటు చేస్తాం. అవసరమైన మేర డాక్టర్లను నియమిస్తాం. నిమ్మ, బత్తాయి, పొగాకు రైతుల కష్టాలు నాకు తెలుసు. మీ పెట్టుబడి తగ్గించి గిట్టుబాటు ధర కల్పిస్తాం. టిడ్కో ఇళ్లు పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేస్తాం.

## ప్రజల కష్టాలు తెలిసిన వ్యక్తి ఉగ్రనరసింహా!

కనిగిరి ప్రజల కష్టాలు తెలిసిన మంచి వ్యక్తి డాక్టర్, ఉగ్ర నరసింహారెడ్డి. ప్రజలు కష్టాల్లో ఉంటే పలకరించేది మన ఉగ్ర నరసింహారెడ్డి గారు.. ప్రతి పక్షంలో ఉన్నా అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. పేషెంట్‌కి ఏ మందు వేస్తే జబ్బు తగ్గుతుందో మన డాక్టర్ గారికి బాగాతెలుసు. అలాగే నియోజకవర్గంలో ఉన్న సమస్యలు ఎలా పరిష్కారం చెయ్యాలో కూడా ఆయనకే బాగా తెలుసు. వైసిపి నాయకులకు హెచ్చరిక జారీచేస్తు న్నా మా ఉగ్ర నరసింహం జోలికి రావొద్దు, పొరపాటున వస్తే వేటాడేస్తాడు. టిడిపి కార్యకర్తల్ని వేధించిన ఏ ఒక్కరినీ వదిలిపెట్టను, వడ్డీతో సహాచెల్లిస్తా. పసుపు జెండాని మోస్తున్న కార్యకర్తల్ని గుండెల్లో పెట్టుకుంటా. రెడ్ బుక్ మా వద్ద ఉంది చట్టాలు అతిక్రమించి అక్రమ కేసులు పెట్టిన అధికారులపై చర్యలు తీసుకుంటాం. భయం నా బయోడేటాలో లేదు. ఎన్ని కేసులు పెట్టుకుంటావో పెట్టుకో. జగన్‌కి భయం పరిచయం చేసే బాధ్యత నాది.



# కనిగిరిలో జనప్రభంజనంగా మారిన యువగళం

- అడుగడుగునా యువనేతకు జనం బ్రహ్మరథం
- బహిరంగసభకు పోటెత్తిన ప్రజలు... కిటకిటలాడిన రోడ్లు
- జోరువర్షంలోనూ యువనేత లోకేష్ పాదయాత్ర



కనిగిరి: యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర కనిగిరిలో జనసంద్రంగా మారింది. జోరువర్షాన్ని సైతం లెక్కచేయకుండా పట్టణ ప్రజలు రోడ్ల వెంట నిలబడి అపూర్వ స్వాగతం పలికారు. 160వరోజు పాదయాత్ర కనిగిరి శివారు శంకవరం నుంచి ప్రారంభం కాగా, అడుగడుగునా ప్రజలు నీరాజనాలు పలికారు. మహిళలు హారతులు, గుమ్మడికాయలతో దిష్టితీస్తూ యువనేతను స్వాగతించారు. యువనేత రాకతో కనిగిరి రహదార్లు జాతరను తలపించాయి. జోరువర్షాన్ని సైతం లెక్కచేయకుండా యువనేత లోకేష్ పాదయాత్ర కొనసాగించారు. రహదారులు, భవనాలపై నిలబడి జనం లోకేష్‌కు అభివాదం చేశారు. దారిపొడవునా మహిళలు, యువకులు, వృద్ధులు యువనేతను కలిసేందుకు పెద్దఎత్తున రోడ్లపైకి రావడంతో రోడ్లన్నీ కిటకిటలాడాయి. యువనేతను కలిసి ఫోటోలు దిగేందుకు పోటీపడ్డారు. అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ, వారి సమస్యలు వింటూ యువనేత ముందుకు సాగారు. కనిగిరి పామూరు బస్టాండులో బహిరంగ సభజన ప్రంభజనాన్ని తలపించింది. బహిరంగ సభ వేదికకు కిలోమీటరు దూరం వరకు రోడ్లు జనమయమయ్యాయి. లోకేష్‌ను కలిసి వివిధ వర్గాల ప్రజలు సమస్యలను విన్నవించుకున్నా రు. శంకవరం నుంచి ప్రారంభమైన పాదయాత్ర... కనిగిరి పామూరు బస్టాండు, ఒంగోలు బస్టాండు, చెక్ పోస్టు, టకారిపాలెం, దేవాంగనగర్, కాశిరెడ్డినగర్, చల్లగరిగల, నందనమారెళ్ల మీదుగా ఎర్రఓబునపల్లి విడిది కేంద్రానికి చేరుకుంది. 160వరోజు యువనేత లోకేష్ 14.4 కి.మీ.ల పాదయాత్ర చేశారు. ఇప్పటివరకు యువగళం పాదయాత్ర 2120.3 కి.మీ. మేర కొనసాగింది. శుక్రవారం మార్కాపురం అసెంబ్లీ నియోజకవర్గంలోకి ప్రవేశించ నున్న యువగళం పాదయాత్ర అక్కడ మూడురోజులపాటు కొనసాగనుంది.

# ఫ్లోరైడ్ నీటితో ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి



**యువనేతకు శంకవరం ప్రజల వినతి పత్రం**

కనిగిరి శివారు శంకవరం ప్రజలు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. దాదాపు 1600 ఓట్లు ఉన్న మా గ్రామాన్ని కనిగిరి మున్సిపాలిటీలో కలిపారు. మా ప్రాంతంలో గ్రానైట్ కటింగ్ ఫ్యాక్టరీలు ఉన్నాయి. గత నాలుగేళ్లుగా ఆర్ అండ్ బి రోడ్డు సమస్య గురించి అధికారులకు చెప్పినా పట్టించుకోలేదు. పిల్లలు స్కూలుకు వెళ్లాలంటే ఇబ్బందిగా ఉంది. మావార్డులో తాగు నీటి సమస్య అధికంగా ఉంది. ఫ్లోరైడ్ నీటితో ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి. మీరు అధికారంలోకి వచ్చాక మా సమస్యలు పరిష్కరించండి.

## వాటర్ గ్రిడ్ ద్వారా ఇంటింటికి కుళాయి

ముఖ్యమంత్రి జగన్‌కు పన్నుల బాదుడుపై ఉన్న శ్రద్ధ సౌకర్యాల కల్పనపై లేదు. గత నాలుగేళ్లలో రాష్ట్రంలో ఎక్కడా రోడ్లపై తట్టిమట్టి పోసిన పాపాన పోలేదు. టిడిపి హయాంలో రాష్ట్రవ్యాప్తంగా 25వేల కి.మీ.ల సిసి రోడ్లు నిర్మించాం. మళ్లీ అధికారంలోకి వచ్చిన వెంటనే పాడైపోయిన రోడ్లన్నింటినీ పునర్నిర్మిస్తాం. వాటర్ గ్రిడ్ ద్వారా ఇంటింటికీ కుళాయి అందజేసి తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తాం.

## ముస్లిములకు ఆర్థిక తోడ్పాటునందించాలి

**లోకేష్‌ను కలిసిన కనిగిరి పట్టణ ముస్లింలు**

కనిగిరి ఒంగోలు బస్టాండు వద్ద 10 వవార్డు ముస్లింలు యువనేత లోకేష్ ను కలిసి సమస్యలను విన్నవించారు. మైనారిటీలకు గతంలో అమలు చేసిన సంక్షేమ పథకాలు అమలు చేయాలి. మైనారిటీలకు రాజకీయాల్లో ప్రాధాన్యత కలిగిన పదవులు కేటాయించాలి. ఇస్లామిక బ్యాంకు ఏర్పాటు చేసి ముస్లిములకు ఆర్థిక తోడ్పాటునందిం చాలి. హజ్ హౌస్‌లోని నిధులను కేవలం దాని అభివృద్ధి కోసమే ఖర్చు చేయాలి. మా వార్డులో డ్రైనేజీ సమస్య అత్యధికంగా ఉంది. బీసీలకు శ్మశానవాటికను అభివృద్ధి చేయాలి. నిత్యావసరాల ధరలు, బస్సు, కరెంటు ఛార్జీలు తగ్గించాలి.

## అధికారంలోకి వచ్చిన వెంటనే ఇస్లామిక్ బ్యాంక్ ఏర్పాటు...

రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డికి మైనారిటీల ఆస్తులపై ఉన్న శ్రద్ధ వారి సంక్షేమంపై లేదు. మైనారిటీ సంక్షేమానికి ఖర్చుచేయాల్సిన రూ.5400 కోట్ల సబ్ ప్లాన్ నిధులను దారిమళ్లించారు. గత నాలుగేళ్లలో వేలకోట్ల మైనారిటీ ఆస్తులను వైసిపినేతలు కబ్జాచేశారు. నర్సరావుపేటలో మసీదు ఆస్తుల కబ్జాను అడ్డుకున్న ఇబ్రహీంను దారుణంగా నరికిచంపారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ఇస్లామిక్ బ్యాంక్ ఏర్పాటుచేసి, పేద ముస్లింల స్వయం ఉపాధికి రుణాలు అందజేస్తాం. హజ్ హౌస్ నిధులు పక్కదారి పట్టకుండా చర్యలు తీసుకుంటాం. గత ప్రభుత్వంలో మైనారిటీలకు అందించిన సంక్షేమ పథకాలన్నీ పునరుద్ధరిస్తాం. కనిగిరి పట్టణంలో డ్రైనేజి, తాగునీరు వంటి మౌలిక సదుపాయాలను కల్పిస్తాం. నిత్యావసర వస్తువుల ధరలను అందుబాటులోకి తెస్తాం.



## శ్మశానాన్ని అభివృద్ధి చేయండి

**దళితుల విన్నపం**

కనిగిరి చెక్ పోస్టు వద్ద 12వవార్డు దళితులు యువనేత లోకేష్‌ను కలిసి సమస్యలను విన్నవించారు. మా వార్డులు 250 దళిత కుటుంబాలు ఉన్నాయి. అందరం చేతివృత్తి పనులు చేసుకుంటూ బతుకుతున్నాం. మాకు జగనన్న కాలనీల్లో కేటాయించిన ప్లాట్లు రద్దు చేశారు. మా కాలనీకి సరైన రోడ్లు, డ్రైనేజీలు అస్తవ్యస్తంగా ఉన్నాయి. మా కాలనీలో చనిపోయిన వారికి వాగులో అంత్యక్రియలు చేయాల్సివస్తోంది. వాగుమొత్తం ముళ్లచెట్లతో నిండి ఉంది. మీరు అధికారంలోకి వచ్చాక మాకు శ్మశానాన్ని అభివృద్ధి చేయాలి. మా కాలనీలో అంబేద్కర్ కమ్యూనిటీ భవనాన్ని నిర్మించాలి.

## శ్మశాన వాటీక అభివృద్ధి చేస్తాం..

జగన్మోహన్ రెడ్డికి దళితుల ఓట్లపై ఉన్న శ్రద్ధ వారి సంక్షేమంపై లేదు. దళితులకు గత ప్రభుత్వం అమలుచేసిన 27సంక్షేమ పథకాలు రద్దు చేశాడు. ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు రూ.28,147కోట్లు దారిమళ్లించి, తీరని అన్యాయం చేశారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే దళితులకు పక్కా ఇళ్లు నిర్మించి ఇస్తాం. రోడ్లు, డ్రైనేజీలు, శ్మశాన వాటికను అభివృద్ధి చేస్తాం. అంబేద్కర్ పేరిట కమ్యూనిటీ హాలు నిర్మాణానికి చర్యలు చేపడతాం.

చైతన్యరథం

# మా కుటుంబాలకు జీవనోపాధి కల్పించాలి



కనిగిరి పట్టణంలోని టకారిపాలెం, దేవాంగ నగర్ ప్రజలు యువనేత లోకేష్‌ను కలిసి వినతి పత్రం సమర్పించారు. మా ప్రాంతంలో 300 కుటుంబాలు నివాసముంటున్నాం. మాకు వ్యవసాయ భూములు లేవు. రాళ్లకొట్టే పనులకు వెళ్లి జీవనం సాగిస్తున్నాం. రాళ్ల పనుల్లో వాయు కాలుష్యం వల్ల చాలా మంది రోగాల బారిన పడుతున్నారు. మీరు అధికారంలోకి వచ్చాక మా కుటుంబాలకు జీవనోపాధి కల్పించాలి. భూమి లేనివారికి వ్యవసాయ భూములు ఇప్పించాలి. మా ప్రాంతంలో 60కుటుంబాలు చేనేత వృత్తి చేసుకుంటున్నారు. వారికి ఆర్థిక చేయూతనివ్వాలి. మా ప్రాంతంలో మంచినీరు, డ్రైనేజీ, రోడ్లు సమస్యలు అధికంగా ఉన్నాయి. మీరు అధికారంలోకి వచ్చాక మా ప్రాంత సమస్యలు పరిష్కరించాలి.

### వలసలు నివారిస్తాం.. పరిశ్రమలు స్థాపిస్తాం..

జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక ఇది వరకెన్నడూ లేనివిధంగా పెద్దఎత్తున వలసలు పెరిగాయి. గతనాలుగేళ్ల పాలనలో చేతివృత్తి పనివారు తీవ్ర నిర్లక్ష్యానికి గురయ్యారు. టిడిపి అధికారంలోకి వచ్చాక ఈ ప్రాంతంలో పరిశ్రమల స్థాపన ద్వారా వలసలు నివారిస్తాం. రాళ్లు కొట్టే కార్మికులకు, చేనేతలకు సబ్సిడీరుణాలతోపాటు ఆరోగ్య బీమా కల్పిస్తాం. వాటర్ గ్రిడ్ ఏర్పాటుద్వారా ప్రతి ఇంటికీ తాగునీటి కుళాయి అందజేస్తాం. తిరిగి చంద్రన్నను ముఖ్యమంత్రిని చేసేందుకు మీ వంతు సహకారం అందించండి.

## ఇళ్ల స్థలాలు మంజూరు చేయండి

**లోకేష్‌కు యానాది సామాజిక వర్గీయుల వినతి**

కనిగిరి పట్టణ యానాది సామాజికవర్గీయులు యువనేత లోకేష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. యానాది సామాజికవర్గానికి చెందిన మేం పేదరికంలో మగ్గుతున్నాం. మేము చేపలు పట్టడం, కూలిపనులు,చెత్తకాగితాలు ఏరుకునే పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాం. మా పూర్వీకులకు కాశిరెడ్డినగర్ వద్ద ఇళ్ల స్థలాలు ఇచ్చారు.

మా జనాభా పెరగడంతో ప్రస్తుతం ఇళ్లు మాకు సరిపోక ఇబ్బందులు పడుతున్నాం. మాకు ఇళ్ల స్థలాలు, ఇళ్లు మంజూరు చేయాలి. మాకు చేపల సొసైటీ ఉంది. అందులో 97మంది మెంబర్లు ఉన్నారు. నీళ్లు నిల్వ ఉండే చెరువు ఒక్కటి కూడా లేదు. పాలేటిపల్లి రిజర్వాయర్ ను మా సొసైటీకి ఇప్పించి మాకు జీవనోపాధి కల్పించాలి. మా కుటుంబాలకు కేటాయించిన భూముల పట్టాలు నేటికీ ఇవ్వలేదు.

దీంతో వ్యవసాయ సంక్షేమ పథకాలు కూడా మాకు అమలు కావడం లేదు. మా పిల్లల చదువుకు ఎలాంటి సదుపాయాలు అందుబాటులో లేవు. మీరు అధికారంలోకి వచ్చాక మా సమస్యల్ని పరిష్కరించాలి.

### అధికారంలోకి వచ్చిన వెంటనే ఇళ్ల స్థలాలు ఇస్తాం

జగన్ అధికారంలోకి వచ్చాక ఎస్సీ, ఎస్టీల సంక్షేమాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశారు. సెంటు పట్టా పేరుతో రూ.7వేల కోట్లు దోచుకున్న వైసిపినేత లు. సొంతపార్టీ వారికి తప్ప పేదలకు స్థలాలు ఇచ్చిన దాఖలాలు లేవు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే యానాదులకు ఇళ్లస్థలాలతో పాటు పక్కా ఇళు నిర్మించిఇస్తాం. పాలేటిపల్లి రిజర్వాయర్‌లో యానాదులకు చేపలవేట హక్కు కల్పిస్తాం. యానాదులకు కేటాయించిన భూములకు పట్టాలిచ్చి, వ్యవసాయ సబ్సిడీలను అందజేస్తాం. యానాదుల పిల్లలకు బెస్ట్ ఎవైలబుల్ స్కూళ్లలో నాణ్యమైన విద్య అందిస్తాం.

## మౌలిక సదుపాయాలు కల్పించాలి

కనిగిరి నియోజకవర్గం చలగరిగల గ్రామస్తులు యువనేత లోకేష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. కనిగిరి కాటంరాజు ఏలిన కొండను పర్యాటక కేంద్రంగా మార్చాలి. పొగాకు బోర్డు నుండి ఎస్టీ కాలనీకిరోడ్డు, మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలి. మా గ్రామంలోని ఎస్టీలకు ఇళ్లు, ఇళ్ల స్థలాలు లేక ఇబ్బందులు పడుతున్నారు. పావురాల చెరువు, ఎగువకుంట, కొత్తకుంట చెరువులు అభివృద్ధి చేసి భూగర్భజలాలు పెంచాలి. మా గ్రామ రైతులు పొలాలు వెళ్లే ప్రాంతాల్లో మెటల్ రోడ్లు నిర్మించి సమస్యలు పరిష్కరించాలి. ఆర్ అండ్‌బి రోడ్డు నుండి చల్లగిరిగల గ్రామంలోకి సీసీరోడ్లు, మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలి.

### ఎస్టీకాలనీకి రోడ్డు నిర్మాణంతో పాటు మౌలిక సదుపాయాలు కల్పిస్తాం...

జగన్ అధికారంలోకి వచ్చాక చారిత్రక ప్రదేశాలను విధ్వంసం చేయడమే పనిగా పెట్టుకున్నారు. రుషికొండను గుండుకొట్టించాడు, బ్రహ్మంగారు కాలజ్ఞానం చేసిన రవ్వలకొండను గ్రావెల్ కోసం ధ్వంసం చేశారు. టిడిపి అధికారంలోకి వచ్చాక కాటంరాజు కొండను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తాం. ఎస్టీకాలనీకి రోడ్డు నిర్మాణంతో పాటు మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తాం. ఇళ్లు లేని వారికి స్థలాలు ఇవ్వడంతో పాటు పక్కా ఇళ్లు నిర్మించి ఇస్తాం. చిన్ననీటి వనరుల అభివృద్ధి, పుంతరోడ్ల నిర్మాణానికి చర్యలు తీసుకుంటాం.





# మాకు భూములు వైసీపీ నేతలు లాక్కున్నారు

కనిగిరి నియోజకవర్గం నందనమారెళ్ల గ్రామస్తులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. 1956 నుండి మా పూర్వీకులు, ప్రస్తుతం మేము వ్యవసాయం చేసుకుంటూ బ్రతుకుతున్నాం. మా సాగుభూము లను వైసీపీ నాయకులు ఆక్రమించారు. దీనిపై మేం నిలదీస్తే మమ్మల్ని కొట్టి, మాపై తప్పుడు కేసులు బనాయించారు. మా భూములను సొంతం చేసుకోవాలని ప్రయత్నాలు చేస్తున్నాం. మాకు సంక్షేమ పథకాలు నిలిపేస్తామని వైసీపీ నేతలు బెదిరిస్తున్నారు. మీరు అధికారంలోకి వచ్చాక మా భూములు మాకు ఇప్పించాలి.

### భూములు తిరిగి రైతులకు అప్పగిస్తాం...

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యాన తాలిబాన్ తరహా పాలన సాగిస్తున్నారు. వైసిపి సైకోల కన్ను పడితే భూములు వదిలేసి వెళ్లాల్సిన భయానక పరిస్థితులు కల్పిస్తున్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే పేదలనుంచి వైసిపి నేతలు లాక్కున్న భూములను తిరిగి రైతులకు అప్పగిస్తాం. చల్లగరిగల రైతులపై పెట్టిన తప్పుడు కేసులు ఎత్తేస్తాం. భూకబ్జాదారులపై ఉక్కుపాదం మోపుతాం.

# మార్పు కోసం యువగళం















కనిగిరిలో
జోరువర్షాన్ని సైతం
లెక్కచేయకుండా 160వ రోజు
యువగళం పాదయాత్ర అడుగడుగునా
ప్రజలు నీరాజనాలు, మహిళలు హారతులు,
గుమ్మడికాయలతో దిష్టితీస్తూ యువనేతకు
ఘన స్వాగతించారు. యువనేత రాకతో
కనిగిరి రహదార్లు జాతరను
తలపించాయి.

















చైతన్యరథం

# ఆర్థిక నేరస్థుడు రాజ్యం ఏలడం భారత్‌లోనే సాధ్యం!

నేడు నీతి లేని అవినీతి ప్రభుద్దులు అంతా మహా నాయకులై వెలిగిపోతున్నారు. సీయం జగన్మోహన్ రెడ్డి అక్రమాస్తులకు సంబంధించి సుప్రీంకోర్టు ఆదేశాలు ప్రకారం సీబీఐ విచారణ జరుగుతున్నది. తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకొని,ప్రజాస్వామ్యాన్ని పెళ్లగించి పోగేసుకొన్న వేలకోట్ల జనం సొమ్ముతో అవినీతి సామ్రాజ్యాలు నిర్మించుకున్న ఆర్ధిక నేరస్థుదు పై వున్న సిబిఐ, ఈడీ కేసులు ఏళ్ళు గడుస్తున్నా అతి,గతి లేదు. ఆర్థిక నేరగాళ్లుగా పేరు మోసిన వారు పలు కేసుల్లో నిందితులుగా న్యాయస్థానాల చుట్టూ తిరిగేవారు పరిపాలకులుగా, ప్రజాధనానికి రక్షకులుగా బాధ్యతలు నిర్వర్తించడం భారతావని లోనే సాధ్యం అయింది. వాయిదాలపై వాయిదాలు వేస్తూ ఏళ్లకు, ఏళ్ళు కొనసాగుతున్న విచారణలు కేంద్రంలో అధికార పక్షాల కనుసన్నల్లో, దమ్ములేని దర్యాప్తు సంస్థలు వేసే పిల్లి మొగ్గలు వల్లనే అవినీతి సామ్రాట్‌లు రాజ్యపాలకులుగా వెలిగిపోతున్నారు. ఆర్థిక నేరస్థుల అంతుచూడటం ఏమో కానీ కేంద్రంలోఅధికారంలో వున్నబిజెపి పాలనలో ఆర్థిక నేరస్థులు అపూర్వ వైభవంతో వెలిగిపోతున్నారు. నేరస్థుల నేర తీవ్రత కళ్ళకు కడుతున్నా ఆర్థిక నేరస్థుల కేసులపై విచారణ పూర్తికావడానికి, తీర్పు రావడానికి ఏళ్ళకు ఏళ్ళు పట్టడం దారుణం. చట్టం ముందు అందరు సమానమే అని చెప్పుకోవడానికే తప్ప ఆచరణలో ఎక్కడ అమలు అవుతుంది?జగత్ జెంత్రీ, జగత్ కంత్రీల అవినీతి కేసులు ఎన్నేళ్లకు తెములుతాయో చెప్పగల నాథుడు లేడు. దేశ సర్వో న్నత న్యాయ స్థానం ఆదేశాల మేరకు విచారణ జరు గుతున్న కేసుల్లో కూడా సత్వరం దోషులకు శిక్షలు పడతాయనుకొనే వీలులేకుండా పోయింది. ప్రభుత్వ సహకారంతో వేలకోట్ల ప్రజాధనాన్ని లూటీ చేసిన వారిపై విచారణ జరిగే తీరు ఇదేనా? టన్నులు కొద్దీ పత్రాలు సాక్షాధారాలుగా నిలుస్తున్నా, పదులు కొద్దీ చార్జి షీట్లు కళ్ళకు కడుతున్నా,దాదాపు రూ.43 వేల కోట్లు ప్రజాధనం లూటీ జరిగిందని సీబీఐ ప్రాథమిక నివేదిక నిగ్గు తేల్చినా కేసుల విచారణ నత్తనడక నడవడంలో ఔచిత్యం ఏమిటి? ఇంతటి తీవ్రమైన కేసుల విచారణలో మరో సామాన్యుడు వుంటే కేసు విచారణ ఇలానే సాగేదా? వేలకోట్ల ప్రజాధనం దోపిడీ చేసిన వారి పట్ల కేంద్రప్రభుత్వం, సీబీఐ ఉదా సీనంగా వ్యవహరించడంలో ఆంతర్యం ఏమిటి?మేం అధికారంలోకి రాగానే రాజకీయ నాయకులపై వున్న అవినీతి కేసుల లెక్క తేలుస్తాం, విచారణ వేగంగా పూర్తిచేసి రాజకీయాలను ప్రక్షాలన చేస్తామని ప్రధాని నరేంద్రమోదీ 2014 ఎన్నికల ప్రచార సభల్లో హామీ ఇచ్చి పదేళ్ళు కావస్తున్నా ఆర్థిక నేరస్థుల పై ఈగైనా వాలక పోగా ఆయన పాలనలో అపూర్వ వైభవంతో వెలిగిపోతున్నారు. అధికారంలోకి వస్తే ఆర్థిక నేరస్థుల అంతు చూస్తానని మోడీ ఇచ్చిన హామీ కూడా నేతి బీర చందమైంది.ఆర్థిక నేరస్థులను సహించేది లేదన్న మోడీ విస్పష్ట హెచ్చరిక పసలేనిదిగా మిగిలి పోయింది. భవిష్యత్ లో జగన్ చేసిన తరహాలో అవినీతి జరగకుండా నిరోధించాలి అంటే కేంద్ర ప్రభుత్వం బాధ్యతగా,కఠినంగా వ్యవ హరించాల్సిన అవసరం లేదా? రాష్ట్రాన్ని దోచిన నేరస్థుడు బెయిల్‌పై బయటికి రావడమే ఒక వింత అయితే, రాజ్యం ఏలడం మరొక వింతగా వుంది. నేరగ్రస్త రాజకీయాలు ప్రక్షాళనపై పాలకుల నోటి మాటలు గట్టి చేతలు అయ్యేది ఎప్పుడని సుప్రీం కోర్టు వ్యాఖ్యానిస్తూనే వుంది. సవాళ్ళకు ఎదురెళ్ళి స్వప్నాలను సాకారం చేసుకొన్న సింగపూర్ స్ఫూర్తి దాయకమైన ప్రస్థానం నుంచి నేర్చుకోవాల్సింది ఎంతో వుందని ఆ దేశ పర్యటనలో ప్రధాని మోడీ ఉద్ఘాటించారు మరి మోడీ అందుకు ఇప్పుడు సిద్ధంగా లేరా? తండ్రి తంత్రాన్ని,కొడుకు కుతం త్రాన్ని, ముడుపుల తతంగాన్ని కళ్ళకు కట్టే చిత్ర, విచిత్ర మైన అంశాలను ఎన్నింటినో వెలికి తీసి పదకొండు చార్జి షీట్లు వేసింది సీబీఐనే, ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) 6 చార్జి షీట్లు వేసింది. ప్రాథమిక విచారణలో రూ.43వేల కోట్లు ప్రజాధనం దోపిడి అయినట్లు నిగ్గు తేల్చింది సీబీఐనే, వేలకోట్ల అస్తులు జప్తు చేసింది సీబీఐనే. మొదట్లో జగన్ వంటి ఆర్థిక నేరగాళ్లకు బెయిల్ ఇస్తే దోపిడీకి లైసెన్సు ఇచ్చినట్లేనని సర్వోన్నత న్యాయస్థానికి చెప్పింది సీబీఐనే, ఇన్ని కోణాలున్నఇలాంటి కేసును నేను చూడటం నా సర్వీసులో మొదటి సారి అని మాజీ సీబీఐ డైరెక్టర్ ఏపిసింగ్ వ్యాఖ్యానించారు. ఇంత తక్కువ సమయంలో ఇన్ని వేలకోట్లు ఎలా సంపాదిం చారు అని సుప్రీంకోర్టు న్యాయమూర్తులు ప్రశ్నించా రు. జనాన్ని కొట్టి జగన్‌కి దోచి పెట్టడమే లక్ష్యంగా సాగిన వైఎస్ పరిపాలన నిలువెల్లా అవినీతి మయం అని కాగ్ నివేదికలు అద్దం పట్టాయి. అయినా కేసు విచారణ ఎందుకు వేగంగా జరగడం లేదు? ఉపాధ్యాయ నియామకాల కుంభకోణంలో దోషీగా సుదీర్ఘకాలం జైలు శిక్ష అనుభవించిన హర్యానా మాజీ ముఖ్యంత్రి ఓం ప్రకాష్ చౌతాలా గత ఏడాది జైలు నుండి విడుదల అయ్యారు. మళ్ళీ ఆదాయానికి మించి ఆస్తుల కేసులో తాజాగా నాలుగేళ్ల జైలు శిక్షపడింది. ముఖ్యమంత్రిగా వున్న రోజుల్లో రూ.6.09కోట్లను చౌతాలా అక్రమంగా వెనకేసుకు న్నారన్న ఆరోపణ రుజువు కావడంతో మళ్ళీ చౌతాల ను జైలుకు పంపారు. మరి నీకిది -నాకది పద్దతిలో దోపిడీ చేసిన లక్ష కోట్లతో పోలిస్తే చౌతాలా రూ.6 కోట్లు ఎంత? మరి జగన్ దోపిడీ చేసిన రూ.43వేల కోట్లలో చౌతాలా రూ.6 కోట్లు ఎంత అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రతి శుక్రవారం కోర్టుకు రావాలన్న సిబిఐ కోర్టు ఆదేశాలను కూడా ధిక్కరించి నాలుగున్న రేళ్లుగా సాకులు చెబుతూ తప్పించుకొంటున్నా దర్యా ప్తు సంస్థ చోద్యం చూస్తుంది. జగన్ ఆర్థిక నేరాలకు సంభందించి అతని అఫిడవిట్ అద్దం పడుతుంది. సీబీఐ, ఈడీ 17చార్జి షీట్లలో 31కేసులు ఆయన నేరచరిత్రే. 47పేజీల అఫిడవిట్‌లో 18 పేజీలు ఆర్థికనేరాలే. 108 వ్యక్తులు, 100కు పైగా కంపెనీ లు, నలుగురు మంత్రులు, 10మంది ఐఏఎస్ అధికా రులు, 5గురు ఉన్నతాధికారుల గూడు పుఠాణీతో జరిగిన దేశం లోనే అతి పెద్ద కుంభకోణం ఇది. జగన్ అవినీతి కేసుల పై దేశ,విదేశాల్లో చర్చోప చర్చలు జరిగాయి. జగన్‌పై కేసులు మొదలై కూడా 12 ఏళ్ళ దాటింది అయినా విచారణ వేగవంతం కాకపోవడం ఏమిటి? జేబు దొంగలను జైలులో పెడుతున్నారు. కానీ వేలకోట్లు ప్రజాధనం దోచిన వారికి ఏళ్ళు గడుస్తున్నామాత్రం శిక్షలు పడటం లేదు.అవినీతి కేసుల విచారణ కొన్నేళ్లు పట్టడం వల్ల సాక్షులను ప్రభావితం చేసి నిందితులు శిక్షలు పడకుండా తప్పించు కొంటున్నారు. జగన్ అవినీతి చీకటి కోణాలను ఏకరువు పెట్టి జగన్ అవినీతి కేసులు నిగ్గు తేల్చాల్సిన భాధ్యత కేంద్రానికి కానీ, సీబీఐకి లేదా? జగన్ కేసుల విచారణ ఇంకేన్నేళ్లు కొనసాగి స్తారు? సహనిందితులు ఒకరి తరువాత ఒకరు డీఛార్జి పిటీషన్లు వేసి విచారణ అడ్డుకొంటు న్నారు. ఇటువంటి భయంకరమైన ఆర్థిక నేరస్థుల కేసుల విచారణ సాధ్యమైనంత త్వరగా ముగిస్తేనే న్యాయ వ్యవస్థపై నమ్మకం పెరుగుతుంది. కేసుల విచారణను జాప్యం చెయ్యడానికి నిందితులు చేసే ఎలాంటి ప్రయత్నాలను అయినా బలంగా అడ్డుకో వాలి. విచారణ ఎంత జాప్యం అయితే సాక్షులను అంత ప్రభావితం చెయ్యడానికి అవకాశాలుంటాయి. ఆర్థిక నేరస్థుల అంతు చూసే బలం, చేవ, ధైర్యం, సమర్థత వుండి కూడా కేంద్ర ప్రభుత్వం పిల్లి మొగ్గ లు వేస్తుంది. రాజకీయ అవసరాలకోసం జగన్ పై ఈగ వాలకుండా కేంద్ర ప్రభుత్వ పెద్దలు కూడా గుట్టుగానే కాచుకొంటున్నా రన్న వార్తలు వినిపిస్తున్నా యి. అక్రమార్కులు పట్ల కఠినాతి కఠినంగా ఉండవలసిన వారు. అక్రమార్కులకు అండగా నిలవడం అనాలోచితం, అనాగరికం. కేంద్రానికి ఆప్త మిత్రుడుగా జగన్ వ్యవహరించడం తో జగన్ పై వున్న సీబీఐ కేసులే కాదు సొంత బాబాయి హత్య కేసుల్లోనూ కేంద్రం అండగా నిలుస్తున్నాయన్న వార్తలు వస్తున్నాయి. ముఖ్యమంత్రి సొంత బాబాయి వివేకా హత్య కేసు హైకోర్టు ఆదేశాలు మేరకు సీబీఐ విచారణ చేపట్టింది. నాలుగేళ్ళు అయినా విచారణ పూర్తికాక కాలేదు. హంతకులను కాపాడే ప్రయత్నం జరుగుతుంది. తప్పు చేస్తే దేశాక్షుడు నే బోనెక్కించ గల స్థాయిలో అమెరికాలో ప్రాసిక్యూషన్ వ్యవస్థ రాణిస్తుంటే, అదే భారత్‌లో రాజకీయ అవసరాల కోసం ఆర్థిక నేరస్థుల పట్ల చట్టం,చుట్టం గా మారుతుంది. చిత్తశుద్ధితో ప్రయత్నించక పోతే అవినీతి పరులను ఏరి వెయ్యలేమని,అవినీతి విష వృక్షాన్ని కూకటి వేళ్ళతో సహా పెకలించలేమని ప్రధానిగా లాల్ బహదూర్ శాస్త్రి హెచ్చరించారు. ఆర్థిక నేరగాళ్లు పరిపాలకులుగా, ప్రజాధనానికి రక్షకులుగా భాధ్యతలు నిర్వర్తించడం భారతావనిలోనే సాధ్యం. దేశానికి అదే దౌర్భాగ్యం.

## ఎన్టీఆర్ శకపురుషుడు ప్రత్యేక సంచిక ప్రతి ఇంట్లో ఉండాలి

**- టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు టీ.డీ జనార్థన్**



అమెరికా (చైతన్యరథం): ఎన్టీఆర్ శతజయంతి సందర్భంగా 'శకపురుషుడు' ప్రత్యేక సంచికను తొమ్మిది నెలలు శ్రమించి తీసుకొచ్చామని, ఇది ప్రతి తెలుగువారి ఇంట్లో ఉండాలని టీడీపీ పొలిట్ బ్యూరో టీ.డీ. జనార్ధన్ తెలిపారు. అన్న ఎన్టీఆర్ శత జయంతి వేడుకల్లో భాగంగా ఉత్తర కరోలినాలోని చార్లెట్ నగరంలో మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమంలో టీ.డీ జనార్దన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎన్టీఆర్ శత జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించి, వారి స్మృతి ఎప్పటికీ ఈ భూమ్మీద ఉండాలనే ఉద్దేశంతో అన్నగారి శాసనసభ ప్రసంగాలు, చారిత్రిక ప్రసంగాలు, ఆయన వ్యక్తిత్వాన్ని ప్రతిబించి విధంగా 'శకపురుషుడు ' ప్రత్యేక సంచికను వెలువరించామని చెప్పారు. తాను చైర్మన్‌గా, కమిటీలో షరీఫ్, రావుల చంద్రశేఖర్ రెడ్డి, అట్లూరి అశ్విన్, కంఠంనేని రవిశంకర్, కాట్రగడ్డ ప్రసాద్, విక్రమ్ పోలా, భగీరథ, అట్లూరి నారాయణరావు, శ్రీపతి సతీష్, రఘురాం కాసరనేని , సతీష్ మండవ, దొప్పలపూడి రామమోహన్ రావు, పారా అశోక్, మధుసూదన రాజు తదితరులు ఉన్నామని తెలిపారు. అన్నగారి శతజయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడానికి అహోరాత్రులు శ్రమించారు. మాకు అండగా చంద్రబాబు, నందమూరి బాలకృష్ణ, నందమూరి రామకృష్ణ అన్ని రకాల సహాయ సహకారాలు అందించారని జనార్దన్ చెప్పారు. ఇప్పుడు రెండు తెలుగు రాష్ట్రాల్లో అన్న ఎన్టీఆర్ 100 అడుగుల విగ్రహాన్ని ప్రతిష్టించాలని మహాసంకల్పంతో పనిచేస్తున్నామన్నారు. ఈ బృహత్ కార్యక్రమంలో పాలుపంచుకునేందుకు అమెరికాలోని అన్నగారి అభిమానులు సైతం ముందుకు రావడం మాకు కొండంత బలాన్ని ఇచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో అట్లూరి అశ్విన్ తదితరులు పాల్గొన్నారు.

## ఇళ్లవారీగా ఓటర్ల సర్వే నేటి నుంచి...

# అసలైన ఓట్లను కాపాడండి-దొంగ ఓట్లను అడ్డుకోండి

నిన్నటి వార్త.. కర్నూలు జిల్లా అదోనీలోని 17వ వార్డులో ఒక ఇంట్లో 644 ఓట్లు.. 223వ పోలింగ్‌స్టేషన్‌లోని మరో ఇంట్లో 706 ఓట్లు. ఇది తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించే విషయం. ఇలాంటి విచిత్రాలు ఇటీవల కాలంలో పుంఖానుపుంఖాలుగా బయటపడుతున్నాయి. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడుతున్న తరుణంలో ఓటమితప్పదని గ్రహించిన జగన్‌రెడ్డి ప్రభుత్వం ఇలాంటి అక్రమాలకు దిగజారి ఎన్నికల్లో ప్రజాతీర్పును అపహాస్యం చేయాలని కుట్ర చేస్తోంది. ప్రజాస్వామ్య ప్రేమికులు, ప్రతిపక్ష పార్టీలు ఈకుట్రను భగ్నం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

ఒకటి రెండు ఓట్ల తేడాతో వివిధస్థాయి ఎన్నికల్లో అభ్యర్థులు ఓడిన సందర్భాలు చాలా చూశాం. గతంలో అనకాపల్లి లోక్ సభ నియోజకవర్గ ఎన్నికల్లో తెలుగుదేశం అభ్యర్థి కేవలం 13ఓట్ల తేడాతోటి.. విజయవాడ సెంట్రల్ శాసనసభ ఎన్నికలో తెదేపా అభ్యర్థి 27ఓట్ల తేడాతో పరాజయం చెందారు. అర్హులైన తెదేపా సమర్థకులకు ఓట్లు లేకపోవటం... అనర్హులైన తెదేపా వ్యతిరేకులు దొంగ ఓట్లు వేయటం ఇటువంటి ఫలితాలకు దారితీస్తాయి. వెరసి.. ఎన్నికల ఫలితాలను కేవలం ఒక్క ఓటు తారుమారు చేయగలదు. కనుకనే రాష్ట్రంలో ఎన్నికలు దూసుకొస్తున్న తరుణంలో.. తస్మాత్ జాగ్రత్త అని పలువురు హెచ్చరిస్తున్నారు.

మన రాష్ట్రంలో జరగనున్న ఎన్నికల దృష్ట్యా సంబంధిత అధికారులు ఇంటింటికి తిరిగి ఓటర్ల జాబితాలను సవరించే ప్రక్రియ నేడు ప్రారంభంకానుంది. భారత రాజ్యాంగం ప్రకారం 18 ఏళ్లు నిండిన ప్రతి పౌరునికి ఓటు హక్కు ఉంటుంది. నెల రోజులపాటు జరిగే ఈ సవరణ ప్రక్రియలో జనవరి 1, 2024 నాటికి 18ఏళ్లు నిండే ప్రతి పౌరుడు ఓటు కోసం అప్లికేషన్ పెట్టుకోవచ్చు. దీంతోపాటు పలు కారణాలతో అనర్హులైన ఓటర్లను జాబితాల నుండి తొలగించవచ్చు. ఈరెండింటిని సవ్యంగా జరిపించవలసిన బాధ్యత అన్నిపార్టీలు, పౌరులపైన ఉంది.

నేటి నుంచి మొదలయ్యే ఎలక్టోరల్ రివిజన్ (ఓటర్ల జాబితా సవరణ) ప్రక్రియలో ఓటర్ల లిస్టులలో తప్పులు తొలగించడం, పోలింగ్ స్టేషన్ల క్రమబద్ధీకరణ, ఎపిక్ కార్డు (ఓటరు గుర్తింపు కార్డు)లలో ఫోటో సరిగా లేకపోతే కొత్త ఫోటోలను జతచేయడం, ఓటర్ లిస్ట్‌లో "సెక్షన్" మరియు "పార్ట్"లను నిబంధనల ప్రకారం సరిచేయడం జరుగుతుంది.

ప్రజాస్వామ్యానికి వెన్నుముక ఎన్నికలు. ప్రజలు కోరుకునేవారే అధికారంలోకి రావటం.. ప్రజల మద్దతు లేనివారు అధికారం చేపట్టకుండా ఉండాలంటే ఎన్నికలు సవ్యంగా జరగాలి. అర్హుడైన ఒక్క ఓటరు కూడా తన ఓటు హక్కు కోల్పోకూడదు. అలాగే ఓటింగ్ అర్హత లేని ఏఒక్కరు దొంగ ఓటు వేయకూడదు. ఈ మేరకు సక్రమమైన, సమగ్రమైన ఓటర్ల జాబితాలు తయారుచేసే దిశలో ప్రధాన ప్రతిపక్షమైన తెదేపా పూర్తిస్థాయిలో పనిచేస్తోంది. ఈనెల రోజుల్లో క్షేత్రస్థాయిలో పార్టీ యంత్రాంగంచేసే కృషి రానున్న ఎన్నికల ఫలితాలను సరైన దిశలో ప్రభావం చేసే అవకాశం ఉంది.

ఈ ప్రయత్నంలో పార్టీ తరపున నియమించబడ్డ బూత్ లెవల్ ఏజెంట్లు(బీఎల్‌ఏ) ప్రధానమైన పాత్ర పోషిస్తారు. ఇంటింటికి తిరిగి బ్లాక్ లెవల్ ఆఫీసర్లు (బీఎల్ ఓ)ఓటర్ల జాబితా సవరణ చేసేటప్పుడు వారితోపాటు తప్పనిసరిగా పార్టీతరపున బీఎల్ ఓలు ఉంటూ ఈసవరణ సజావుగా జరిగేటట్లు చూడాలి. ఈ సందర్భంగా రాష్ట్రంలోని 46వేల పోలింగ్ బూతులకు పార్టీ తరపున నియమించబడిన ఏజెంట్ల ప్రయోజనార్థం ఈ క్రింది సమాచారాన్ని తెదేపా జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు అందిస్తున్నాం.

### అక్రమాలు చేసే అధికారులు శిక్షార్హులు

తిరుపతిలో పట్టభద్రుల కోటా ఎమ్మెల్సీ ఎన్నికలో ఓటరు జాబితాల్లో అక్రమాలు చేసిన పలు అధికారులు ఈరోజు సస్పెన్షన్‌లో ఉన్నారు. వారిని ఉద్యోగంలోకి తీసుకునే హక్కు రాష్ట్ర ప్రభుత్వానికి కూడా లేదు. మళ్లీ ఎన్నికల సంఘం అనుమతితోనే వారిని విధుల్లోకి తీసుకోవాలి..ఒకవేళ రాష్ట్రంలో ప్రభుత్వం మారి మరోపార్టీ అధికారంలోకి వస్తే అట్టి అక్రమార్కులు ఉద్యోగం కోల్పోయే ప్రమాదం కూడా ఉంది కనుక లిఖితపూర్వక ఫిర్యాదులిస్తే తప్పు చేయాలనుకునే అధికారులు జంకుతారు.

బూత్ లెవల్ ఏజెంట్లు దీన్ని దృష్టి పెట్టుకుని బిఎల్ వోకు వివరించి ఓటర్ల జాబితా తయారీలో నిబంధనలు పాటించేలా నచ్చచెప్పాలి. అది జరగకపోతే పైఅధికారులకు ఫిర్యాదు చేసి రశీదు పొందాలి. సదరు రశీదును మరియు ఫిర్యాదు కాపీని పార్టీ కార్యాలయానికి ఫోన్ నెంబర్ 9182981134 కి వాట్సప్ ద్వారా పంపాలి. దానిపై ఎన్నికల సంఘం సీఈవో గారికి ఫిర్యాదు చేయడం జరుగుతుంది.

### ప్రతి బూత్ లెవల్ ఏజెంట్(బిఎల్ ఏ) 3ఫారాలు సిద్ధంగా ఉంచుకోవాలి..

1. ఫారం 6(ఓటు నమోదుకు దరఖాస్తు)
2. ఫారం7(తొలగింపులకు,అభ్యంతరాలకు దరఖాస్తు)
3. ఫారం 8(చిరునామా మార్పుకు)

ఓటు కోసం అడ్వాన్స్ అప్లికేషన్ కింద 01 జనవరి 2024 నాటికి 18 ఏళ్లు నిండేవాళ్లు కూడా ఫారం 6కింద దరఖాస్తు చేసుకోవచ్చు. కాకపోతే వయసు నిర్ధారణ సర్టిఫికెట్ తప్పనిసరి. సదరు దరఖాస్తుపై అభ్యర్థి మాత్రమే సంతకంపెట్టాలి. ఏజెంట్ పెట్టకూడదు, బిఎల్‌ఏ కేవలం సహాయకుడు మాత్రమే. దరఖాస్తు నింపేటప్పుడు పూర్తి సమాచారం ఇవ్వాలి. ప్రమాణపత్రంలో అవాస్తవాలుంటే జైలుశిక్ష కూడా పడే ప్రమాదముంది.

వయసు నిర్ధారణకు 10వ తరగతి సర్టిఫికెట్ కాపీ, లేదా బర్త్ సర్టిఫికెట్ కాపీ, ఆధార్ కార్డ్ కాపీ జత చేయాలి. అడ్రస్ నిర్ధారణకు ఆధార్, రేషన్ కార్డు, బ్యాంక్ పాస్ బుక్, కరెంటు బిల్లు, డ్రైవింగ్ లైసెన్స్, పాస్ పోర్టు, వంట గ్యాస్ రశీదుల్లో ఏదో ఒకటి జతచేయాలి.

ఒక్కో బిఎల్ ఏ రోజుకు 10అభ్యంతరాలకు మించి చేయరాదు. ఏ బిఎల్‌వో అయినా ఒత్తిళ్లకు లోనై, అధికసంఖ్యలో ఓట్లు తొలగించినా శిక్షార్హులే.. మూకుమ్మడి దరఖాస్తులతో ఓట్లు తొలగించడం చట్టవిరుద్ధం.

క్షేత్రస్థాయి తనిఖీ చేయకుండా ఏ ఓటు తొలగించినా వెంటనే బిఎల్ ఏ అభ్యంతరం చెప్పాలి. రాతపూర్వకంగా ఇచ్చి రశీదు పొందాలి, ఆ రశీదును, ఫిర్యాదు కాపీని పార్టీ కార్యాలయానికి పంపాలి. రివిజన్ గురించి ఏరోజుకారోజు ఎన్ని దరఖాస్తులు చేశారో, అభ్యంతరాలు పెట్టారో, ఎన్ని గృహాలను బిఎల్ వో సందర్శించారో తెలియజేయాలి.

ఒత్తిళ్లకు లొంగకుండా నిక్కచ్చిగా అధికారులు పనిచేసేలా బీఎల్‌ఏలు చూడాలి..ఎన్నికల అధికారులపై క్రిమినల్ కేసుపెట్టే వీలులేదు.పై అధికారులకు ఫిర్యాదు చేయాలి.

### ఇంటింటి సర్వే తరువాత ఓటర్ల జాబితాల సవరణ షెడ్యూలు

డ్రాఫ్ట్ ఓటర్లజాబితా ప్రచురించే తేదీ: 17.10.2023

అభ్యంతరాలు, దరఖాస్తులు స్వీకరణ: 17.10.2023 నుండి 30.11.2023

అభ్యంతరాలు, దరఖాస్తుల పరిష్కారానికి చివరితేదీ: 26.12.2023

సవరించిన ఓటర్ల తుదిజాబితా ప్రకటన: 05.01.2024

ప్రతి నియోజకవర్గంలో అర్హులైన ఓటర్లతో, సక్రమమైన ఓటర్ల జాబితా రూపొందేలా చూసి తద్వారా ఓటుహక్కు పవిత్రతను కాపాడటం, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడంలో బూత్ లెవెల్ ఏజెంట్ల పాత్ర అతి కీలకం. ఈ బృహత్తర ప్రయత్నంలో నవ్యాంధ్ర భవిత కోసం చిత్తశుద్ధితో, అకుంఠిత దీక్షతో బీఎల్‌ఏలు పనిచేస్తారని తెదేపా జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఆశిస్తున్నారు.

## పార్టీ బూత్ లెవల్ ఏజెంట్లంతా తీసుకోవాల్సిన జాగ్రత్తలు

1. ముందుగా మీ బూత్‌లెవల్ ఆఫీసర్(బిఎల్‌వో)ను పరిచయం చేసుకోవాలి. మీ ఇన్‌ఛార్జి ఇంక్ సంతకంతో కూడిన ధ్రువీకరణపత్రం ఆయన కిచ్చి పార్టీ బిఎల్‌ఏగా చెప్పుకోవాలి.

2. మీ బూత్ పరిధిలో ఏయే సమయాల్లో రివిజన్ చేపడ్తారో బిఎల్‌వోని అడిగి తెలుసుకోవాలి. మీ పోలింగ్ బూత్ మ్యాప్‌ను,ఓటర్ల జాబితాను,పోలింగ్ స్టేషన్ వివరాలను, సూపర్‌వైజర్ పేరును వారినుంచి సేకరించాలి.(ఓటర్ల జాబితా ఇవ్వలేకపోతే ఆయనవద్దనున్న జాబితా జెరాక్స్‌కాపీ ఒకటి తీసుకోవాలి).

3. బిఎల్‌వో పేరు,ఫోన్ నెంబరు మీ బూత్ పరిధిలో, అందరికీ తెలిసేలా వివిధ ప్రాంతాల్లో ప్రదర్శించాలి,తెల్ల కాగితంపై రాసి వేలాడదీయాలి. తాళాలు వేసిన ఇళ్లకు స్టిక్కర్ అంటించి దానిపై బిఎల్‌వో పేరు, ఫోన్ నెం రాసి, ఫిర్యాదులు ఉంటే ఫోన్ చేయమని కోరాలి.

4. బిఎల్‌వోగా గ్రామస్థాయి ఉద్యోగి ఉంటారు. వాళ్లపై ప్రతి 10బూత్‌లకు కలిపి ఒక క్లాస్ 2ఉద్యోగి సూపర్ వైజర్‌గా, వాళ్లపై అసిస్టెంట్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ (ఏఈఆర్‌వో)గా ఎమ్మార్వో, ఎలక్టోరల్‌రిజిస్ట్రేషన్ అఫీసర్(ఈఅర్‌వో)గా అర్డీవో లేదా ఆస్థాయి అధికారులు ఉంటారు. వీరిపై జిల్లా ఎలక్టోరల్ అఫీసర్లుగా కలెక్టర్లు,అబ్జర్వర్లుగా సీనియర్ ఐఏఎస్ అధికారులు ఉంటారు. రాష్ట్ర స్థాయిలో ఎన్నికల ప్రధాన అధికారి(సీఈఓ) ఉంటారు.

5. ఓటర్ల జాబితాను కొన్ని పార్ట్‌లుగా విభజిస్తారు. ఒక నిర్దిష్టమైన భౌగోళిక ప్రాంతం ఒక"పార్ట్"అయితే.. ఒక్కో పార్ట్‌ను "సెక్షన్లు"గా విభజిస్తారు. సదరు భౌగోళిక ప్రాంతంలోని నిర్దిష్ట గృహాల సముదాయమే "సెక్షన్".

6. ఎన్నికల నియమావళి రూల్ 6ప్రకారం.. ఓటర్ల లిస్ట్ ఇంటి నెంబర్ల వరుసక్రమంలో ఉండాలి. అలా లేకపోతే సరిచేయమని అడగడం పౌరుడిగా మన హక్కు, ఎన్నికల కమిషన్ ఆదేశం.

7. చనిపోయిన ఓటర్లను తొలగిస్తున్నప్పుడు మరణ ధ్రువీకరణ పత్రం, పంచనామా ఆధారం ఉందా లేదా పరిశీలించాలి. బంధువులు, మిత్రుల నుండి స్టేట్‌మెంట్ ఆధారంగా ఇట్టి తొలగింపు చేయాలి.

8. కుటుంబంలో అర్హులైన ఓటర్లు అందరూ ఓటర్ల జాబితాలో ఒకేచోట ఒకేసెక్షన్‌లో ఉండా చూడాలి. ఇంటి నెంబర్ల ధారంగా సెక్షన్‌లు, పార్టులు వరుసగా క్రమపద్ధతిలో ఉండేలా చూడాలి.

9. ఓటర్ల రాజకీయ ఇష్టాఇష్టాలను బట్టివారిలో కొందరు స్థానికంగా నివసించటం లేదంటూ వారి ఓట్లనుతొలగించటం ఎక్కువగా జరుగుతోంది. చదువు, ఉద్యోగ, వ్యాపారాల నిమిత్తంవేరే ప్రాంతాల్లో ఉండేవారు స్వగ్రామంలో/పట్టణంలో ఓటు పొందే హక్కు ఉంది. 6నెలలు తప్పకుండా నివాసం ఉండాలనే నిబంధనను ఎన్నికలసంఘం ఎప్పుడో తొలగించింది. కాబట్టిపై కారణాలతో ఓట్లు తొలగించడాన్ని అడ్డుకోవాలి. బీఎల్‌ఓ అంగీకరించకపోతే అభ్యంతరాలను రాతపూర్వకంగా రాసిరశీదు పొందాలి.

10. బిఎల్‌వో నిబంధనలను ఉల్లంఘించిఓటర్ల జాబి తా తయారుచేస్తే, జరుగుతున్న తప్పులను రాత పూర్వకంగా ఆయనదృష్టికి తెచ్చి, ఇన్‌ఛార్జి సంత కంతోపై అధికారులకు ఫిర్యాదుచేసి రశీదు పొందాలి.

# ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో ప్రజలు భాగస్వాములు కావాలి

- దొంగఓట్లతో గెలవాలని చూస్తున్న రాజకీయ దొంగకు బుద్ధిచెప్పాలి
- జగన్‌కు ఇచ్చిన ఒక్క చాన్స్ రాష్ట్రం పాలిట భస్మాసుర హస్తమైంది
- టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు



అమరావతి (చైతన్యరథం): నేటి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా మొదలయ్యే ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో ప్రజలు భాగస్వాములై, దొంగఓట్లతో గెలవాలని చూస్తున్న రాజకీయ దొంగకు బుద్ధిచెప్పాలని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. ఉంగుటూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ గన్ని వీరాంజనేయులు నేతృత్వంలో పలువురు వైసీపీ కార్యకర్తలు అధినేత చంద్రబాబు సమక్షంలో టీడీపీలో చేరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్రఅధ్యక్షులు అచ్చెన్నాయుడు, మాజీ మంత్రులు చినరాజప్ప, పితాని సత్యనరాయణ, మాజీ ఎంపీ మాగంటి బాబు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబునాయుడు మాట్లాడుతూ పరిపాలనతో ప్రజల జీవితాల్లో మార్పులు రావాలి. కానీ నేడు రాష్ట్రంలో వైసీపీ పాలన వల్ల ప్రజల జీవితాలు చీకట్ల పాలు అయ్యాయన్నారు. ఒక్కఛాన్స్ అని ప్రజల్ని నమ్మించిన జగన్ పాలన... రాష్ట్రం పాలిట భస్మాసురహస్తమైందని ధ్వజమెత్తారు. పాలన అనేది దూరదృష్టితో ఉండి, ప్రజల భవిష్యత్, రాష్ట్రాభివృద్ధి గురించి ఆలోచించాలి. కానీ ఇప్పుడు జరుగుతోంది అందుకు పూర్తివిరుద్ధమని, సైకో పాలన పోయి సైకిల్ పాలన రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని చంద్రబాబు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## దొంగ ఓట్లతో గెలవాలని జగన్ చూస్తున్నాడు

చేయాల్సిన దుర్మార్గాలు అన్నీ చేసిన ఈ రాజకీయ దొంగ జగన్... వచ్చే ఎన్నికల్లో దొంగ ఓట్లతో గెలవాలి అని చూస్తున్నాడుని, ఓటమి భయంతో తమకు పడవు అనుకున్న ఓట్లను తొలగిస్తున్నాడని చంద్రబాబు వివరించారు. ప్రతి ఓటును కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. నేటి నుంచి జరిగే ఓటర్లజాబితా సవరణ కార్యక్రమంలో ప్రజలంతా భాగస్వాములు కావాలి. ప్రతి ఒక్కరూ వారి ఓటు ఉందో లేదో తనిఖీ చేసుకొని, దాన్ని సాధించేవరకు పోరాడాలన్నారు. రాష్ట్రంలో స్థానిక సంస్థలను నిర్వీర్యం చేసిన వైసీపీ ప్రభుత్వం సర్పంచ్‌లను ఉత్సవ విగ్రహాలుగా మార్చారని ధ్వజమెత్తారు. గ్రామంలో చిన్న వీధిలైటు ఏర్పాటు చేయలేని దుస్థితిలో సర్పంచ్‌లు ఉన్నారని, పంచాయతీలకు కేంద్రం ఇచ్చిన నిధులను సైతం కొట్టేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన వైసీపీ ఒక్క సీటు గెలవకుండా చిత్తుచిత్తుగా ఓడించాలని ప్రజలకు చంద్రబాబు పిలుపునిచ్చారు.

## జైల్లో ఉండాల్సిన వారు బయట ఉండటం వల్లే రాష్ట్రానికి సమస్యలు

"రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరం ఏమైందో చూశాం. 2020కి పూర్తి కావాల్సిన ప్రాజెక్టును చేజేతులా సర్వనాశనం చేశారని చంద్రబాబు ధ్వజమెత్తారు."వైసీపీ ప్రభుత్వం బాధ్యత లేకుండా పని చేసి ప్రాజెక్టును గోదాట్లో ముంచేసింది. పోలవరం విషయంలో సరిదిద్దు కోలేని తప్పులచేసి, సిగ్గులేకుండా టీడీపీపై ఆరోపణలు చేస్తున్నారు. పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం చాలా సున్నితమైంది. గోదావరిపై ఒకేసారి 50 లక్షల క్యూసెక్కుల వరద వస్తుంది. అంతటి వరద వచ్చే నది విషయంలో, ప్రాజెక్ట్ నిర్మాణంలో బాధ్యతలేకుండా ఇష్టానుసారంగా వ్యవహరించి నాశనం చేశారు. నిన్న కూడా ఇరిగేషన్ మంత్రి సిగ్గు లేకుండా మాట్లాడుతున్నాడు. ఇప్పటికీ డయాఫ్రం వాల్ ఏమైందో... ఎంత నష్టం జరిగిందో చెప్పలేకపోతున్నారు. పోలవరం పూర్తై ఉంటే రాష్ట్రం సస్యశామలం అయ్యేది. జైల్లో ఉండాల్సిన వాళ్లు రాజకీయాల్లో ఉండటంవల్లే రాష్ట్రానికి ఇన్ని సమస్యలు, ప్రజలకు కష్టాలు. ఇలాంటి విషయాలపై మనం ప్రశ్నిస్తే బండ బూతులుతప్ప సమాధానం చెప్పరు. అని చంద్రబాబు మండిపడ్డారు.

## రాష్ట్ర రాజధాని ఎక్కడో చెప్పుకోలేని స్థితిలో ప్రజలు


"రాజధాని లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను తయారు చేశారు. మన రాజధాని ఏది అని అడిగితే మన ప్రజలు ఏం చెప్పాలి. వైసీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రజలపై బాదుడే బాదుడు. రాష్ట్రంలో అన్ని ధరలు పెరిగాయి. పెట్రోల్ ధర అధికంగా ఉన్న రాష్ట్రాల్లో దేశంలో ఏపీదే అగ్రస్థానం అని పార్లమెంట్‌లో చెప్పారు. పెట్రోల్ డీజిల్ ధరలు పెరిగితే అన్నిధరలు పెరుగుతాయనే స్పృహ కూడా ఈ ప్రభుత్వానికి లేదు. నేడు రాష్ట్రంలో ఎరువులు, పురుగు మందుల రేట్లు పెరిగి రైతులు.. కరెంట్ ఛార్జీలు, గ్యాస్, నిత్యావసరాల ధరలు పెరిగి మహిళలు, మద్యం ధరలు పెరిగి మందు బాబులు నానా ఇబ్బంది పడుతున్నారు.కరెంట్ ఛార్జీలు నాలుగేళ్లలో రూ.57 వేలకోట్లు పెరిగాయి. ప్రతి నెలా పెరుగుతూనే ఉన్నాయి. విద్యుత్ ఛార్జీలు పెంచి, ఒక్కోకుటుంబంపై నాలుగేళ్లలో సరాసరిన రూ.40 వేల భారం మోపారు. 2014లో టీడీపీ అధికారంలోకి వచ్చేనాటికి 22 మిలియన్ యూనిట్ల కొరత ఉంటే... మూడు నెలల్లో కరెంట్ కొరత లేకుండా చేశాం. నాడు కరెంట్‌ఛార్జీలు పెంచితే ప్రజలకు భారమవుతుందని సోలార్ విద్యుత్ అందుబాటులోకి తెచ్చాను. సోలార్ విద్యుత్ యూని ట్ రూ.2కే దొరుకు తుంటే, అదికాదని అధికధరకు బయట నుంచి విద్యుత్ కొంటూ ప్రజలపై రూ.57 వేలకోట్ల భారం మోపారు. భవిష్యత్‌లో కరెంట్ ఛార్జీలు పెంచేదిలేదని చెప్పిన ఏకైకపార్టీ తెలుగుదేశం మాత్రమే. జగన్‌కు ఓటేస్తే విద్యుత్ ఛార్జీలు పెరుగుతాయని, ప్రజలపై భారం పడుతుందని అనాడే హెచ్చరించాను. రాబోయే నష్టాలు, కష్టాలు ప్రజలకు వివరించాను. ఒక్కసారి అని కరెంట్ తీగ పట్టుకుంటే ఏమవుతుందో తెలుసుకోండి అని 2019 ఎన్నికల సమయంలో ప్రజలకు చెప్పాను. అయినా నామాట వినలేదు. ఇప్పుడు ఆ ఫలితాల్ని అనుభవిస్తున్నాం. అని చంద్రబాబు తీవ్రస్థాయి మండిపడ్డారు.

## 2019లో టీడీపీ అధికారంలోకి వచ్చి ఉంటే విద్యుత్ ఛార్జీలు పెరిగేవికావు

"టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఉంటే, రాష్ట్రంలో విద్యుత్ ఛార్జీలు పెరిగేవి కావని చంద్రబాబునాయుడు స్పష్టం చేశారు. మనకు ఎండలు చాలా తీవ్రంగా ఉంటాయి. దాంతో ప్రతి చోటా సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేయవచ్చు. సోలార్, విండ్ విద్యుత్ అందుబాటులోకివస్తే అద్భుతాలు సృష్టించవచ్చు. ఆ అవకాశాల్ని వినియోగించుకోకుండా జగన్ ఇష్టానుసారం విద్యుత్ ఛార్జీలుపెంచి, ప్రజల్ని పీక్కుతింటున్నాడు. ఈ ప్రభుత్వ విధానాలతో ఆక్వారంగం కూడా తీవ్రంగా దెబ్బతింది. అధికారంలోకి వచ్చిన తరువాత ఆక్వారంగానికి యూనిట్ విద్యుత్ రూ.1.50 పైసలకే అందించే బాధ్యత టీడీపీ తీసుకుంటుంది. వెంటిలేటర్‌పై ఉన్న ఆక్వారంగాన్ని బతికిద్దాం. ఆక్వారంగాన్ని వెంటిలేటర్‌పైకి నెట్టిన వారినే వెంటిలేటర్లో పెడదాం. ఒక్కసారి కరెంట్ చార్జీలు తగ్గితే... అనేక మార్పులు వస్తాయి,తద్వారా ప్రజల జీవితాలు మారతాయన్నారు.

## సంపదసృష్టితో ప్రజల జీవితాలు మార్చవచ్చు

"సంపద సృష్టి ద్వారా ప్రజల జీవితాలు మార్చి చూపించిన పార్టీ తెలుగుదేశం. దానికి హైదరాబాద్ అభివృద్ధి.. సైబరాబాద్ నిర్మాణమే పెద్ద ఉదాహరణ. ఇప్పుడు ఆ ఫలితాలు తెలంగాణ ప్రజలు అనుభవిస్తున్నారు. పటాన్ చెరువులో ఎకరం రూ.50 కోట్లు, మరి మన రాష్ట్రంలో ఇప్పుడున్న పరిస్థితి ఏంటో ప్రజలు ఆలోచించాలి. మనం ఐటీ ఉద్యోగాలు ఇస్తే... ఈ ప్రభుత్వం ఫిష్ మార్ట్‌లు, మాంసం దుకాణాలు, వాలంటీర్ ఉద్యోగాలు ఇచ్చి గొప్పలు చెప్పు కుంటోంది. వైసీపీ పాలనపై ప్రజల్లో బాధ, ఆవేదన, కసి ఉంది. గ్రామాలకు గ్రామాలు తిరగబడాల్సిన సమయం వచ్చింది. ఈ ప్రభుత్వంపై ప్రజలు దండయాత్ర చేయాలి. రాష్ట్రం ఇప్పటికే చాలా నష్టపోయింది. రాష్ట్రాన్ని కాపాడు కోవాల్సిన బాధ్యత అందరిపై ఉంది. అందుకే సూపర్ సిక్స్ పేరుతో మేనిఫెస్టో ప్రకటించడం జరిగింది "అని అధినేత చంద్రబాబు వెల్లడించారు.





చైతన్యరథం

# సీఎం జగన్‌పై చెక్ బౌన్స్ కేసు పెడతా!

- ఇప్పటికీ సగం మంది అకౌంట్లలో జమ కానీ అమ్మఒడి
- పంటల బీమా విషయంలో కూడా ఇదే పరిస్థితి
- ఎన్నికలు ఎప్పుడు జరిగినా సంసిద్ధంగా ఉండాలి : బీటెక్ రవి



పులివెందుల (చైతన్యరథం): ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిపై చెక్ బౌన్స్ కేసు పెడతామని పులివెందుల నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ బీటెక్ రవి స్పష్టం చేశారు. అమ్మఒడి నిధులు విడుదల చేసి చాలా రోజులైనా ఇప్పటికీ సగంమంది అకౌంట్లలో డబ్బులు పడలేదన్నారు. అమ్మఒడి పథకానికి రూ.1179 కోట్ల నిధులను విడుదల చేసి చాలా రోజులైందని, కానీ, ఇప్పటికీ సగం మంది అకౌంట్లలో డబ్బులు రాలేదన్నారు. పంటల బీమా విషయంలో కూడా ఇలాంటి పరిస్థితే నెలకొందని, నియోజకవర్గంలో అమ్మఒడి నిధులు జమకాని వారి జాబితాను తీసుకొని.. మరో రెండు రోజుల్లో పోలీస్ స్టేషన్‌లో సీఎం జగన్‌రెడ్డిపై చెక్ బౌన్స్ కేసు పెట్టనున్నామన్నారు. ఈ రెండు రోజుల సమయంలో ముఖ్యమంత్రి నిధులు జమకాని ఖాతాల్లో డబ్బులు వేయాలని, చీనీ చెట్ల బీమా విషయంలో కూడా రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయాలని బీటెక్ రవి డిమాండ్ చేశారు.

**రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడు జరిగినా.. పార్టీ కార్యకర్తలు సంసిద్ధంగా ఉండాలి**

తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు వైయస్సార్ జిల్లా పులివెందుల నియోజకవర్గం వేంపల్లిలో ఇంటిగ్రేటెడ్ శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించామని.. బీటెక్ రవి తెలిపారు. ఈ కార్యక్రమానికి పులివెందుల నియోజకవర్గంలోని వేంపల్లి, చక్రాయపేట, వేముల మండలాలకు చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారన్నారు. కార్యక్రమంలో.. టీడీపీ యాప్ ఫ్యూచర్స్, ఆర్టీఎస్, ఓటర్ హౌస్ మ్యాపింగ్‌పై పార్టీ నేత హర్షవర్ధన్ ట్రైనింగ్ ఇచ్చారని పేర్కొన్నారు.

## కోర్టులను ధిక్కరించటంలో

# గిన్నిస్ బుక్ రికార్డు సాధించిన జగన్ ప్రభుత్వం

- న్యాయస్థాన తీర్పులన్నా జగన్మోహన్ రెడ్డికి లెక్కలేదు
- 151 సీట్లు వచ్చాయని రాజారెడ్డి రాజ్యాంగం ప్రకారమే పాలనంటే ఎలా?
- డీజీపీ సహా పోలీసు ఉన్నతాధికారులు ఇంతలా దిగజారిన పరిస్థితి రాష్ట్రంలో ఎప్పుడూ లేదు
- రైతాంగ సమస్యలపై దృష్టి పెట్టకపోవడం దారుణం
- ప్రభుత్వంపై ధ్వజమెత్తిన టీడీపీ నేత కన్నా లక్ష్మీనారాయణ

అమరావతి (చైతన్యరథం): అప్రజాస్వామిక నిర్ణయాలు తీసుకోవటం, కోర్టులను ధిక్కరించటంలో జగన్ ప్రభుత్వం గిన్నిస్ బుక్ రికార్డు సాధిస్తుందని మాజీ మంత్రి, టీడీపీ నేత కన్నా లక్ష్మీనారాయణ ఎద్దేవా చేశారు. కోర్టు తీర్పులను పక్కనపెట్టి రాష్ట్రం లో యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా సాగిస్తున్నారని మండిపడ్డారు. ఈ మేరకు గురువారం గుంటూరులో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... కోర్టు తీర్పులన్నా జగన్మోహన్ రెడ్డికి లెక్కలేదని వ్యాఖ్యానించారు. 151 సీట్లు వచ్చాయని రాజారెడ్డి రాజ్యాంగం ప్రకారమే పాలన సాగిస్తున్నారని దుయ్యబట్టారు. మరోవైపు టీడీపీ కార్యకర్తలపై దాడులు చేసి మళ్లీ వారిపైనే కేసులు పెడుతున్నారని విమర్శించారు. డీజీపీ సహా పోలీసు ఉన్నతాధికారులు ఇంతలా దిగజారిన పరిస్థితి రాష్ట్రంలో ఎప్పుడూ లేదని విమర్శించారు. పోలీసులు ప్రజాస్వామిక విలువలు కాపాడే ప్రయత్నం చేయాలని కన్నా వ్యాఖ్యానించారు.

**రైతుల్ని గాలికొదిలేసిన ప్రభుత్వం**

రాష్ట్రంలోని రైతుల్ని వైసీపీ ప్రభుత్వం గాలికొదిలేసిందని, వ్యవసాయ సీజన్ మొదలై.. కృష్ణా డెల్టాలో రైతులు నీటి కోసం ఎదురు చూస్తున్నా పట్టించుకోవటం లేదని వైసీపీ ప్రభుత్వంపై లక్ష్మీనారాయణ తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. పట్టిసీమ నుంచి ప్రకాశం బ్యారేజికి నీరు తెచ్చి... కృష్ణా డెల్టాకు ఇచ్చే అవకాశాన్ని ప్రభుత్వం విస్మరించిందన్నారు. చంద్రబాబుకు పేరు వస్తుందనే ఉద్దేశంతోనే సైకో ముఖ్యమంత్రి పట్టిసీమ ప్రాజెక్టును పక్కనపెట్టారని దుయ్యబట్టారు. ఓ వైపు లక్షల క్యూసెక్కుల నీరు గోదావరి నుంచి సముద్రంలో కలుస్తున్నా.. ఆ నీటిని కృష్ణా డెల్టాకు మళ్లించాలనే ఆలోచన ఎందుకు చేయటం లేదని ప్రశ్నించారు. జులై 20వ తేదీ వచ్చినా ఇప్పటి వరకూ కనీసం సాగునీటి కాలువలు,



డ్రెయిన్లు మరమ్మతులు చేయకపోవటాన్ని తప్పుబట్టారు. రైతులే చాలా చోట్ల చందాలు వేసుకుని కాలువలు రిపేర్ చేసుకునే పరిస్థితులు ఉన్నాయన్నారు. పోలవరం ప్రాజెక్టు పూర్తయ్యే వరకూ రైతులకు ఇబ్బంది ఉండరాదనే చంద్రబాబు పట్టిసీమ కట్టించారని కన్నా పేర్కొన్నారు. పోలవరం ప్రాజెక్టును వైఎస్సార్సీపీ ప్రభుత్వం పూర్తి చేసే పరిస్థితి లేదని తెలిపారు. పట్టిసీమ నుంచి వెంటనే కృష్ణా డెల్టాకు నీరు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కాలువల మరమ్మతులు ఇప్పటి వరకూ చేయకపోవడం గతంలో ఎప్పుడూ లేదని కన్నా వ్యాఖ్యానించారు. ఈ ప్రభుత్వానికి ప్రజలకు మంచి చేద్దామనే ఆలోచనే లేదని దుయ్యబట్టారు.

# వంగలపూడి అనిత ఆధ్వర్యంలో 'మహిళల ఆత్మగౌరవ దీక్ష'

**నేడు విజయవాడ వేదికగా నిరసన కార్యక్రమం**
**పార్టీలకు అతీతంగా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు**

అమరావతి (చైతన్యరథం): మహిళలపై అసభ్యకర పోస్టుల పెడితే ఇక ఉపేక్షించేది లేదని, తనతో పాటు పలువురు మహిళలపై పేటీఎం బ్యాచ్, వైసీపీ నేతలు సోషల్ మీడియాలో అసభ్యకరంగా అత్యంత నీచంగా మహిళల ఆత్మగౌరవానికి భంగం కలిగేలా పోస్టులు పెట్టి మానసికంగా క్షోభకు గురి చేస్తున్న వారి భరతం పడతామని రాష్ట్ర తెలుగు మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత హెచ్చరించారు. మహిళల ఆత్మగౌరవాన్ని కించపరిచేలా వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్న వైసీపీ నీచ పాలనకు నిరసనగా నేడు(21.07.2023) ఉదయం 9.గం విజయవాడ లోని ధర్నా చౌక్ వద్ద పార్టీలకు అతీతంగా "మహిళల ఆత్మగౌరవ దీక్ష" నిర్వహిస్తు న్నామని, ఈ దీక్షకు రాష్ట్రంలోని మహిళా లోకం తరలి రావాలని ఈ మేరకు అనిత ఒక పత్రికా ప్రకటనలో పిలుపునిచ్చారు. ప్రకటనలోని సారంశం యధాతథంగా "ఎక్కడ స్త్రీ గౌరవించబడుతుందో ఆ ప్రాంతమంతా సుఖసంతోషాలు, సిరి సంపదలతో తులతూగుతుందని అంటారు. కానీ రాష్ట్రంలో వైసీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి మహిళలకు అడుగడుగునా అన్యాయాలు, అవమానాలు, వేధింపులు ఎదురవుతున్నాయి. వైసీపీ నాలుగేళ్ల పాలనలో మహిళలపై దాడులు, దౌర్జన్యాలు, అఘాయిత్యాలు, వ్యక్తిత్వ హననాలు నిత్యకృత్యమయ్యాయి. సాటి మహిళలుగా ఎవరైనా మహిళకు జరిగిన అన్యాయంపై పోరాటం చేస్తే.. వారిపై వైసీపీ పెద్దల ప్రోత్సాహంతో కొంతమంది వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్నారు. సోషల్ మీడియాలో అసభ్యకరంగా, అత్యంత నీచంగా వారి ఆత్మగౌరవానికి భంగం కలిగేలా పోస్టులు పెట్టి మానసికంగా క్షోభకు గురి చేస్తున్నారు. మహిళల ఆత్మగౌరవాన్ని కించపరిచేలా వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్న వైసీపీ నీచ పాలనకు నిరసనగా 21.07.2023న ఉదయం 9.



గం విజయవాడలోని ధర్నా చౌక్ వద్ద పార్టీలకు అతీతంగా "మహిళల ఆత్మగౌరవ దీక్ష" నిర్వహిస్తున్నాం. ఈ దీక్షకు మీరు తప్పనిసరిగా హాజరు కావాలని కోరుతున్నాను. గళం గళం కలిపి సైకో పాలన పోవాలని నినదిద్దాం. చేయి చేయి కలిపి పోరాటం చేసి అరాచక పాలనను ఆంధ్రప్రదేశ్ నుంచి తరిమి కొడదాం... మహిళల ఆత్మగౌరవాన్ని కాపాడుకుందాం." అని వంగలపూడి అనిత కోరారు.

# ఏపీ అప్పులపై టీడీపీ చెప్పింది అక్షర సత్యం

● అప్పు రూ.10.77 లక్షల కోట్లు దాటిందన్న బీజేపీ లెక్కలపై ప్రభుత్వం ఏం జవాబు చెబుతుంది? ● ఈ సమాచారం తప్పని రుజువు చేసే దమ్ము జగన్ సర్కార్‌కు ఉందా? ● బీజేపీ లెక్కల్ని ఆర్థిక మంత్రి బుగ్గన్న ఖండించగలరా? ● మితిమీరిన అప్పులను అదుపు చేయాల్సిన బాధ్యత కేంద్రంపైనే ఉంది

- టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్ -

అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో ఆర్థిక అత్యవసరపరిస్థితి నెలకొన్నదని, దానికి కారణం జగన్మోహన్ రెడ్డేనని ఆధారాలతో కూడిన వివరాల్ని ఎప్పుడు ప్రజల ముందు ఉంచినా, ప్రభుత్వ పెద్దలు బుకాయిస్తూ తప్పించుకుంటున్నారని, ఆర్థికమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి సహా, ముఖ్యమంత్రికి సన్నిహితంగా ఉండే ఆర్థికరంగ నిపుణుడు దువ్వూరి కృష్ణ, మరికొందరు ప్రముఖులు అబద్ధాలు, అసత్యాలతో కాలయాపన చేశారని టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్ తెలిపారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు.

## బీజేపీ లెక్కలపై ప్రభుత్వం ఏం జవాబు చెబుతుంది?

"రాష్ట్ర అప్పు రూ.10 లక్షల కోట్లు దాటిందని టీడీపీ ఎప్పటి నుంచో చెబుతున్న విషయం నిజమని మరోసారి తేట తెల్లమైంది. రాష్ట్ర అప్పు రూ.10 లక్షలకోట్లు దాటి పోయిందనే పచ్చినిజాన్ని కప్పిపుచ్చుతున్నారు. రాష్ట్ర బీజేపీ విభాగం 2019నుంచి 2023 జూలై 18వరకు రాష్ట్ర ప్రభుత్వం ఏఏ మార్గాల ద్వారా ఎంత అప్పులు తీసుకొచ్చిందనే వివరాలు బయట పెట్టింది. జూలై18 నాటికి మన రాష్ట్ర అప్పు రూ.10,77, 006 కోట్లు అని బీజేపీ చెప్పింది. ఇదేఅంశాన్ని టీడీపీ అధినేత చంద్రబాబు సహా, మా పార్టీనేతలందరూ పదేపదే పలు సందర్భాల్లో చెప్తూనే ఉన్నారు. టీడీపీ దుష్ప్రచారం చేస్తోందని తప్పించుకుంటున్న ఆర్థికమంత్రి బుగ్గన, రాష్ట్ర బీజేపీ శాఖ చెప్పిన వివరాలపై ఏం సమాధానం చెబుతారు? అని పట్టాభిరామ్ ప్రశ్నించారు. బీజేపీ చెప్పిన వివరాల్లోనే టీడీపీ ప్రభుత్వం దిగిపోయేనాటికి 2019లో రాష్ట్రం మొత్తం అప్పు రూ.3,62,375 కోట్లు అని ఉంది. ఈ మొత్తం అప్పులో 2014కి ముందున్న అప్పుని కూడా జత చేయడం జరిగింది. టీడీపీ ప్రభుత్వం దిగిపోయే నాటికి రాష్ట్ర ప్రభుత్వం అప్పు రూ.3,62,375కోట్లు అయితే, జగన్‌రెడ్డి ఈ నాలుగున్నరేళ్లలో చేసిన అప్పుకలిపి మొత్తం రూ.10,77,006కోట్లకు చేరింది. అంటే జగన్మోహన్‌రెడ్డి ఒక్కడే చేసిన అప్పు రూ. 7,14,631కోట్లు. ఈ మొత్తం అప్పు జగన్ ఏ ఏ మార్గాల్లో ఎలా తీసు కొచ్చాడనే వివరాల్ని కూడా బీజేపీ రాష్ట్రవిభాగం బయటపెట్టింది. ఈ అప్పుల్లో జగన్ అధికారికంగా, అనధికారికంగా చేసిన అప్పుల వివరాలు కూడా తెలియచేశారు.

## అడ్డదారుల్లో అడ్డగోలుగా తీసుకొచ్చిన అప్పుల వివరాలు

"అధికారికంగా ఆర్.బీ.ఐ (రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ఇండియా) ద్వారా చేసిన అప్పు కేవలం రూ.2,39,716 కోట్లు. అనధికారికంగా దొడ్డిదారిన చట్టాలను ఉల్లంఘించి తీసుకున్న అప్పు రూ.4,74,315కోట్లు. దానిలో వివిధకార్పొరేషన్ల పేరుతో తీసుకున్న అప్పు రూ. 98,603కోట్లు అని, రాష్ట్రప్రభుత్వ ఆస్తులు తనఖాపెట్టి తీసుకున్న అప్పు రూ.94,928 కోట్లుఅని, మారిటైమ్ బోర్డు ద్వారాతీసుకున్న అప్పు రూ.5వేలకోట్లు అయితే,



సివిల్ సప్లైస్ కార్పొరేషన్ ద్వారా తీసుకున్న అప్పు రూ.35 వేలకోట్లు అని, రాష్ట్రంలోని విద్యుత్ డిస్కంల పేరుతో తీసుకున్న అప్పు రూ.27,384 కోట్లుఅని, లిక్కర్ బాండ్స్ ద్వారా గతంలో తీసుకున్న అప్పు రూ.8,305 కోట్లు, అని ఎక్కడెక్కడనుంచి ఈ ప్రభుత్వం ఎంతెంత అప్పులు తీసుకుందనే వివరాల్ని అంకెలతో సహా స్పష్టంచేశారు. రాష్ట్ర బీజేపీ శాఖ ఈ వివరాలన్నీ ఇంత కచ్చితంగా అంకెలతో సహా చెప్పిందంటే, కేంద్ర ఆర్థికశాఖ, అంకెలతో సహా సమాచారం ఇవ్వబట్టే. కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ ఇచ్చిన వివరాలనే రాష్ట్ర బీజేపీశాఖ విడుదల చేసిందని అనుకోవాలి. ఏఏ మార్గాల్లో ఎంతెంత అప్పులు జగన్ రెడ్డి తీసుకొచ్చారనే వివరాలతోపాటు, ప్రజలకు ప్రజలు ఎన్నుకున్న వ్యవస్థలకు, కాంట్రాక్టర్లకు ఎంతెంత చెల్లించకుండా, ఎన్నినిధుల్ని దారి మళ్లించారనే వివరాలు కూడా ఉన్నాయి. పంచాయతీలకు చెందాల్సిన కేంద్రప్రభుత్వ, వివిధ ఆర్థిక సంఘాల నిధుల్ని పక్కదారి పట్టించి తీసుకున్న అప్పులు రూ.8,868 కోట్లు అయితే, రాష్ట్రప్రభుత్వ ఉద్యోగులకు ఇవ్వాల్సింది రూ.33,100కోట్లు, కాంట్రాక్టర్లకు చెల్లించాల్సిన సొమ్ము రూ.71,500 కోట్లు అని వెల్లడించారు. ఈ అంకెలన్నీ గతంలో తెలుగుదేశం పార్టీ చెప్పిన అప్పులవివరాలు నిజమని నిరూపించడానికి సరిపోయేలా ఉన్నాయి. రాష్ట్ర బీజేపీ విభాగం బయటపెట్టిన అప్పులలెక్కలపై జగన్మోహన్‌రెడ్డి, ఆర్థి కమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి, దువ్వూరి కృష్ణ ఏం సమాధానం చెబుతారు? రాష్ట్ర బీజేపీ విభాగం బయటపెట్టిన ఏపీ అప్పుల వివరాలపై ఆర్థికమంత్రి బుగ్గన తక్షణమే నోరువిప్పాలి. బీజేపీ అప్పుల లెక్కలు తప్పని నిరూపించే ధైర్యం బుగ్గనకు ఉందా? అప్పుల లెక్కలంటే కోడిగుడ్లపై ప్రవచనాలు చెప్పినంత తేలికకాదని మంత్రి అమర్నాథ్ తెలుసుకుంటే మంచిది" అని పట్టాభి హితవు పలికారు.

## అప్పుల్లో అగ్రస్థానం... ఇదీ జగన్ రెడ్డి సాధించిన ప్రగతి

ఇటీవలే బ్యాంక్ ఆఫ్ బరోడావారు ఒక నివేదిక విడుదల చేశారు. కేపిటల్ ఎక్స్ పెండేచర్ (మౌలిక సదుపాయాల కల్పన కోసం చేసే ఖర్చు) లో ఏపీ దేశంలోనే అట్టడుగు స్థానంలో నిలిచిందని సదరు నివేదికలో పేర్కొన్నారు. ప్రజలకు అవసరమైన కనీస మౌలిక సదుపాయాలైన రోడ్లు, తాగునీరు, విద్య, వైద్యం వంటివాటి కల్పనలో జగనన్న ప్రభుత్వం దేశంలోనే 25వ స్థానంలో నిలిచిందని సదరు నివేదిక బయటపెట్టింది. మౌలిక సదు పాయాలు కల్పించకుండా, సంక్షేమపథకాలకు కోతలుపెట్టి, అప్పులు తెచ్చిన సొమ్మంతా జగన్ అండ్ కో నే దిగమింగారు. ఏపీ ప్రభుత్వ అప్పులవివరాల్ని బయటపెట్టిన కేంద్రం, అడ్డగోలుగా అప్పులు తెస్తున్న జగన్ రెడ్డిని, అతని ప్రభుత్వాన్ని కట్టడిచేయడంలో ఎందుకు మెతకవైఖరి అవలంభిస్తోంది. ఎందుకు చర్యలు చేపట్టడంలేదు? రాష్ట్రాన్ని కాపాడాల్సిన బాధ్యత కేంద్రంపై లేదా? ఏపీప్రభుత్వం అడ్డగోలుగా చేసినఅప్పులపై కేంద్రప్రభుత్వానికి కూడా బాధ్యత ఉందన్నారు. జగన్ తన ధనదాహం తీర్చుకోవడానికి ఏపీని, ప్రజల్నితాకట్టుపెట్టి అప్పులు తీసుకొస్తుంటే, కేంద్రప్రభుత్వం చర్యలు తీసుకోకుంటేఎలా? ఇప్పటికే అప్పులఊబిలో కూరుకు పోయిన రాష్ట్రం మరింత మునిగిపోయేవరకు కేంద్రప్రభుత్వం స్పందించదా? రాష్ట్రాన్ని, ఏపీప్రజల భవిష్యత్ ను కాపాడాల్సిన బాధ్యత కేంద్రంపై లేదా? అప్పుల వివరాల వెల్లడితో ఊరుకోకుండా కేంద్రప్రభుత్వం తక్షణమే ఏపీప్రభుత్వ అడ్డగోలు అప్పులపై దృష్టిపెట్టి, కఠినచర్యలు తీసుకోవాలి." అని పట్టాభిరామ్ డిమాండ్ చేశారు.

## జగన్ వ్యక్తిగత ఫైనాన్స్ మేనేజర్‌గా బుగ్గన

"నిత్యం జగన్ రెడ్డి రాష్ట్రంలో వివిధమార్గాల ద్వారా దోచుకుంటున్న సొమ్ముకి సంబంధించి తాడేపల్లి ప్యాలెస్‌కి లెక్కలు అప్పచెప్పడంలో తీరికలేకుండా గడిపే బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి తాను ముఖ్యమంత్రికి వ్యక్తిగత ఫైనాన్స్ మేనేజర్ కాదని, రాష్ట్ర ఆర్థికమంత్రి అనే విషయం గుర్తించాలి. నేటివరకు పేరుకుపోయిన రూ.10,77,006 కోట్ల అప్పులెక్కలను తక్షణమే బుగ్గన ప్రజలకు వివరించాలి. కాంట్రాక్టర్లకు, ప్రభుత్వ ఉద్యోగులకు బకాయిలుపెట్టి మరీ అప్పులసొమ్ముని ఎటు మళ్లించారో, తాడేపల్లి ప్యాలెస్ లో ఎన్నిలక్షలకోట్లు దాచారో మంత్రి బుగ్గన సమాధానంచెప్పాలి. మంత్రి పెద్దిరెడ్డి లాంటి బడాకాంట్రాక్టర్లకు దోచిపెడుతున్న జగన్‌రెడ్డి, అప్పులుచేసి పనులు చేసిన చిన్నాచితకా కాంట్రాక్టర్లకే రూ.70వేల కోట్లవరకు బాకీ పెట్టడం ఎంతవరకు సరైంది? ఆ సొమ్మంతా చెల్లించకుంటే రాష్ట్రంలో పనులు చేయడానికి ఎవరూ ముందుకొస్తారు? రోడ్లగుంతలు పూడ్చ డానికి కూడా ఎవరూ రావడంలేదంటే ఎందుకొస్తారు? ఆర్థికమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి, దువ్వూరి కృష్ణ తక్షణమే ఏపీ బీజేపీ బయటపెట్టిన అప్పుల వివరాలపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేస్తున్నాం. రాష్ట్రప్రజలు కూడా జగన్‌రెడ్డి చేస్తున్న అడ్డగోలు అప్పులు, జనాన్ని దోచుకోవడానికి వేస్తున్న పన్నులపై ఆలోచించాలి. చంద్రబాబుహయాంలో రాష్ట్రానికి అప్పులు తక్కువ... అభివృద్ధి ఎక్కువ. జగన్‌రెడ్డి పాలనలో అప్పులు ఎక్కువ.. పన్నుల బాదుడు ఎక్కువ.. ప్రజలకు అవసరమైన వసతులు, సౌకర్యాలు, రాష్ట్రాభివృద్ధి తక్కువ. ఈ వ్యత్యా సాన్ని ప్రజలందరూ గమనించాలి." అని పట్టాభి రామ్ సూచించారు.

చైతన్యరథం

# జగన్‌రెడ్డి నిర్ణయం వైద్యరంగానికే కళంకం

**- 50 శాతం సీట్లను డొనేషన్ కోటాలో అమ్మాలన్న నిర్ణయం దారుణం**
**- ఎం.బీ.బీ.ఎస్ సీట్లు అమ్మకం కోసం తీసుకొచ్చిన 107. 108జీవోలను తక్షణమే రద్దు చేయాలి**
**- టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి మొహమ్మద్ నసీర్ అహ్మద్**



**అమరావతి (చైతన్యరథం):** గొప్ప సంస్కరణలతో విద్యారంగాన్ని ఉద్ధరించామని చెప్పుకుంటున్న జగన్‌రెడ్డి, రాష్ట్రంలో వైద్యవిద్యకు గ్రహణం పట్టించ డానికి సిద్ధమయ్యాడని టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి నసీర్ అహ్మద్ ఆవేదన వ్యక్తం చేశారు. మెడికల్ సీట్లను అమ్ముకోవడానికి కొత్త ఆలోచనలు చేస్తున్నాడని, ప్రభుత్వ కళాశాలల్లోని మెడికల్ సీట్లను సొమ్ము చేసుకోవాలనుకుంటున్న పాలకులు దుష్ట ఆలోచనతో పేద, మధ్య తరగతి వైద్య విద్యార్థులు తీవ్రంగా నష్టపోతారని అన్నారు. గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... "రాష్ట్రంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాలల్లోని సీట్లు అమ్ముకోవడానికి జగన్‌రెడ్డి సిద్ధమవ్వడం సిగ్గుచేటు. నాఎస్సీలు, నా బీసీలు, నా మైనారిటీలు అని మాయమాటలతో ఆయా వర్గాలను వంచిస్తున్న జగన్‌రెడ్డి, ఆయావర్గాల యువతకు శాశ్వతంగా వైద్యవిద్యను దూరం చేసేలా కుట్రలకు తెరలేపాడు. రాష్ట్రానికి ఈ విద్యా సంవత్సరం కొత్తగా 750 ఎమ్.బీ.బీ.ఎస్ సీట్లు వచ్చాయి. వాటిద్వారా పేదలకు నాణ్యమైన వైద్యసేవలు అందుతాయి.. పేద, మధ్యతరగతి విద్యార్థులు తక్కువ ఖర్చుతో ఎం.బీ.బీ.ఎస్ పూర్తిచేయవచ్చని ప్రజలు అనుకుంటున్న తరుణంలో జగన్ రెడ్డి ఎం.బీ.బీ.ఎస్ సీట్లు అమ్ముకోవడానికి సిద్ధమవ్వడం దుర్మార్గం. ప్రభుత్వ వైద్య కళాశాలల్లోని మెడికల్ సీట్లను అమ్ముకోవడానికే, ముఖ్యమంత్రి జీవోలు 107, 108 తీసుకొచ్చాడు. ప్రభుత్వ వైద్యకళాశాలల్లో 100సీట్లు ఉంటే, వాటిలో 15శాతం సీట్లు కేంద్రప్రభుత్వం ఆలిండియా కోటా కింద భర్తీ చేసుకుంటే, మిగిలిన 85శాతం సీట్లలో 50శాతం కన్వీనర్ కోటా, మిగిలిన 35శాతం సీట్లను సెల్ఫ్ ఫైనాన్స్ గ్రూపుకిందకు చేర్చి, వాటిలో 20శాతం సీట్లు అమ్ముకునేలా ప్రభుత్వం ఉత్తర్వులిచ్చింది. చరిత్రలోఎక్కడా, ఎన్నడూలేని విధంగా ప్రభుత్వ వైద్య కళాశాలల్లో 15శాతం సీట్లను ఎన్.ఆర్.ఐకోటా కిందకు చేర్చారు. దీనివెనకున్న ఆంతర్య మేంటో ప్రభుత్వమేచెప్పాలి. " అని నసీర్ డిమాండ్ చేశారు.

## పేద, మధ్య తరగతి తల్లిదండ్రుల ఆశలపై నీళ్లుచల్లేలా జగన్ రెడ్డి జీవో

ప్రభుత్వ సహకారంతో వైద్యవిద్యను అభ్యసించాల నుకునే పేద, మధ్యతరగతి విద్యార్థుల నోట్లో మట్టికొట్టి, డబ్బున్న వారికే వైద్యవిద్య అనేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం బాధాకరం. రాష్ట్రంలోని మెడికల్ కళాశాలల్లో నాణ్యమైన విద్యాబోధన అందిస్తున్నామని, అంతర్జాతీయ స్థాయిలో కొత్త మెడికల్ కళాశాలలు నిర్మిస్తున్నామని చెబుతున్న జగన్ రెడ్డి, నాలుగున్న రేళ్లలో ఎందుకు మెడికల్ సీట్లు పెంచలేకపోయాడో సమాధానం చెప్పాలి. తెలంగాణకు ఈ ఏడాది 900 మెడికల్ సీట్లు వస్తే, ఏపీకి 750 సీట్లేరావడం ముఖ్యమంత్రి అసమర్థతకాదా? రాష్ట్రానికి వచ్చిందే తక్కువసీట్లు అయితే, వాటిలో 50శాతం సీట్లు అమ్ముకోవడానికి సిద్ధమవ్వడం దారుణం. తమపిల్లల్ని డాక్టర్లను చేయాలని కలలుగంటున్న పేద, మధ్యతరగతి తల్లిదండ్రుల ఆశలపై నీళ్లుచల్లేలా జగన్ రెడ్డి జీవో ఉంది. 750 మెడికల్ సీట్లలో 112సీట్లు ఆలిండియా కోటాకింద కేంద్ర ప్రభుత్వానికి పోతే, మిగిలిన వాటిలో పేద, మధ్యతరగతి విద్యార్థులకు దక్కేవిఎన్ని? తెలంగాణ ప్రభుత్వం ఒక్కసీటుని కూడా ఎన్.ఆర్.ఐ, కన్వీనర్ కోటా కిందచేర్చకపోతే, ఏపీప్రభుత్వం అనాలోచితంగా ఎం.బీ.బీ.ఎస్ సీట్లు అమ్ముకోవడానికి సిద్ధమైంది. రాష్ట్రంలో ఇప్పటికే నాణ్యమైన వైద్యం అందక ప్రజలు నానాఅవస్థలు పడుతుంటే, ప్రభుత్వం వైద్యవిద్యసీట్లు అమ్ముకోవాలని చూడటం మొత్తం వైద్యవ్యవస్థనే దిగజార్చడం కాదా?" అని ప్రశ్నించారు.

## జగనే నిజమైన పెత్తందారుడు అనడానికి 107. 108 జీవోలే నిదర్శనం

కరోనాసమయంలో రాష్ట్ర మంత్రులే ప్రాణభయంతో హైదరాబాద్, బెంగుళూరు, చెన్నైనగరాల్లో వైద్యసేవలు పొందారు. ఆక్సిజన్ అందక ప్రజలప్రాణాలు పోయినా కూడా జగన్ రెడ్డి, తన ధనదాహాన్ని తీర్చుకోవడా నికే ప్రాధాన్యత ఇవ్వడం సిగ్గుచేటు. గతంలో ఎన్టీఆర్ పేదలకు నాణ్యమైన వైద్యాన్ని అందించడానికి అనేక గొప్పనిర్ణయాలు తీసుకున్నారు. ప్రత్యేకంగా ఒక ఆరోగ్య విశ్వవిద్యాలయం ఏర్పాటుచేసి, రాష్ట్రంలోని వైద్య కళాశాలలన్నింటినీ దానిపరిధిలోకి తీసుకొచ్చి కళాశాలయాజమాన్యాలు జవాబుదారీతనంతో వ్యవహరించేలా, పేదలకు నాణ్యమైన వైద్యసేవలు అందేలా చర్యలు తీసుకున్నారు. వైద్యవృత్తి విద్యాభ్యాసాన్ని పేదలకు అందుబాటులోకి తీసుకొచ్చి, రాష్ట్రవ్యాప్తంగా మెరుగైన వైద్యం అందించేలా జగన్ తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. జగన్మోహన్‌రెడ్డి నిజమైన పెత్తందారుడు, పేదలద్రోహి అనడానికి అతను తీసుకొచ్చిన జీవోలు 107, 108 లే నిదర్శనం." అని నసీర్ అహ్మద్ స్పష్టంచేశారు.

# ఈ నెల 25న టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యాసంస్థలు బంద్

**- రాష్ట్ర అధ్యక్షుడు ప్రణవ్ గోపాల్ వెల్లడి -**

**అమరావతి (చైతన్యరథం):** ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలలో ఫీజులు నియంత్రించడం, జీవో 77ను రద్దుతో పాటు ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఈనెల 25న రాష్ట్రంలోని విద్యాసంస్థలు బంద్ పాటించాలని టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రణవ్ గోపాల్ పిలుపునిచ్చారు. ప్రతి విద్యార్థికి ఫీజు రీయింబర్స్ మెంట్ ఇవ్వడంతో పాటు, మేగా డీఎస్సీని తక్షణమే ప్రకటించాలని, జేఎల్, డీఎల్, అసిస్టెంట్ ప్రొఫెసర్ నియామకాలు వెంటనే చేపట్టాలనే తదితర డిమాండ్లతో ఈ నెల 25వ తేదిన టీడీపీ ఆధ్వర్యంలో



రాష్ట్ర వ్యాప్తంగా విద్యాసంస్థల ఎదుట టీఎన్ఎస్ఎఫ్ సభ్యులు బంద్ పాటించనున్నారని ప్రణవ్ గోపాల్ తెలిపారు.

# వైరల్‌గా మారిన వైసీపీ ఎమ్మెల్సీ ఫోన్ సంభాషణ

**- హిందూపురం సీటు ఆశించి భంగపడ్డ మొహమ్మద్ ఇక్బాల్**
**- దీపికకు నియోజకవర్గ బాధ్యతలు అప్పగించడంపై అసహనం**

**అమరావతి (చైతన్యరథం):** హిందూపురం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి గతంలో ఓసారి పోటీ చేసి ఓడి పోయిన మొహమ్మద్ ఇక్బాల్.. మరోసారి తనకే సీటు వస్తుందని భారీ అంచనాలు పెట్టుకున్నారు. ముఖ్యం గా సీఎం జగన్‌నే తాను నమ్ముకున్నానని, మరోసారి కచ్చితంగా సీటు వస్తుందని ఆశించారు. కానీ ఆయన అంచనాల్ని తారుమారు చేస్తూ సీఎం జగన్ టీఎన్ దీపికను అక్కడ ఇన్‌ఛార్జ్‌గా ప్రకటించారు. దీంతో ఇక్బాల్‌కు నిరాశ తప్పలేదు. ఈ నేపథ్యంలో సామాజిక



మాధ్యమాల్లో వైసీపీ ఎమ్మెల్సీ ఇక్బాల్ ఆడియో చక్కర్లు కొడుతున్నాయి. హిందూపురానికి ఇక రాలేనన్న వైసీపీ ఎమ్మెల్సీ ఇక్బాల్.. తనకు ఇతర బాధ్యతలు ఉన్నాయని సదరు ఆడియోలో పేర్కొన్నారు. నాలుగేళ్లుగా హిందూపురం వైసీపీ ఇన్‌ఛార్జిగా పనిచేసిన ఇక్బాల్... దీపిక బాధ్యతలు చేపట్టిన కొన్ని రోజులకే ఇక్బాల్ ఆడియో వైరల్‌గా మారడం గమనర్హం.

# రాజానగరం టీడీపీ ఇన్‌ఛార్జ్‌గా బొడ్డు వెంకటరమణ

**- తుది నిర్ణయం ప్రకటించిన అధినాయకత్వం**



**అమరావతి (చైతన్యరథం):** తూ.గో.జిల్లా రాజానగరం టీడీపీ ఇన్‌ఛార్జ్‌గా బొడ్డు వెంకటరమణను నియమిస్తూ గురువారం పార్టీ అధినాయకత్వం తుది నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఒక పత్రికా ప్రకటన విడుదల చేసింది. రాజానగరం టీడీపీ ఇన్‌ఛార్జ్‌గా వెంకటరమణను నియమిస్తూ అధినేత చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారని, నియోజకవర్గంలోని అందరినీ కలుపుకెళ్తూ పార్టీ గెలుపు కోసం పనిచేయాలని నేతలకు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు పిలుపునిచ్చారు.

పత్రికా సమావేశాలు

చైతన్యరథం

ఎన్నికలు సజావుగా సాగాలంటే

# ఓటరు జాబితా సరిచేయాలి

- జగన్ సీఎం అయ్యాక ఎన్నికల ప్రక్రియ ప్రహసనంగా మారింది
- పాణ్యంలో ఒకే ఇంట్లో 756 ఓట్లు ఎలా నమోదు చేశారు ?
- దొంగ ఓట్లు నమోదుపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి వర్ల రామయ్య పిర్యాదు



అమరావతి (చైతన్యరథం): జగన్మోహన్‌రెడ్డి ఎన్నికల ప్రక్రియ ఓ ప్రహసనంగా మార్చేశారని, ఎన్నికలన్ని దొంగ ఓట్లతో బూతులను హస్తగతం చేసుకుని సొంత మనుషులైన వాలంటీర్ల సంపూర్ణ సహకారం తో ఎన్నికలు గెలవాలని చూస్తున్నారని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య అగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు గురువారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి వర్ల రామయ్య ఫిర్యాదు చేస్తూ లేఖ రాశారు. "పోలీసు అధికారుల మద్దతుతో అన్ని ఎన్నికల్లో గెలవాలని ముఖ్యమంత్రి తాపత్రయం. పంచాయతీ ఎన్నికల్లో, ఉపఎన్నికల్లో భారీ స్థాయిలో దొంగ ఓట్లు చేర్పించి తద్వారా గెలిచిన ముఖ్యమంత్రి రాజ్యాంగాన్ని అవహేళన చేస్తున్నారు. ప్రజాస్వామ్య విలువలు కాలరాచారు. డా.బి.ఆర్. అంబేద్కర్ విరచిత భారత రాజ్యాంగానికి విలువ లేకుండా చేస్తున్నారు". అని రామయ్య మండిపడ్డారు.

**ఒక ఇంటిలో 756 మంది ఓటర్లు ఉంటారా?**

"దొంగ ఓట్లతో, బూత్ రిగ్గింగ్ లతో, అధికారుల అండదండలతో, వాలంటీర్ల అగడాలతో జగన్ వచ్చే ఎన్నికలకు సిద్ధమయ్యారు. ప్రాణ్యంలో 125 బూత్ లలో ఒక ఇంటిలో 756 ఓట్లు , ఆదోని 223 బూత్ లో 209 ఓట్లు, మరో ఇంట్లో 709 ఓట్లు ఉన్నాయి. ఒక్క ఇంటిలో ఎక్కడైనా 756 మంది ఓటర్లు ఉంటారా? 700 ఓటర్లు ఒక కుటుంబంలో ఉండా లంటే ఆ ఇంట్లో కనీసం 1500 మంది సభ్యులైనా ఉండాలి." కాదా? అని రామయ్య ప్రశ్నించారు. "ఎన్నికల ప్రక్రియ పార్స్‌గా మారిందని కేంద్ర ఎన్నికల సంఘానికి సైతం గతంలో చెప్పాం. అందుకే కలెక్టర్, ఎస్పీలకు వార్నింగ్ ఇచ్చి రిటర్నింగ్ ఆఫీసర్ ని సస్పెండ్ చేశారు. ప్రజాస్వామ్య బద్ధంగా నడవాల్సిన ప్రక్రియను ఇష్టానుసారంగా నడిపిస్తా మంటే కుదరదు. కుటుంబంలోని అన్ని ఓట్లు ఒకే బూత్ లో ఉండాలి. ఓటర్ వెరిఫికేషన్ పై ప్రజల్లో అవగాహన కల్పించాలని, ఎన్నికల వెరిఫికేషన్ కు ఎన్నికల అధికారులు వెళ్లే ముందు విస్తృత ప్రచారం చేయాలని కోరాం. వాలంటీర్ అనే వ్యక్తి ఎన్నికల ప్రక్రియ వైపు కన్నెత్తి కూడా చూడకూడదని ఈసీకి చెప్పాం. సచివాలయ వ్యవస్థలో బాగంగా రాష్ట్ర ప్రభుత్వం నియమించిన మహిళా పోలీసులు కూడా ఎన్నికల ప్రక్రియలో తలదూర్చకూడదని చెప్పాం. అలా కాదని ఎన్నికల పక్రియలో తలదూర్చితే వారిని సస్పెండ్ చేయాలని కోరాం. రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి మీనా ఏర్పాటుచేసిన సమావేశంలో టీడీపీ తరపున పాల్గొన్న రామయ్య తాము ప్రతిపాధించిన అంశాలపై ఈసీ సానుకూలంగా స్పందించిందని తెలిపారు.

# సహజవనరుల్ని దోచుకుతింటున్న వైసీపీ నేతలు

**అధికార పార్టీ నేతలు తిన్న ఇసుకంతా కక్కిస్తాం**
**టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు**
**నక్కా ఆనందబాబు**



**అమరావతి (చైతన్యరథం):** ప్రకృతి ప్రసాదించిన సహజవనరుల్ని వైసీపీ నేతలు పోటీపడి దోచుకుతింటున్నారని, నిభంధనలకు విరుద్ధంగా యదేచ్ఛగా జరుగుతున్న ఇసుక తవ్వకాలపై న్యాయస్థానాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నా.. రాష్ట్ర ప్రభుత్వానికి చీమ కుట్టినట్టు కూడా లేదని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు నక్కా ఆనందబాబు మండిపడ్డారు. ఇసుకను పేద వాడికి అందకుండా అక్రమంగా పొరుగు రాష్ట్రాలకు తరలించి అమ్ముకుంటున్న వైసీపీ నేతలు... ఎన్జీటీ, కోర్టుల ఆదేశాల్ని సైతం లెక్క చేయకుండా అక్రమంగా ఇసుక దోపిడిని సాగిస్తున్నారని ధ్వజమెత్తారు. ఈ మేరకు గురువారం ప్రభుత్వ విధానాలను తప్పుబడుతూ పత్రికా ప్రకటన విడుదల చేశారు. "చిత్తూరు జిల్లాలోని అరణియార్, స్వర్ణముఖి నీవా నదుల్లో 15రీచ్‌ల్లో అక్రమంగా ఇసుక తరలిస్తున్నారు. రోజు 300కి పైగా ట్రక్కులు, ట్రాక్టర్ లో 400కి పైగా ట్రిప్పులు అక్రమ ఇసుక రవాణా జరుగుతోంది. 18 రీచ్‌ల్లో ఇసుక తవ్వకాల్ని ఆపేయాలని ఎన్జీటీ ఆదేశాలిచ్చినా లెక్కచేయకుండా 15 రీచ్ ల్లో అక్రమంగా ఇసుకను తవ్వుతున్నారు. అక్రమంగా ఇసుక తరలిస్తూ పైగా బిల్లులు ఇవ్వటం బరితెగింపుకు పరాకాష్ట. శ్రీకాకుళం నుంచి చిత్తూరు వరకు జరుగుతున్న ఇసుక అక్రమాలపై ఒక్క నాడైనా ప్రభుత్వం స్పందించిందా? రాష్ట్రంలో ఏ సంస్థ ఆధ్వర్యంలో ఇసుక తవ్వకాలు జరుగుతున్నాయో ప్రభుత్వ అధికారులు కూడా సమాధానం చెప్పలేని పరిస్థితి నెలకొంది. గడువు ముగిసిన తర్వాత జేపీ సంస్థ పేరుతో జరుగుతున్న తవ్వకాలకు సంబంధించిన ఆదాయం ఎవరి జేబుల్లోకి వెళ్తుంది? ప్రభుత్వం చెబుతున్న ఇసుక ధర రాష్ట్రంలో ఎక్కడైనా అమలవుతుందా? రాష్ట్ర వ్యాప్తంగా యదేచ్ఛగా ఇసుక అక్రమ తవ్వకాలు జరుగుతుంటే గనులశాఖ సంచాలకులు వెంకటరెడ్డి మాత్రం ఇసుక అక్రమ తవ్వకాలు జరగటం లేదని చెప్పటం సిగ్గుచేటు. మరి గంగాధర నెల్లూరు మండలం కొట్రోకోన నందలూరు రీచ్ లో బుధవారం ఉదయం 7.13 ని జేపీ సంస్థ ప్రతినిధులు ఇసుకకు బిల్లు సైతం ఇచ్చారు. దీనికి ఆయన ఏం సమాధానం చెబుతారు? ఇసుక అక్రమ రవాణాకు పోలీసులే దగ్గరుండి సహకరించటం ఏంటి?ఇది పోలీసు వ్యవస్థకే మాయని మచ్చ. ఎన్జీటీ ఉత్తర్వుల్ని లెక్క చేయకుండా ఇసుక దోపిడికి పాల్పడుతుంటే సీఎం జగన్ , మంత్రి పెద్దిరెడ్డి ఏం చేస్తున్నారు? అక్రమ ఇసుక తవ్వకాలకు అనుమతులు ఎవరు ఇచ్చారో సమాధానం చెప్పాలి? టీడీపీ అధికారంలోకి వచ్చాక ఇప్పుడు వైసీపీ నేతలు తిన్న ఇసుకంతా కక్కిస్తాం." అని ఆనందబాబు హెచ్చరించారు.

# ఎటువంటి ఆంక్షలు లేని మేనిఫెస్టో టీడీపీ

- విజయవాడలో ఎమ్. ఎస్ బేగ్ ఆధ్వర్యంలో ఇంటింటికి భవిష్యత్తుకు గ్యారెంటీ

**విజయవాడ (చైతన్యరథం):** రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శ్రీనివాస్ నాని సూచనాల మేరకు 53 డివిజన్‌లో అధ్యక్షులు రావూరి సత్యనారాయణ, క్లస్టర్ ఇన్‌చార్జ్ బూర కనకరావు ఆధ్వర్యంలో భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. డివిజన్ లో పారిశుద్ధ్యం దారుణంగా ఉండటంపై సెల్ఫీ ఛాలెంజ్ విసిరారు. ఈ సందర్భంగా టీడీపీ నేతలు మాట్లాడుతూ... ఎటువంటి అంక్షలు లేని మినీ మేనిఫెస్టోని చంద్రబాబు ప్రవేశపెట్టారని, టీడీపీ పథకాలకు ప్రజల నుంచి అనూహ్య స్పందన లభిస్తోందని టీడీపీ నేత ఎం. ఎస్ బేగ్ పేర్కొన్నారు. ముఖ్యం మహిళలకు ప్రవేశపెట్టిన పథకాలలో జిల్లా పరిధిలో ఉచిత ఆర్టీసీ ప్రయాణం, తల్లికి వందనం, ఆడబిడ్డ నిధి, ఏడాదికి మూడు గ్యాస్ సిలెండర్లు పంపిణీ పేదలను ఎంతో ఆకర్షించా యన్నారు. టీడీపీ హయాంలో మహిళా సంక్షేమానికి పెద్దపీట వేశారని వచ్చే ఎన్నికల్లో టీడీపీ గెలుపుకు మహిళలు కృషి చేయాలన్నారు. చంద్రబాబు మహానాడు వేదికగా ప్రవేశ పెట్టిన సూపర్ సిక్స్ పథకాలు



పేదల ఆదాయం రెట్టింపు చేయడం కాకుండా పేదలను సంపన్నులను చేస్తుందని డివిజన్ అధ్యక్షులు రావూరి సత్యానారాయణ అన్నారు. వైసీపీ నాలుగేళ్ల పాలనలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు రక్షణ లేకుండా పోయిందని, ప్రశ్నించిన వారిపై దాడులకు తెగబడుతూ రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని క్లస్టర్ ఇన్ ఛార్జ్ బూర కనకరావు వ్యాఖ్యానించారు. మహానాడు వేదికగా ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను ప్రతి ఇంటికి తీసుకు వెళ్లడమే లక్ష్యంగా పనిచేస్తామని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నగరాల సాధికార సమితి కన్వీనర్ మారుపిళ్ల తిరుమలేష్ వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళలకు రక్షణగా చంద్రన్న

- జగన్ పాలనలో మహిళలకు రక్షణ లేదు
- గంజాయి లాంటి మత్తు పదార్థాలతో యువత పెడదారి
- తూర్పులో ఉత్సాహంగా సాగుతున్న మహాశక్తి ప్రచారం
- తెలుగు మహిళా విభాగం పార్లమెంటు అధ్యక్షురాలు చెన్నుపాటి ఉషారాణి



**విజయవాడ తూర్పు (చైతన్యరథం):** తెలుగుదేశం పార్టీ అధికారం లోకి వచ్చిన తర్వాత చంద్రబాబు నాయుడు అమలు చేయనున్న మహాశక్తి పథకం ద్వారా మహిళల జీవితాల్లో మార్పులు వస్తాయని, మహిళలకు చంద్రన్న రక్షణగా ఉంటారని హామీ ఇచ్చినట్లేనని తెలుగు మహిళా విభాగం పార్లమెంట్ అధ్యక్షురాలు చెన్నుపాటి ఉషారాణి చెప్పారు. ఎమ్మెల్యే గద్దె రామమోహన్ ఆదేశానుసారం తూర్పు నియోజకవర్గ పరిధిలోని 19వ డివిజన్ పకీరు గూడెంలో గురువారం భవిష్యత్తుకు గ్యారంటీ పేరుతో ప్రకటించిన టీడీపీ మ్యానిఫెస్టోలోని మహాశక్తి పథకం గురించి తెలుగు మహిళా విభాగం సభ్యులు ప్రచార వాహనం ద్వారా ప్రతి ఇంటికి వెళ్ళి కరప్రత్రాలు అందిస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ సంద ర్భంగా చెన్ను పాటి ఉషారాణి మాట్లాడుతూ.. వైఎస్. జగన్మోహన్రెడ్డి పాలనలో రాష్ట్రంలోని మహిళలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. గంజాయి వంటి మత్తు పదార్థాలు రాష్ట్రంలో విచ్చలవిడిగా లభిస్తున్నాయని చెప్పారు. బడిలో ఉండే విద్యార్థుల జేబుల్లో సైతం గంజాయి ప్యాకెట్లు లభిస్తున్నాయని చెప్పారు. నగరంలోని ప్రతి ప్రాంతంలో గంజాయి విచ్చలవిడిగా అమ్మకాలు జరుగుతున్నాయని, దీనివల్ల స్థానికంగా యువకులు, స్థానికులకు మధ్య వివాదాలు జరుగుతు న్నాయన్నారు. జగన్మోహన్రెడ్డి పాలనలో ఉద్యోగాలు లేకపోవడం గంజాయి ఎక్కడపడితే అక్కడ లభిస్తుండటంతో యువత గంజాయికి అలవాటు పడి మహిళలపై దాడులకు పాల్పడుతున్నారని చెప్పారు. మహిళలకు రక్షణగా ఒక అన్న మాదిరిగా చంద్రబాబు నాయుడు నిలుస్తాడని చెప్పారు. మహిళల సంక్షేమం జరగాలన్నా చంద్రబాబు నాయుడు మళ్ళీ ముఖ్యమంత్రి కావాలని చెప్పారు. నందమూరి తారక రామారావు హయాం నుంచి మహిళలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్న ఏకైక పార్టీ తెలుగుదేశమని చెప్పారు. చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయిన తర్వాత సంవత్సరానికి మహిళలకు మూడు గ్యాస్ సిలెండర్లు ఉచితంగా అందచేస్తారని చెప్పారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన తర్వాత మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో జిల్లా పరిధిలో ఉచితంగా ప్రయాణించే సదుపాయం కూడా కల్పిస్తారని తెలియజేశారు. వచ్చే ఎన్నికల్లో మహిళలంతా కలిసి తెలుగుదేశం పార్టీకి ఓట్లు వేసి చంద్రబాబునాయుడిని ముఖ్యమంత్రి ని చేసుకుని వైఎస్సార్సీపీ దుర్మార్గపు పాలన నుంచి రాష్ట్రాన్ని కాపాడుకుందామన్నారు. మహాశక్తి పథకం వివరాలతో కూడిన కరపత్రాలను ఇంటింటికి వెళ్ళి తెలుగు మహిళా విభాగం సభ్యులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నామాల జ్యోతి, కె. కామాక్షి, సుగసాని రత్నశ్రీ, షేక్. షకీలా, మోటపర్తి వరలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## మినిమేనిఫేస్టోలోని పథకాలను ఇంటింటికి వివరిస్తున్న పొత్తూరి రామరాజు



**నరసాపురం (చైతన్యరథం) :** చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన మిని మేనిఫెస్టోని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని నరసాపురం టీడీపీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు ఇంటింటింకి తిరుగుతూ పథకాలను వివరించారు. నరసాపురం మండలంలోని చిట్టవరం గ్రామంలో మహాశక్తి కార్యక్రమాన్ని ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ మహిళా నాయకులతో కలసి ఇంటింటికి తిరుగుతూ టీడీపీ మహిళలకు ఇస్తున్న పథకాల గురించి వివరించారు. తల్లికి వందనం పేరుతో మీ ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుకుంటుంటే వారందరికీ ఒక్కొక్క రికి 15 వేల రూపాయలు చొప్పున ఇవ్వడం జరుగుతుందని ఆడబిడ్డ నిధి నుంచి 18 ఏళ్ల నిండిన ప్రతి స్త్రీకి నెలకు 1500 రూపాయలు వస్తాయని దీపం పేరుతో ప్రతి ఇంటికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు ఇస్తారని మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఉంటుందని వివరించారు. ఈ కార్యక్ర మంలో నర్సాపురం మండలం అధ్యక్షుడు వాతాడ ఉమామహేశ్వరరావు , ప్రధాన కార్యదర్శి అందే రామకృష్ణ, నర్సాపురం పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు సిరిగినీడి రాజ్యలక్ష్మి, మండలం మహిళా అధ్యక్షురాలు నేదునూరి సావిత్రి, తదితరులు పాల్గొన్నారు.

## మదనపల్లిలో మిషన్ రాయలసీమ కరపత్రాల పంపిణీ

- పాల్గొన్న తెలుగు యవత అధ్యక్షులు నాదెండ్ల అరుణ్ తేజ



**మదనపల్లి (చైతన్యరథం):** మిషన్ రాయలసీమ డిక్లరేషన్ కరపత్రాల విస్తృత ప్రచారంలో మదనపల్లి నియోజకవర్గం తెలుగుయువత అధ్యక్షులు నాదెండ్ల అరుణ్ తేజ పాల్గొన్నారు. పట్టణం గాంధీ రోడ్ నందు నారా లోకేష్ యువగళం పాదయాత్రలో రాయలసీమకు తెలుగుదేశం పార్టీ అధికారం లోకి రాగానే చేయబోయే అంశాలను పొందుపరిచిన మిషన్ రాయలసీమ డిక్లరేషన్ పత్రాలు చిరువ్యాపార సంస్థలలో పని చేస్తున్న ప్రజలకి ఇచ్చి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మదనపల్లి నియోజకవర్గ తెలుగుయువత అధ్యక్షులు నాదెండ్ల అరుణ్ తేజ , తెలుగు యువత ప్రధానకార్యదర్శి షేక్ బావజన్ తెలుగు యువత నాయ కులు ప్రణయ్ రాయల్, శివకృష్ణ , సాయి, సందీప్, పవన్ ,లోకేష్ ,ఆనంద్ పాల్గొన్నారు.

## మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటిగ్రేటెడ్ శిక్షణా కార్యక్రమం



**వేంపల్లి (చైతన్యరథం):** తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు నియోజకవర్గ ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో వేంపల్లి, వేముల, చక్రాయపేట మండలాలకు వేంపల్లి పరిధిలోని ఎస్ఎస్ఆర్ కల్యాణ మండపంలో సమగ్ర సమాచార శిక్షణా కార్యక్ర మం నిర్వహించగా ఈ కార్యక్రమా నికి క్లస్టర్,బూత్ మరియు మండల కన్వీనర్లు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమానికి ట్రైనర్ హర్ష వర్ధన్ ఈ కార్యక్రమానికి సంబంధించి మాట్లాడు తూ.. బూతు కన్వీనర్లు దొంగ ఓట్లను కనిగొని వాటిని తొలగించె కార్యక్రమం ఎలా చేయాలి.

కొత్త ఓట్లను ఎక్కించడం లాంటి విషయాలపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు ముఖ్యులు పాల్గొన్నారు.

# దొంగ ఓట్లతో ఎమ్మెల్యేగా గెలిచిన వ్యక్తి ప్రకాష్‌రెడ్డి

- మరోసారి అలాంటి తప్పిదం జరగ కూడదు.. ప్రతి ఓటుపై నిఘా ఉండాలి
- బీఎల్‌ఏలు నేటి నుంచి డోర్ టూ డోర్ వెళ్లాలి
- రాప్తాడు టీడీపీ శ్రేణులకు మాజీ మంత్రి పరిటాల సునీత దిశానిర్దేశం




**రాప్తాడు (చైతన్యరథం):** గత ఎన్నికల్లో రాప్తాడు నియోజకవర్గంలో 36వేల దొంగ ఓట్లు ఎక్కించి.. ఆ ఓట్లతో ఎమ్మెల్యేగా గెలిచిన వ్యక్తి ప్రకాష్ రెడ్డి అని మాజీ మంత్రి పరిటాల సునీత విమర్శలు చేశారు. ఇప్పుడు కూడా నకిలీ ఓట్లు చేర్పించి.. మరోసారి గెలవాలని చూస్తున్నారని.. ఈసారి దీనిని కచ్చితంగా అడ్డుకుంటామని ఆమె అన్నారు. రాప్తాడు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఇవాళ ఇంటిగ్రేటెడ్ శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి క్లస్టర్, యూనిట్ ఇంచార్జీలు, బిఎల్‌ఏలు, నాయకులు పెద్దఎత్తున హాజర్యయారు. ముఖ్యంగా ఈ కార్యక్రమంలో ఆర్టీఎస్, మన టిడిపి యాప్, టెలిగ్రాం బాట్, ఓటర్ వెరిఫికేషన్ నందు క్లస్టర్, యూనిట్, బి.ఎల్.ఏ లకు ట్రైనర్లు బండారు మనోహర్ నాయుడు, వెంకట రమణ గార్లు సంపూర్ణ శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పరిటాల సునీత మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలని ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి చూస్తున్నారని అన్నారు. ఇందుకోసం దొంగ ఓట్లు విచ్చలవిడిగి చేర్పించేలా అధికారులపై ఒత్తిడి తెస్తున్నారన్నారు. దీనిని అడ్డుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. గత ఎన్నికల్లో శ్రీరామ్ బరిలో ఉన్న నేపథ్యంలో కచ్చితంగా మనదే విజయం అని కొందరు అతి విశ్వాసంతోనే ఉన్నారన్నారు. దానిని అసరాగా చేసుకుని ప్రకాష్ రెడ్డి దొంగ ఓట్లతో గెలిచారన్నారు. ఆ రోజు మనం డోర్ టూ డోర్ తిరిగి నకిలీ ఓట్లు ఏరివేసి ఉంటే ఈ రోజు పరిస్థితి ఇలా ఉండేది కాదన్నారు. కనీసం ఈసారైనా నాయకులంతా మేల్కొని బూత్ లెవర్ ఏజెంట్ల ద్వారా డోర్ టూ డోర్ సర్వే చేయాలని సూచించారు. రేపటి నుంచి ప్రభుత్వంలో బీఎల్‌ఓల ద్వారా వెరిఫికేషన్ చేస్తున్నారని.. దీనిపై అప్రమత్తంగా ఉండాలని సునీత సూచించారు. ఇప్పటికే ఏ డోర్ నెంబర్ లో ఎంతమంది ఉన్నారు. అందులో ఎవరైనా చనిపోయారా.. లేక వలస వెళ్లారా.. లేక కొత్తగా ఎవరైనా వచ్చారా అన్న వివారాలు మన దగ్గర ఉన్నాయన్నారు. వీటిన్నింటికి సంబంధించి పూర్తి మెటీరీయల్ మీకు అందజేస్తామని... దాని ద్వారా మీరు వెరిఫికేషన్ చేయాలన్నారు. ఎక్కడ ఏ పొరు బాటు కనిపించినా వెంటనే బీఎల్‌ఓల దృష్టికి తీసుకెళ్లాలని.. వారు వినకపోతే పై స్థాయి అధికారుల వద్దకు వెళ్లాలన్నారు. అవసరమైతే నేను కూడా మీ వెంట వస్తానని చెప్పారు. గతంలో లాగా అతి విశ్వాసం వద్దని.. ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డిపై వ్యతిరేకత ఉంది కదా మనం గెలుస్తామనే భావన వద్దన్నారు. పూర్తిగా అప్రమత్తంగా ఉంటూ నెల రోజుల పాటు ఈకార్యక్రమం చేపట్టాలన్నారు. ఇప్పుడు పార్టీ కోసం కష్టపడిన వారిని కచ్చితంగా గుర్తుంచుకుంటామని..వారికి భవిష్యత్ లో సముచిత స్థానం కల్పిస్తామని సునీత హామీ ఇచ్చారు.

# నారా లోకేష సహకారంతో మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లు పంపిణీ

- స్త్రీ శక్తి సంక్షేమం పేరుతో మహిలకు ఉచితంగా శిక్షణ, కుట్టు మిషన్లు
- 18 బ్యాచ్‌లలో ఇప్పటివరకు 720 మంది మహిళలకు పంపిణీ



**మంగళగిరి (చైతన్యరథం):** టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ అమలు చేస్తున్న స్త్రీ శక్తి ద్వారా నియోజకవర్గంలోని మహిళల స్వయం ఉపాధికి ఊతం ఏర్పడుతుందని నియోజకవర్గ టీడీపీ మహిళ అధ్యక్షురాలు ఆరుద్ర భూలక్ష్మి అన్నారు. స్త్రీ శక్తిలో భాగంగా 18వ బ్యాచ్‌లో మంగళగిరి పట్టణం, మండలానికి చెందిన 45 మంది మహిళలు 60 రోజులపాటు శిక్షణ పూర్తిచేసుకున్నారు. వీరికి మంగళగిరి టీడీపీ కార్యాలయం డాక్టర్ ఎమ్మెస్సెస్ భవన్‌లో గురువారం సర్టిఫికెట్లు, ఉచితంగా కుట్టుమిషన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆరుద్ర భూలక్ష్మి మాట్లాడుతూ 18 బ్యాచ్‌లు ద్వారా ఇప్పటివరకు 720 మంది మహిళలకు శిక్షణ ఇచ్చి, జీవనోపాధి నిమిత్తం కుట్టు మిషన్లను నారా లోకేశ్ ఆర్థిక సహకారంతో ఉచితంగా అందజేసినట్లు చెప్పారు. స్వయం ఉపాధి శిక్షణల ద్వారా ప్రతి మహిళ నైపుణ్యాన్ని సంపాదించడంతో పాటు తన కుటుంబానికి ఆర్థిక బలాన్ని చేకూర్చుతారని పేర్కొన్నారు. మహిళలు ఆర్థికంగా స్థిరపడితేనే ఆ కుటుంబం అన్ని విధాలుగా ప్రగతి సాధిస్తుందన్న ఆలోచనతో భవిష్యత్తుకు గ్యారెంటీ మేనిఫెస్టోకు రూపకల్పన జరిగిందన్నారు. టీడీపీ అధికారంలోకి వస్తూనే 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకు 'ఆడబిడ్డ నిధి' కింద నెలకు రూ.1500లు, దీపం పథకం కింద ఏడాదికి మూడు వంట గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇవ్వడంతో పాటు 'తల్లికి వందనం' పథకం కింద ఇంట్లో చదువుకునే పిల్లలు ఎంతమంది ఉంటే అంతమందికీ ఒక్కొక్కరికి ఏడాదికి రూ.15000, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం వంటి సౌకర్యాలను కల్పించడం జరుగుతుందన్నారు. రైతులకు ఏటా రూ. 20 వేలు ఆర్థిక సాయం, రాష్ట్రంలోని ఖాళీగా ఉన్న 20 లక్షల ఉద్యోగాలను భర్తీ చేయడం, నిరుద్యోగులకు నెలకు రూ. 3వేలు ఆర్థిక సాయం అందజేస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో తమ్మిశెట్టి జానకీదేవి, ఆకుల జయసత్య, మంచికలపూడి వైష్ణవి, ఊట్ల దుర్గామల్లేశ్వరి, దివి లక్ష్మి, చిలకలపూడి అప్పలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటిగ్రేటెడ్ శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న గుండుమల తిప్పేస్వామి



**మడకశిర (చైతన్యరథం):** అమరాపురం మండల కేంద్రం మాజీ జడ్పీటీసీ నరసింహా మూర్తి ఇంటి ఆవరణలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అదేశాల మేరకు మడకశిర నియోజకవర్గ ఇన్చార్జ్ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో అమరాపురం మండల క్లస్టర్ ఇంచార్జ్‌లకు, యూనిట్ ఇంచార్జ్ లకు, బూత్ ఇన్చార్జిలకు ప్రత్యేకంగా "ఇంటిగ్రేటెడ్ శిక్షణ కార్యక్రమం" నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్టీఎస్ (రియల్ టైం స్ట్రాటజీ), ఓటర్ వెరిఫికేషన్, ఐ టీ డి పి,టెలిగ్రామ్ బాట్ మరియు టెక్నాలజీని ప్రతీ ఒక్క కార్యకర్త ఉపయోగించుకోవలని నియోజకవర్గ కోఆర్డినేటర్లు, రామకృష్ణ, శివకుమార్, కాంతరాజు, ప్రత్యేకంగా వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గణేష్, మాజీ ఎంపీపీ కృష్ణమూర్తి, మాజీ కన్వీనర్ శివరుద్రప్ప, శివన్న, క్లస్టర్ ఇంచార్జ్ కృష్ణమూర్తి, రవికుమార్, ప్రధాన కార్యదర్శి జయరామప్ప, మైనారిటీ నాయకుడు దాదు, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు జయకుమార్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



పార్వతీపురం నియోజకవర్గం, మండలం, మున్సిపాలిటీలో ఉన్న క్లస్టర్ ఇన్చార్జులు, యూనిట్ ఇన్చార్జులు, బూత్ ఇన్చార్జిలతో ఇంటిగ్రేటెడ్ శిక్షణా కార్యక్రమం పార్వతీపురం మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ ఇన్చార్జి బొబ్బిలి చిరంజీవులు,మాజీ శాసన మండలి సభ్యులు ద్వారపురెడ్డి జగదీష్, మాజీ మున్సిపాలిటీ చైర్ పర్సన్ ద్వారపురెడ్డి శ్రీదేవి అరకు పార్లమెంట్ ఉపాధ్యక్షులు గొట్టాపు వెంకట నాయుడు నిర్వహించారు.

చైతన్యరథం

# అధ్వానంగా రోడ్లు.. అడుగుకో గుంత..!

- ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రోడ్లు అధ్వానం మారడంతో అవస్థలు
- వాహనాలు గుంతల్లో పడి వళ్లీలు కొడుతున్నాయి
- రోడ్లను పరిశీలించిన దేవినేని ఉమా



**జి.కొండూరు (చైతన్యరథం):** రోడ్లు చాలా అధ్వానంగా మారడంతో తరచూ వాహనదారులు, పాదచారులు ప్రమాదాలకు గురవుతున్నారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం వారు జి.కొండూరు మండలంలోని గడ్డమణుగు-సి.హెచ్ మాధవరం మార్గమధ్యంలో ధ్వంసమైన రోడ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మండలంలోని పలు గ్రామాలకు వెళ్లే రోడ్లు అధ్వానంగా మారాయి. ఇటీవల కురుస్తున్న వర్షాలకు రోడ్లపై ఏర్పడిన గోతుల్లో నీరుచేరడంతో పాదచారులు, వాహనదారులకు ఇబ్బందిపడుతున్నారన్నారు. స్కూళ్లకు వెళ్లే బస్సులు ఈ మార్గంలో వెళ్లడంతో పిల్లలు చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. రోడ్లు గోతుల మయం కావడంతో దీనదిపడిన తర్వాత ఈ మార్గంలో రాకపోకలు సాగించే వారు గోతుల్లో వాహనాల పల్టీలు కొడుతున్నాయన్నారు. అతి కష్టం మీద రాకపోకలు సాగించాల్సి వస్తోందని వాపోయారు. చినుకుపడితే చెరువును తలపిస్తున్నాయని, నిత్యం వందలాది మంది ప్రయాణికులతో పాటు పలు మండలానికి వచ్చేవారు ఈ మార్గం గుండానే రాకపోకలు సాగిస్తున్నారన్నారు. రోడ్లువేస్తున్నామని ప్రగల్భాలే తప్ప ఆచరణలో పనులు తూచ్చకుని జగన్ సర్కార్ పై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఈ కార్యక్రమంలో ఆయనవెంట నియోజకవర్గ పరిశీలకులు యం. ధారు నాయక్, పార్టీ నేతలు సూతక్కి రాజా, కొత్తపల్లి ప్రవీణ్, గరికపాటి శివ నాగేశ్వరరావు, శ్రీనివాసరావు తదితరులున్నారు.

## రాష్ట్రంలో దుష్టపాలన అంతం కావాలి

- మహిళలపై జరుగుతున్న అరాచకాలకు నిరసనగా బడేటి చంటి ఆధ్వర్యంలో తెలుగు మహిళల భారీ ర్యాలీ



**ఏలూరు (చైతన్యరథం):** రాష్ట్రంలో జరుగుతున్న దుష్ట పాలన అంతం కావాలని తెలుగుదేశం పార్టీ ఏలూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ బడేటి చంటి ఆధ్వర్యంలో ఏలూరు తెలుగు మహిళలు ఆధ్వర్యంలో ఏలూరు నగరంలో భారీ ర్యాలీ ప్రదర్శన నిర్వహించారు. రాష్ట్రంలో జరుగుతున్న అరాచక పాలనపై తెలుగు మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని, మహిళలపై హత్యలు, అత్యాచారాలు జరుగుతున్నా ప్రభుత్వం నిద్రపోతుందని తెలుగు మహిళలు ధ్వజమెత్తారు. వసంతమహల్ సెంటర్లోని కనకదుర్గమ్మకు పూజలు చేసి ప్రారంభించిన ప్రదర్శన పాత బస్టాండ్ సెంటర్ వరకు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన తెలియ చేస్తూ పాద యాత్ర చేయడం జరిగింది. ఈ కార్యక్రమం ఏలూరు నగర టీడీపీ తెలుగు మహిళ అధ్యక్షురాలు తవ్వా అరుణకుమారి, కార్యదర్శి పిల్లారిశెట్టి సంధ్య ఆధ్వర్యంలో జరిగింది. అనంతరం జిల్లా పార్టీ ఆఫీస్‌లో జిల్లా తెలుగు మహిళల ఆధ్వర్యంలో నిరసన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు మహిళ జిల్లా అధ్యక్షురాలు చింతల వెంకటరమణ, జిల్లా అధికార ప్రతినిధి కడియాల విజయలక్ష్మి, నగర అధ్యక్షులు తవ్వా అరుణకుమారి, కార్యదర్శి పిల్లారిశెట్టి సంధ్య తదితరులు మాట్లాడుతూ స్వర్గీయ ఎన్టీ రామారావు మహిళల సంక్షేమానికి పెద్దపీట వేశారని, చంద్రబాబు నాయుడు మహిళల ఆర్థిక, సామాజికంగా ప్రగతి సాధించేందుకు బాటలు వేశారన్నారు. ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి రాక్షస పాలన కొనసాగి స్తున్నారన్నారు. రాష్ట్రంలో ఏ రోజు చూసినా మహిళలపై అత్యాచారాలు హత్యలు అరాచకాలు జరుగుతున్న నిందితులకు ఏలు వంటి శిక్ష పడటం లేదని, బాధితులే శిక్ష అనుభవిస్తున్నారని ఆవేద న వ్యక్తం చేశారు. ఈ పాలన అంతం అయ్యేవరకు పోరాడు తామని హెచ్చరించారు.

## ప్రభుత్వ గుత్తేదార్లు డబ్బులకు ఆశపడి
## నాణ్యత లేని రోడ్ల నిర్మాణం

- మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి



**కొత్తవలస (చైతన్యరథం):** వైఎస్సార్సీపీ ప్రభుత్వ నాలుగేళ్ల పాలనలో రాష్ట్రంలో ఎక్కడ చూసినా నాణ్యత లేని ప్రభుత్వ గుత్తేదార్లు డబ్బులకు ఆశపడి రోడ్ల నిర్మాణంలో నాణ్యత లోపించిందని మాజీ ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి ఆగ్రహం వ్యక్తం చేశారు. శృంగవరపుకోట నియోజకవర్గంలో రోడ్ల గుంతలను నిరసిస్తూ కొత్తవలస జంక్షన్ మెయిన్ నుంచి విజయనగరం వెళ్ళే రోడ్డు వైపు అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో ర్యాలీగా వెళ్లి ధర్నా, అఖిలపక్ష పార్టీలతో కలిపి నిరసన కార్యక్రమంలో శృంగవరపు కోట నియోజకవర్గ ఇంచార్జ్ కోళ్ల లలిత కుమారి పాల్గొన్నారు. శృంగవరపుకోట నియోజకవర్గంలో అక్కడక్కడ చిన్న చిన్న తేలికపాటి వర్షాలకే రోడ్లు అన్నీ అస్తవ్యస్తంగా తయారయ్యాయని, దీనివలన రోడ్లన్నీ పెద్ద పెద్ద గుంతలు పడి నీళ్లతో నిండి పోయాయి. దీనితో ఆయా మార్గాల్లో ప్రయాణించే వాహనదారులు ప్రమాదాలకు గురవుతూ చాలా ఇక్కట్లు పడుతున్నారని ఆమె అన్నారు. దీనిని సంబంధిత ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడం చాలా దారుణమని ఆమె తెలిపారు.

## మహిళల ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటే భవిష్యత్తు గ్యారంటీ మహాశక్తి : కొండబాబు

**కాకినాడ (చైతన్యరథం):** మహిళల ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు అందించి మహిళా ఆర్థిక అభివృద్ధిని పెంపొందించడమే తెలుగుదేశం పార్టీ అమలు చేయబోవు భవిష్యత్తు గ్యారంటీ మహాశక్తి సంక్షేమ పథకాలని కాకినాడ సిటీ నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. టీడీపీ నిర్వహిస్తున్న భవిష్యత్తు



గ్యారెంటీ మహాశక్తి కార్యక్రమాన్ని గురువారం స్థానిక 34 వ డివిజన్ కనకదుర్గమ్మ ఆలయం సంత చెరువు సెంటర్ నుండి ప్రారంభించి మహిళా నాయకులతో కలిసి ఇంటింటికి తిరుగుతూ టీడీపీ మహిళలకు అందించబోయే మహాశక్తి సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ డివిజన్ నందు పర్యటించారు. ముందుగా కనకదుర్గమ్మ ఆలయంలో పూజా కార్యక్రమాలు నిర్వహించి అనంతరం మహాశక్తి చైతన్య రథాన్ని కొండబాబు జెండా ఊపి ప్రారంభించారు.

# అవినీతి నిలయంగా మారిన సర్వేపల్లి : సోమిరెడ్డి

- ఒక్క బ్రాహ్మణ పంచాయతీలోనే పంటల బీమా సొమ్ము రూ 1.20 కోట్లు స్వాహా
- అసైన్డ్ భూముల విషయంలో నిబంధనలు పాటించని అధికారులు మూల్యం తప్పదు
- కరెంట్ బిల్లులు కట్టలేక కండలేరు లిఫ్ట్ ఇరిగేషన్‌కు మూలన పెట్టారు



**సర్వేపల్లి (చైతన్యరథం):** వైసీపీ పాలనలో సర్వేపల్లి నియోజకవర్గం అవినీతికి నిలయంగా మారిందని మాజీ మంత్రి ,టిడిపి జాతీయ పొలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. స్థానిక లోగోలు కృష్ణారెడ్డి కళ్యాణ మండపంలో సోమిరెడ్డి బూత్ కన్వీనర్లు, యూనిట్ ఇంచార్జ్ లు, క్లస్టర్ ఇంచార్జ్ లు, మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులతో సమావేశం నిర్వహించారు. విలేఖర్ల సమావేశంలో మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజలరంకి మండలం బ్రాహ్మణ వాక ఒక పంచాయతీలోనే 1. 20 కోట్ల పంట బీమా చెల్లింపుల సొమ్మును స్వాహా చేశారని దాని వెనక సూత్రధారులను పాత్రధారులు ఎవరో మంత్రి చెప్పాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. 60 కోట్లతో కండలేరు లిఫ్ట్ ఇరిగేషన్ ఏర్పాటు చేస్తే, ప్రస్తుత వైసిపి ప్రభుత్వం ఈ నాలుగేళ్లల్లో కరెంట్ బిల్లులు కూడా చెల్లించలేక మూలన పెట్టేశారని దుయ్యబట్టారు. మంత్రి కాకాణి చంద్రబాబు- కరువు కవల పిల్లలు అంటున్నారని అలా అయితే జగన్ - కరోనా , జగన్ - అప్పులు- జగన్, అవినీతి జగన్, జగన్ - క్రైం కవల పిల్లలని ఆయన ఎద్దేవా చేశారు. కనుపూరు చెరువు కింద 42 శాతం పంటలేశారని ఎగ్రికల్చర్ ఇంజనీర్లు అబద్ధాలు చెబుతున్నారు. మంత్రి కాకాణిని నమ్ముకొని ఇప్పటికే పొదలకూరు పూర్వపు తహసీల్దార్ స్వాతి సస్పెండ్ అయ్యారని, ఆమె పై ఏసీబీ, రెవెన్యూ విచారణలు జరుగుతున్నా యన్నారు. అధికారులు చేతులు కాల్చుకోవద్దని హెచ్చరించారు. రామదాసు కండ్రిక, ఉదగాలి సర్వేపల్లిలో మట్టి మాఫియా చెలరేగిపో తుందన్నారు. సర్వేపల్లి లో ఎన్ఆర్ఈజీఎస్ పనుల్లో అధికార పార్టీ నాయకులు ఇష్టం వచ్చినట్లు దోచుకుంటున్నారని , తమ పార్టీ నాయ కులకు మాత్రం అధికారులు సమాచార హక్కు చట్టం ద్వారా కూడా కనీసం సమాచారం కూడా ఇవ్వలేదని వాపోయారు. రైతులకు మేలు చేస్తారని మంత్రి కాకాణికి వ్యవసాయ శాఖ అప్పగిస్తే మట్టి, ఇసుక, మద్యం, రియల్ఎస్టేట్ వ్యాపారాల నుంచి వేల కోట్లు దోచుకుంటున్నా రన్నారు. తన వ్యవసాయ శాఖకు అనుబంధమైన ఆగ్రోస్ కార్పొరేషన్ చైర్మన్ స్వయంగా నాసిరకం పనిముట్లు పంపిణీ చేస్తున్నట్లు సీఎంకు ఫిర్యాదు చేశారన్నారు. మెగా వాటర్ ప్లాంటు, రేగడిపూడి బండిపల్లి నాలుగురు తమ స్వార్థం కోసం ఆపేశారు. సర్వేపల్లి లో జరిగే అవినీతి కుంభకోణాల చిట్టాను రాస్తున్నామని ఏ ఒక్క అవినీతి అధికారిని వదిలే ప్రసక్తే లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రైతు సంఘం నాయకులు రావూరి రాధాకృష్ణ మనాయుడు, పోడూరు పెంచల భాస్కర్ రెడ్డి, పొదల కూరు,తోటపల్లి గూడూరు మండల అధ్యక్షులు తలచీరు మస్తాన్ బాబు, సురేష్ రెడ్డి, బొమ్మలూరు మల్లికార్జున్ నాయుడు, లోగోలు భాస్కర్ రెడ్డి,సుధాకర్ రెడ్డి, ఆరాల సుగుణమ్మ, కృష్ణ యాదవ్, సురేష్,రాజశేఖర్ రెడ్డి బూత్ కన్వీనర్లు, యూనిట్ ఇంచార్జ్ లు, క్లస్టర్ ఇంచార్జ్ లు, మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# వైసీపీ పాలనలో మహిళలకు భద్రత కరువు

- మహిళలపై పెరిగిన అత్యాచారాలు, దాడులు
- న్యాయం జరిగేంత వరకు పోరాటం
- మాజీ ఎమ్మెల్యే జీవి ఆంజనేయులు ఆధ్వర్యంలో తెలుగు మహిళల నిరసన



**పల్నాడు (చైతన్యరథం):** వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో మహిళలకు భద్రత రోజు రోజుకు కరువైపో తుందని, అత్యాచారాలు, దాడులు పెరిగిపో యాయని తెలుగు మహిళ నాయకులు అన్నారు. రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీవి ఆంజనేయులు సూచనల మేరకు వినుకొండ నియోజకవర్గం తెలుగు మహిళా ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. తొలిత స్థానిక ఎన్ఎస్పీ కాలనీలోని లలితా అమ్మవారి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మహిళలు నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా టీడీపీ మహిళా ఉపాధ్యక్షురాలు మస్తాం అరిలక్ష్మి మరియు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ మహిళా అధ్యక్షురాలు ముప్పిడి గౌరమ్మ మరియు జిల్లా కార్యదర్శి వాంకుడావత్తు మంగాబాయి మాట్లాడుతూ.. మహిళాభ్యున్నతికి కృషి చేసిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని నాడు టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే అన్న ఎన్టీఆర్ మహిళలకు ఆస్తిలో సమాన వాటా వంటి సంచలనాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారని అన్నారు. చంద్రబాబు నాయుడు హయాంలో 0 వడ్డీ రుణాలు స్వయం సహాయక బృందాలకు ఆర్థిక తోడ్పాటు ద్వారా సంఘాల వంటి విప్లవాత్మకమైన మార్పులు తెచ్చి మహిళాభివృద్ధికి తోడ్పాటు అందించడం జరిగింద న్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన నాలుగేళ్ల పాలనలో మహిళలపై దాడులు, అత్యాచారాలు, అఘాయి త్యాలు పెరిగిపోయాయి అన్నారు. రాష్ట్రంలో ప్రతీ ఎనిమిది గంటలకు ఒక మహిళ హత్యాచారానికి గురి అవుతుందని, రోజుకు యాభై మంది మహిళల పై లైంగిక దాడులు జరుగుతున్నాయని, మైనరు బాలికల రేప్ లలో దేశంలో రెండవ స్థానంలో ఆంధ్రప్రదేశ్ ఉందని, వైస్సార్సీపీ పాలనలో మిస్సింగ్ కేసులలో సుమారు లక్ష మంది మహిళలే ఉన్నారని, ప్రశ్నిస్తున్న మహిళల పై తప్పుడు కేసులు పెడుతూ వారి పై సోషల్ మీడియా వేదికగా అసభ్యకరంగా పోస్టులు పెడుతూ మానసికంగా హింసిస్తున్నారని అన్నారు. వైస్సార్సీపీ ప్రభుత్వ పాలనలో మహిళలు బయటకు రావడానికి భయభ్రాంతులకు గురి అవుతున్నారని, దిశా చట్టం పేరుతో మహిళలను మోసం చేసిన ప్రభుత్వం వైస్సార్సీపీ ప్రభుత్వం అన్నారు.రాబోయే రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా మహిళలే ఈ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో 8వ వార్డు కౌన్సిలర్ ,పోటూరి అంజలి,టీడీపీ మహిళా లు చెవుల సుబ్బులు, ఈశ్వరమ్మ రాఘవ, శివ పార్వతి,ఇంకా పట్టణ పార్టీ అధ్యక్షుడు పఠాన్ అయూబ్‌ఖాన్, పి.వి సురేష్ బాబు, అక్బర్ బాషా ,ఇమ్రాన్, అన్వర్ అలీ, శివశక్తి మేనేజర్ జీవి రమణారావు, పాల్గొన్నారు.



తుని నియోజకవర్గం లోగం 8వ వార్డులో 'మీ ఇంటికి మీ దివ్య' కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి తుని నియోజకవర్గం టీడీపీ ఇంచార్జ్ యనమల దివ్య సీనియర్ నాయకులు యనమల కృష్ణుడు హాజరయ్యారు.ముందుగా మహిళలు హారతులతో ఘన స్వాగతం పలికారు.

జాతీయం

చైతన్యరథం

# మణిపూర్‌లో దుశ్శాసన పర్వం..

## - సుప్రీంకోర్టు, ప్రధానమంత్రి సీరియస్ -



**మణిపూర్ :** రెండు నెలలకు పైగా అశాంతితో రగిలిపోతున్న మణిపూర్ రాష్ట్రంలో ఒక వర్గానికి చెందిన ఇద్దరు మహిళలను వివస్త్రలను చేసి వ్యతిరేక వర్గంవారు ఊరేగించిన దారుణంపై భారత సర్వోన్నత న్యాయస్థానం మరియు ప్రధానమంత్రి గురువారం తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. రెండు నెలల క్రితం జరిగిన ఈ సంఘటన వీడియో బుధవారంనాడు సోషల్ మీడియాలో బయటకు పొక్కింది. భారతావని సిగ్గుతో తల దించుకునేలా చేసిన ఈ అమానవీయ ఘటనపై దేశ వ్యాప్తంగా ఆగ్రహం రగులుతోంది. ఈ వీడియో బయటికి రావటంతో సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం దాన్ని గురువారం సుమోటోగా తీసుకొని తీవ్రమైన వ్యాఖ్యలు చేసింది. ఈ దారుణం రాజ్యాంగ ఉల్లంఘన కిందకు వస్తుందని ఈ ఘటనపై మణిపూర్ ప్రభుత్వం ఏం చర్యలు తీసుకుందో తమకు వెంటనే తెలియజేయాలని అల్టిమేటం ఇచ్చింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగు చర్యలు తీసుకోకుంటే తామే తగు విధంగా వ్యవహరిస్తామని ఘాటుగా వ్యాఖ్యానిస్తూ.. హింసను కొనసాగించ టానికి మహిళలను ఆయుధాలుగా ఉపయోగించటం ఎట్టి పరిస్థితుల్లోను ఆమోదయోగ్యం కాదని ధర్మాసనం స్పష్టం చేసింది.

ప్రధానమంత్రి నరేంద్రమోడీ మణిపూర్ లో జరిగిన ఈ ఘటన యావత్ భారతదేశానికి సిగ్గుచేటని, ఈ దారుణానికి పాల్పడినవారిని తగిన విధంగా తప్పకుండా శిక్షించాలని అన్నారు. రాజస్థాన్, ఛత్తీస్ ఘడ్, మణిపూర్ ఎక్కడైనాగానీ మహిళల గౌరవమనేది రాజకీయాలకు అతీతమైన అంశమని..

ఈ ఘటనలో చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడతాయని హామీ ఇచ్చారు. రెండు నెలలకు పైగా మణిపూర్ లో జరుగుతున్న హింసాత్మక అల్లర్లపై ప్రధాని స్పందించటం ఇదే మొదటిసారి.

మణిపూర్‌లో ఒకవర్గంవారికి గిరిజనులుగా గుర్తింపునివ్వే విషయంపై రెండు వర్గాల మధ్య రెండు నెలలకు పైగా ఘర్షణలు జరుగుతున్నాయి. ఈ డిమాండ్ ను వ్యతిరేకిస్తున్న వర్గానికి చెందిన కొందరు గత మే నెలలో రెండో వర్గానికి చెందిన ఇద్దరు మహిళలను నగ్నంగా ఊరేగించటానికి సంబంధించిన వీడియో బుధవారం ట్విట్టర్ లో బహిరంగమైంది. హింసకు దారితీసే అట్టి వీడియోను వెల్లడించినందుకు ట్విట్టర్ యాజమాన్యంపై చర్యలు తీసుకునేలా కేంద్ర ప్రభుత్వం ఆలోచిస్తోంది.

దీర్ఘకాలంగా మణిపూర్ లో కొనసాగుతున్న హింసాత్మక అల్లర్లు, దానిపై ప్రధానమంత్రి నరేంద్రమోడీ మౌనం విషయాలపై పార్లమెంట్ వర్షాకాల సమావేశాల మొదటి రోజైన గురువారంనాడు ఉభయ సభల్లో ప్రతిపక్షాలు వాయిదా తీర్మానాలిచ్చి చర్చకు పట్టుబట్టడంతో ఎటువంటి చర్చలు జరగకుండా ఉభయ సభలు శుక్రవారానికి వాయిదా పడ్డాయి.

# పెట్రోల్ ధరలు ఏపీలోనే అధికం

- లోక్‌సభలో స్పష్టం చేసిన కేంద్రమంత్రి
- అమరావతినే రాజధానిగా పరిగణించిన కేంద్రం



**అమరావతి/ఢిల్లీ (చైతన్యరథం):** పెట్రోల్ ధరలు దేశంలో కంటే ఆంధ్రప్రదేశ్‌లోనే అధికంగా ఉన్నట్లు కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. డీజిల్ ధరల్లో ఏపీ రెండో స్థానంలో ఉందని పేర్కొంది. పెట్రోల్, డీజిల్, ఇతర పెట్రోలియం ఉత్పత్తులను దేశమంతా ఒకే ధరల విధానం ప్రవేశపెట్టే అవకాశం ఉందా? అని రాజస్థాన్‌కు చెందిన బీజేపీ ఎంపీ రాహుల్ కశ్వాన్ అడిగిన ప్రశ్నకు కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్‌సింగ్‌పురి లోక్‌సభకు ఇచ్చిన లిఖితపూర్వక సమాధానంలో వెల్లడించారు. దేశ వ్యాప్తంగా ఒకే రకమైన ధరల విధానం ఇప్పటివరకు లేదన్న ఆయన... రాష్ట్రాల్లో పన్నుల ఆధారంగా ధరలు ఉన్నట్లు తెలిపారు.

అమరావతినే రాజధానిగా పరిగణించిన కేంద్రం

జులై 18వరకు దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల రాజధాని నగరాలు, ముఖ్య పట్టణాల్లో ఉన్న పెట్రోల్, డీజిల్ ధరల వివరాలను వెల్లడించిన కేంద్రం.. ఏపీలో రిఫరెన్స్ సిటీగా అమరావతిని పేర్కొంటూ ధరలు నివేదించింది. అమరావతిలో లీటరు పెట్రోల్ ధర రూ. 111.87లు ఉండగా.. డీజిల్ ధర 99.61గా ఉన్నట్లు కేంద్రం స్పష్టం చేసింది. రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల వారీగా పెట్రోల్, డీజిల్ ధరలతో పాటు -2020 ఏప్రిల్ నుంచి ఇప్పటివరకు ఢిల్లీ నగరంలో పెరిగిన ధరల వివరాలతో వేర్వేరుగా పట్టికలు విడుదల చేసింది.

## 48 ఏళ్ల క్రితం కేసులో
## మహిళలను అరెస్టు చేసిన రాజస్థాన్ పోలీసులు



**రాజస్థాన్ :** పోలీసులు 48 ఏళ్ల క్రితం వంట చెరకు కోసం అడవిలో చెట్లు నరికిన మహిళలను తాజాగా అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచారు. భీల్వా రా, బూంది జిల్లాలకు చెందిన 12 మంది మహిళలు 1977లో కట్టెల కోసం అడవిలో చెట్లను నరకడం చూసిన ఓ అటవీశాఖ ఉద్యోగి అటవీహక్కుల చట్టం కింద పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆ మహిళలపై బూంది పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ విషయం ఆ మహిళలకు తెలియదు. ఆ తర్వాత పోలీసులు కూడా ఈ కేసును పూర్తిగా మరిచిపోయారు. పాత కేసులను పరిష్కరించడంలో భాగంగా ఇటీవల మళ్లీ బయటకు తీశారు.

భీల్వారా, బూంది జిల్లాల్లో ఉంటున్న ఏడుగురు మహిళలను అదుపులోకి తీసుకున్నారు. ముగ్గురు మహిళలు మరణించినట్లుగా గుర్తించారు.

మరో ఇద్దరి జాడ తెలియలేదు. ఈ హఠాత్పరిణామానికి విస్తుపోయిన మహిళలు కోర్టుకు హాజరయ్యారు. విచారణ చేపట్టిన న్యాయస్థానం మహిళల వయసును పరిగణనలోకి తీసుకొని జరిమానాతో సరిపెట్టి, కేసును కొట్టివేసింది.

## భారీ వర్షాలకు 15 మంది మృతి



**మహారాష్ట్ర :** రాయ్ గఢ్ జిల్లాలో కొండచరియలు విరిగి పడడంతో 15 మంది ప్రాణాలు కోల్పోయారు. మహారాష్ట్రలో అర్థరాత్రి కురిసిన వర్షానికి భారీ ప్రమాదం చోటు చేసుకుంది. అర్థరాత్రి ఇళ్లపై కొండ రాళ్లు పడడంతో నిద్రలోనే పలువురు ప్రాణాలు కోల్పోయారని అధికారులు చెప్పారు. ప్రమాదంలో మృతుల సంఖ్య ఇంకా పెరిగొచ్చని చెప్పారు. శిథిలాల కింద మరి కొంత మంది చిక్కుకుని ఉండవచ్చని అనుమానిస్తున్నారు. ప్రమాద విషయం తెలిసి ముఖ్యమంత్రి ఏక్ నాథ్ షిండే అక్కడికి చేరుకున్నారు. ఘటనా స్థలాన్ని పరిశీలించి, రెస్క్యూ పనుల్లో వేగం పెంచాలని అధికారులను ఆదేశించారు.

చైతన్యరథం

# అమెరికా మాజీ విదేశాంగ మంత్రితో చైనా అధినేత భేటీ



చైనా: చైనా అధినేత జీ జిన్‌పింగ్‌ను బీజింగ్‌లో అమెరికా విదేశాంగ శాఖ మాజీ కార్యదర్శి హెన్రీ కిస్సింజర్ గురువారం కలిశారు. జూలై 20న, ప్రెసిడెంట్ జీ జిన్‌పింగ్ యుఎస్ మాజీ విదేశాంగ కార్యదర్శి హెన్రీ కిస్సింజర్‌ని స్టేట్ అతిథి గృహంలో స్వాగతం పలికారు. మేము మా స్నేహబంధం ఎప్పటికీ మర్చిపోము. చైనా-అమెరికా బంధానికి, ఇరు దేశాల ప్రజల మధ్య స్నేహబంధం పెరగడానికి మీ సహకారాన్ని ఎప్పటికీ మర్చిపోమని చైనా అధ్యక్షుడు షీజిన్‌పింగ్ వ్యాఖ్యానించారు. దీనికి స్పందించిన కిసెంజర్ ఇరు దేశాల బంధం మానవజాతి అభివృద్ధికి కీలకమన్నారు. కమ్యూనికేషన్ ఛానెల్‌లను పునస్థాపించడానికి వాషింగ్టన్ చేస్తున్న ప్రయత్నాల్లో భాగంగా, వాతావరణ మార్పులపై పోరాటంలో బీజింగ్‌తో సుదీర్ఘ చర్చల తర్వాత యుఎస్ అధ్యక్ష రాయబారి జాన్ కెర్రీ బుధవారం తన చైనా పర్యటనను ముగించారు. 1970లో వాషింగ్టన్, బీజింగ్ మధ్య సంబంధాలను సాధారణీకరించడంలో కిస్సింజర్ కీలకమైన రౌత్య పాత్రను పోషించారు. అతను అధ్యక్షులైన రిచర్డ్ నిక్సన్ మరియు గెరాల్డ్ ఫోర్డ్ పరిపాలనలో రాష్ట్ర కార్యదర్శిగా, జాతీయ భద్రతా సలహాదారుగా పనిచేశారు.

# ఇమ్రాన్ ఖాన్‌కు పాక్ సుప్రీంకోర్టు సమన్లు



ఇస్లామాబాద్: సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది అబ్దుల్ రజాక్ షార్ హత్య కేసులో పాకిస్తాన్ తెహ్రీక్-ఇ-ఇన్సాఫ్ ఛైర్మన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్‌కు పాకిస్తాన్ సుప్రీంకోర్టు జూలై 24న ఉదయం 10:30 గంటలకు సుప్రీంకోర్టుకు హాజరు కావాలని సమన్లు జారీ చేసింది. సుప్రీంకోర్టు జస్టిస్ యాహ్యాఖాన్ అఫ్రిది నేతృత్వంలో ఇమ్రాన్ ఖాన్ పిటిషన్‌ను విచారించింది. పీటీఐ ఛైర్మన్ లతీఫ్ ఖోసా తరఫు న్యాయవాది విచారణ ప్రారంభంలోనే కేసు నిలిపివేయాలని కోర్టును కోరినట్లు తెలిపింది. పాకిస్తాన్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇన్వెస్టిగేషన్ టీమ్ దేశ దర్యాప్తుకు విరుద్ధమని ఖోసా తన వాదనలలో సుప్రీం కోర్టు ముందు పేర్కొంది. నిందితులు తమంతటికి తాముగా కోర్టు ముందు లొంగిపోవాలని జస్టిస్ అఫ్రిది వ్యాఖ్యానించారు. పీటీఐ చీఫ్‌పై జూన్ 7న అర్ధరాత్రి హత్య కేసులో షహీద్ జమీల్ కాకర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైనట్లు తెలిపారు. క్వెట్టాలోని ఎయిర్‌పోర్ట్ రోడ్‌లో అర్ధరాత్రి కాల్చిచంపినట్లు, మృతుడి కుమారుడి ఫిర్యాదుతో కేసు నమోదు చేశారు.

# రోలింగ్ మెషీన్‌లో పడ్డ మహిళ

- తృటిలో తప్పిన పెను ప్రమాదం -



చైనా: పరిశ్రమల్లో యంత్రాల దగ్గర పనిచేసే వారు ఏ మాత్రం అజాగ్రత్తగా ఉన్నా వారిలో పడి ప్రాణాల మీదకు తెచ్చుకునే పరిస్థితి ఉంటుంది. చైనాలో ఓ మహిళ తాను పనిచేస్తున్న చోట ప్రమాదవశాత్తు రోలింగ్ మెషీన్‌లో పడిపోయింది. ఈ మెషీన్లు బట్టల పరిశ్రమ లేదా షీట్ మెటల్ తయారు చేసేటప్పుడు ఉపయోగిస్తారు. అందులో పడిన మహిళ ఇరుక్కుపోయి అనేకసార్లు తిరుగుతూ కనిపించింది. ప్రమాదాన్ని గమనించిన కొందరు వెంటనే మెషీన్ ఆపివేయడంతో అదృష్టవశాత్తు ఆమె తీవ్ర గాయాలు కాకుండా ప్రాణాలతో బయటపడింది. ఆ మహిళ రోలింగ్ మెషీన్‌లో అనేకసార్లు తిరిగినా ఆమెకు ఏమీ జరగకపోవడం అందరినీ ఆశ్చర్యంలో ముంచెత్తింది.

# దక్షిణాఫ్రికాలో గ్యాస్ పేలుడు

-ఒకరు మృతి, 48 మందికి గాయాలు



దక్షిణాఫ్రికా: జోహన్నెస్‌బర్గ్‌లో అనుమానాస్పద స్థితిలో గ్యాస్ పేలుడు సంభవించింది. 20కి పైగా పలు వాహనాలు బోల్తా పడ్డాయి, ఒకరు మృతి, 48 గాయాలైనట్లు, ఎటువంటి ప్రాణనష్టం జరగలేదని అధికారులు తెలిపారు. పేలుడు సమయంలో భూమి కంపించిందని, ఆపై పెద్ద చప్పుడు వినిపించిందని తెలిపారు. ఈ ఘటనలో రోడ్ల మధ్య పెద్ద పగుళ్లు, రంధ్రాలు ఏర్పడాయి, కొన్ని ప్రాంతాల్లో పెద్ద వాహనాలు బోల్తా పడ్డాయి. రద్దీగా ఉండే ప్రాంతంలో ఈ విధంగా గ్యాస్ పేలుడుకు గల కారణాలను ప్రాథమిక విచారణలో వెల్లడించలేదని తెలిపారు.

# రికార్డు కోసం 7రోజులు నాన్ స్టాప్‌గా ఏడ్చాడు..


## చివరికి చూపు కోల్పోయాడు

నైజీరియా: ప్రపంచ రికార్డు సాధించడానికి.. ఉన్న రికార్డును తిరిగి బ్రేక్ చేయడానికి ఎన్నో ప్రయత్నాలు చేస్తుంటారు. ఓ వ్యక్తి సరికొత్త రికార్డు ఏర్పరాలని 7రోజుల పాటు నాన్ స్టాప్‌గా ఏడుస్తూ కంటి చూపును కోల్పోయాడు. ప్రపంచంలో ఎందరో వ్యక్తులు తమని తాము నిరూపించుకోవాలని విశ్వ ప్రయత్నాలు చేస్తుంటారు. కొందరైతే ప్రాణాలు మీదకు తెచ్చుకుంటారు. పేరు కోసం చేసే ప్రయత్నాల్లో భోల్తా కొట్టి విఫలం అయ్యే పరిస్థితులు చాలా ఉన్నాయి. ఈ విధంగా నైజీరియాలో ఓ వ్యక్తి సరికొత్త రికార్డును సాధించాలనే కోరికతో టెంబు ఎబెరే అనే వ్యక్తి ఏడు రోజులు ఆపకుండా ఏడ్చాడు. ప్రపంచ రికార్డు సాధించాలనే ప్రయత్నంలో 7 రోజులు ఏడ్చి తన కంటిచూపును కోల్పోయాడు. కంటి చూపును కోల్పోవడానికి ముందు తలనొప్పి, ముఖం వాపు, కళ్లు ఉబ్బిపోయి బాధపడ్డాడు. అతను గిన్నిస్ వరల్డ్ రికార్డ్‌కు దరఖాస్తు చేసుకున్నప్పటికీ వారు పరిగణనలోకి తీసుకోలేదు.

నేటికి నైజీరియన్లు పలు రికార్డులు బద్దలు కొట్టడానికి విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. హిల్డా బాసి అనే చెఫ్ 100గంటల పాటు నైజీరియన్ వంటకాలను వండడానికి ప్రయత్నించారు. 2019న భారతదేశంలో మారథాన్ 26 ఏళ్ల వ్యక్తి 93గంటల 11 నిమిషాల పాటు వంట చేసి రికార్డును బద్దలు కొట్టాడు. అయితే ప్రస్తుతం కంటిచూపును పోగొట్టుకున్న వ్యక్తిని ఉద్దేశించి గిన్నిస్ వరల్డ్ అధికారులు ఇటువంటి పిచ్చి ప్రయత్నాలు చేయవద్దని కోరింది.



# సైకోలతో కలిసి ఏపిలో జగన్ జంగిల్ రాజ్




చంద్రబాబు గారి ఇంటిపై దాడి


టిడిపి పార్టీ ఆఫీస్ పై దాడి


గన్నవరం పార్టీ ఆఫీస్ కి నిప్పు


జూలకంటి ఇంటికి నిప్పు


బుద్దా. బొండాపై హత్యాయత్నం


పట్టాభి పై హత్యాయత్నం


చెన్నుపాటి గాంధీపై దాడి



దేవినేని ఉమాపై హత్యాయత్నం


ఆనంపై హత్యాయత్నం



మాచర్ల పార్టీ ఆఫీస్ కి నిప్పు